ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం 3 జనవరి 2018 | పేజీలు 16



వెంకటాచలం : సర్వేపల్లిలో మంగళవారం ప్రారంభమైన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సోమిరెడ్డి, కలెక్టర్ ముత్యాల రాజు. ఈ సందర్భంగా మంత్రి చిన్నారికి అన్నప్రాసన చేశారు.

68 సవర్ల బంగారం అపహరణ **2**

వేడుకగా రంగనాథునికి ఊంజల్ సేవ **6**

నేటినుంచి బాలల వైజ్ఞానిక ప్రదర్శన **16**





ఇసుమున జల సిరులు
వాడిన మోమున పచ్చని ఆశలు

ఈ రోజు మనం పట్టెడన్నం తింటున్నామంటే అది రైతు పుణ్యమే. ఆ మట్టిమనిషి పంటను కాపాడుకోడానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నాడో తెలిస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. సాగు చేసిన పంటను రక్షించుకునేందుకు పడే యాతనకు ఈ చిత్రాలే సజీవ సాక్ష్యాలు. ఇక్కడ కనిపిస్తున్నది నాయుడుపేట మండలం మీదుగా వెళ్లే స్వర్ణముఖి నది. ఒకప్పుడు సాగుకు ఆయువుపట్టుగా ఉండేది. కాలగమనంలో సరైన వర్షాలు లేక నదే ఎడారిగా మారింది. నదిని నమ్ముకున్న మర్లపల్లి గ్రామ రైతులు మాత్రం ఎలాగైనా పంట పండించాలనే తపనతో అష్టకష్టాలు పడుతున్నారు. ఇందులో భాగంగానే నది మధ్యలో ఇలా 30 బోర్లు వేసి కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలాలకు పైపుల ద్వారా నీటిని మళ్లించి వరి పైరును సాగుచేస్తున్నారు.

- ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

కుర్చీ కావాలా నాయనా!



పట్టణ ప్రజారోగ్య అధికారి సీటు కోసం తీవ్ర పోటీ

బరిలో ముగ్గురు అధికారులు

ఎవరికి దక్కుతుందో ఉత్కంఠ

రూ.లక్షల్లో బేరం

ఈనాడు, నెల్లూరు

నగరపాలక సంస్థ ప్రజారోగ్యశాఖ అధికారి కుర్చీ అమ్మకానికి వచ్చింది. కుర్చీ అమ్మకానికి రావటం ఏంటి? అయినా పాత కుర్చీ ఎవరు కొనుక్కుంటారు? ఇదేగా సందేహం. ఇలాంటి ఆలోచనే అవసరం లేదు. పాత కుర్చీ అయినా ధర మాత్రం భారీగానే పలుకుతోంది. రూ.50 లక్షల మొత్తాన్ని ఇవ్వటానికి కూడా వెనుకాడటం లేదు. డబ్బు పెట్టి కుర్చీ కొనుక్కోటానికి కూడా ఒకరికి మించి ఒకరు పోటీ పడటం గమనార్హం. రూ.20 లక్షలతో మొదలై ప్రస్తుతం రూ.50 లక్షలకు చేరింది. ఇంతటితో వేలం ఆగుతుందా? ఇంకా పెరుగుతుందా? అనేది తేలాల్సి ఉంది. వేలంలో దక్కించుకునే వారు ఎవరో అనే విషయంలో కూడా స్పష్టత రావాల్సి ఉంది. ఇదీ నగరపాలక సంస్థలో కుర్చీ వ్యాపారానికి ..7లో



జమీన్‌కొత్తపాలెంలో జరిగిన జన్మభూమి సభలో సర్పంచి స్థానంలో అధ్యక్షత వహించిన భర్త మహేంద్ర (వృత్తంలో)

ఆమె.. కాదు ఆయన!

సర్పంచి భర్త అధ్యక్షతన జన్మభూమి సభ

అధికారులు, పాలకులు అగ్రతాంబూలం

జమీన్‌కొత్తపాలెం (వాకాడు), న్యూస్‌టుడే

రిజర్వేషన్ ప్రాతిపదికన గత స్థానిక ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించింది. జిల్లాలో మొత్తం 932 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగగా అందులో 466 మంది మహిళా సర్పంచులు ఉన్నారు. ఇందులో మహిళా సర్పంచులు, ఎంపీటీసీ , జడ్పీటీసీ సభ్యులు ఎక్కువగా ఉన్నారు. జిల్లాలో చాలా ..7లో



కార్పొరేషన్ ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేసే ఫత్తేఖాన్‌పేటకు చెందిన ఓ ఉద్యోగి నివాసంలో పెద్దఎత్తున ట్యూబ్‌లైట్ సెట్లు, ఎస్‌వీ ల్యాంప్స్ నిల్వ ఉన్నాయి. వాటిని ఆ ఉద్యోగి స్థానికంగా ఉన్న కరెంటు పనులు చేసుకునే వారికి అద్దెకు ఇచ్చేస్తున్నాడు. తక్కువ అద్దెకు ఇస్తుండటంతో పెళ్లిళ్లకు, శుభకార్యాలకు వాటిని తీసుకెళుతున్నారు.

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

పాత సామగ్రిలో మేత!

రూ.కోట్ల విలువైన వస్తువులకు నిర్లక్ష్యపు తుప్పు
ఎల్ఈడీల బిగింపుతో సరి
విద్యుత్తు సామగ్రి అనధికార అమ్మకాలు
పలువురు సిబ్బంది చేతివాటం

నెల్లూరు నగరపాలకసంస్థ, పురపాలకసంఘాల్లో ఎల్ఈడీ దీపాలు అమర్చడంతో అప్పటి దాకా వినియోగంలో ఉన్న సాధారణ దీపాలు, ట్యూబ్‌లైట్లు, ఇతర విద్యుత్తు సామగ్రిని మూలన పడేశారు. కోట్లరూపాయలు విలువ చేసే విద్యుత్తు సామగ్రి ఏడాది కాలం నుంచి స్టోర్ గదుల్లోనే పోగుపడి ఉండటంతో అవి చివరకు తుప్పుపట్టి పనికి రాని దుస్థితికి చేరుకుంటున్నాయి. జిల్లాలోని నగర, పురపాలకసంఘాల్లోని స్టోర్ గదుల్లో అటకెక్కిన ఈ సామగ్రి విలువ సుమారు రూ.8 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఎల్ఈడీ బల్బులు అమర్చే సమయంలోనే పాత బల్బులు, ఇతర సామగ్రిని ఏం చేయాలో మార్గదర్శకాలిస్తామన్న పురపాలక పరిపాలన శాఖ ఆమాటే మర్చిపోయింది. ఇప్పటి వరకు వాటిని ఏం చేయాలో చెప్పకపోవడంతో స్టోర్ గదులు, ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో అవి ఎండకు ఎండుతూ వర్షానికి తడిసి దెబ్బతింటున్నాయి. మూలన పడేసిన బల్బులు, ట్యూబ్‌లైట్లు గ్రామాల్లో ఏదైనా ఇతరత్రా ప్రజా ఉపయోగ పనులకు ఉపయోగించినా.. కొంత వరకు నిధులు ఆదా అవుతాయి. నగర, పురపాలకసంఘాలు నెలల తరబడి వాటిని వినియోగించకుండా.. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా అడ్డదిడ్డంగా పడేయడంతో చివరకు అవి పనికి రాకుండా పోయి కిలోల లెక్కన తక్కువగా విక్రయించుకోవాల్సిన దుస్థితికి వస్తున్నాయని కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. స్థానికంగా గుదిబండగా మారుతున్న విద్యుత్తు రుసుములు తగ్గించే లక్ష్యంగా ప్రభుత్వం ఎల్ఈడీ బల్బులను ప్రవేశపెట్టింది. సుమారు ఏడాదిన్నర క్రితం వీటి ప్రస్థానం ప్రారంభం కాగా, దశల వారీగా జిల్లా వ్యాప్తంగా వీటి సేవలు విస్తరించాయి. సగటున ప్రతి నగర, పురపాలకసంఘాల్లో ఎల్ఈడీ యేతర విద్యుత్తు బల్బులు, ఇతరత్రా సామగ్రి స్టోర్ గదుల్లో వృథాగా పడి ఉన్నాయి.



రూ.కోట్లలో ఆదాయం హుష్

నెల్లూరునగరపాలకసంస్థ పరిధిలో 30600 ఎల్ఈడీ బల్బులను అమర్చాల్సి ఉండగా.. 28817 లైట్లను బిగించారు. తొలగించిన పాత విద్యుత్తు దీపాల విలువ రూ.5 కోట్లు వరకు ఉంటుందని అంచనా. వీటితో పాటు గూడూరు, కావలి, ఆత్మకూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి పురపాలకసంఘాల్లో మరో 20వేల విద్యుత్తుదీపాలు, సామగ్రిని తొలగించి, ఎల్ఈడీలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా తొలగించిన వీటన్నింటి విలువ రూ.8 కోట్లు వరకు ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. స్టోర్ గదుల్లోకి చేర్చిన పాత సామగ్రి ట్యూబ్‌లైట్ సెట్లు, ఎస్‌వీ ల్యాంప్స్, హైమాస్ట్ దీపాలు కొన్ని మాయమైపోయాయి. కొందరు సిబ్బంది వీటిలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. తొలగించిన వీటిపై పర్యవేక్షణ కొరవడటంతో కొందరు ఉద్యోగులు పాత వాటిని అమ్ముకొని జేబులు నింపుకొంటున్నారు.

వాస్తవానికి ఎల్ఈడీల బిగింపు సమయంలోనే తొలగించిన వాటిని వెనక్కి తీసుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు. కానీ వీటిని అమర్చిన కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంధన పొదుపు సేవల సంస్థ (ఈఈఎస్ఎల్) మార్గదర్శకాలను పాటించలేదు. తమ అనుకూలత ఆధారంగా తీరిక చూసుకుని ఎల్ఈడీలను ఏర్పాటు చేసిందే తప్ప.. తొలగించిన వాటిని పక్కకు నెట్టేశారు. మరోవైపు ఎల్ఈడీల పనితీరు సరిగా లేక ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.



ఫత్తేఖాన్‌పేటలో ఇంకా పాత మెర్క్యూరీ వీధిదీపమే

- నగర, పురపాలకసంఘాల్లోని అన్ని వీధిదీపాల స్థానంలో కొత్తవి అమర్చాలి.
- ప్రస్తుతం వస్తున్న విద్యుత్తు బిల్లులో సగం తగ్గించాల్సి ఉంది.
- 48 గంటల్లోగా మరమ్మతులు చేయాలి.
- అన్నింటిని పర్యవేక్షించేందుకు పురపాలక కార్యాలయంలో సెంట్రల్ సర్వర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.
- నిబంధనల ప్రకారం వాటి జీవితకాలం పూర్తయ్యేలాగా పాడైన వాటి స్థానంలో కొత్తవి ఇవ్వాలి.
- నిర్వహణ ఏడేళ్ల పాటు కంపెనీ నిర్వహిస్తుంది. ఇందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి.

ఆరంభంలో ఉత్సాహం..

ఎల్ఈడీ బల్బులు అమర్చడంలో పురపాలకశాఖ చూపిన ఉత్సాహం, చొరవ పాత సామగ్రిని వదిలించుకునే విషయంలో శ్రద్ధ కనపరచకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఎల్ఈడీ బిగింపు సమయంలో ప్రతి పురపాలక, నగరపాలకసంస్థలో వినియోగించని కొత్త బల్బులు, ట్యూబ్‌లైటు సెట్లు, ఎస్‌వీ ల్యాంప్ ట్యూబ్‌లైట్లు, హైమాస్ట్ దీపాలు, ప్యానల్స్, బాక్సులు, ప్లగ్‌లు, వైర్లు, పైపులు, వాల్వులు, చౌక్‌లు భారీ మొత్తంలోనే నిల్వ ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి 12 వారాల్లోపు ఎల్ఈడీలు అమర్చాల్సి ఉండగా, రెండేళ్లయినా.. ఈ క్రతువు పూర్తిస్థాయిలో పట్టాలెక్కలేదు. దీంతో నిల్వ ఉన్న సామగ్రిని అంతా అవసరంగా వాడేశారు. ఇక్కడ కూడా నిధులు పెద్ద మొత్తంలో దుర్వినియోగమైపోయాయి. గడువులోపు ఎల్ఈడీల ఏర్పాటు పూర్తయి ఉంటే కొత్తగా కొనుగోలు చేసిన వస్తువులు వెనక్కి ఇచ్చే అవకాశం ఉండేది. పురపాలక ఉన్నతాధికారులు తొలుత ఇవన్నీ ఊడదీసి స్టోర్లలో భద్రపరచుకోవాలని సూచించి ఎల్ఈడీ బల్బులు బిగించిన తర్వాత వాటిని ఏం చేయాలో తగు మార్గదర్శకాలు జారీ చేయకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా అప్రమత్తమై పురపాలక, నగరపాలక సంఘాల్లో ఉన్న విద్యుత్తు సామగ్రిని విక్రయించి ప్రజాధనాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

వేలం వేయాల్సి ఉంది

– సీవీ నాగేంద్రకుమార్, కార్పొరేషన్ ఎలక్ట్రికల్ ఏఈ

విద్యుత్తు దీపాలు, సామగ్రిని వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. సామగ్రిని గదుల్లో భద్రపరచి ఉన్నాం. తొలగించిన పాత వస్తువులను వేలం వేయాల్సి ఉంది. త్వరలో ఈ ప్రక్రియ చేపడతాం.

పోలీసుల అదుపులో ఎర్ర దొంగలు

రూ.55లక్షల విలువైన దుంగలు స్వాధీనం
14 మంది స్మగ్లర్ల అరెస్టు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు క్రైం ఓఎస్డీ టీపీ విఠలేశ్వర్ తెలిపారు. అక్రమార్కులతో పాటు దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై మంగళవారం స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్సు హాలులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా ఎస్పీ టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిపై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. అక్రమార్కులు పుట్టగొడుగుల్లా వస్తున్నారని పేర్కొన్నారు. రాపూరు, ఉదయగిరి, సోమశిల మండలాల్లో ఏకకాలంలో దాడులు జరిపారన్నారు. రాపూరు పరిధిలో నలుగురు, ఉదయగిరి పరిధిలో అయిదుగురు, సోమశిల పరిధిలో అయిదుగురు మొత్తం మొత్తం 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిలో ఆరుగురు కడప జిల్లాకు చెందిన వారున్నారన్నారు. వీరి వద్ద నుంచి 33 ఎర్రచందనం దుంగలు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.55లక్షలు ఉంటుందన్నారు. వీరంతా వెలిగొండ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనాన్ని దుంగలుగా తయారుచేయించి చెన్నైకి తరలిస్తున్నారన్నారు. చెన్నై నుంచి కంటైనర్ల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తుంటారని పేర్కొన్నారు. మూడు ప్రాంతాల్లో పోలీసుల తనిఖీల్లో స్మగ్లర్లు పోలీసులపై కర్రలు, రాళ్లతో దాడులు చేశారన్నారు. ముఖ్యమైన స్మగ్లర్ల కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో గతేడాది 34 ఎర్రచందనం నమోదు చేసి 481 మంది స్మగ్లర్లను అరెస్టు చేశారన్నారు. ఇప్పటి వరకు రూ.16కోట్ల విలువైన 16.32 టన్నుల ఎర్రచందనం దుంగలను సీజ్ చేశామని తెలిపారు. ఈ దాడుల్లో రాపూరు ఎస్సై బగ్గు లక్ష్మణ రావు, ఉదయగిరి ఎస్సై నక్కా ప్రభాకర్, సోమశిల ఎస్సై బలగాని జగన్మోహనరావు పాల్గొన్నారు.





పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు.. మాట్లాడుతున్న ఓఎస్డీ విఠలేశ్వర్, చిత్రంలో నిందితులు

68 సవర్ల బంగారం అపహరణ

మనుబోలు, న్యూస్‌టుడే : ఒకే ప్రాంతానికి చెందిన మూడు ఇళ్లలో తలుపులు పగలగొట్టి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.5 లక్షల నగదు, 68 సవర్ల బంగారు నగలు అపహరణకు గురయ్యాయి. ఈ ఘటన స్థానిక పడమటి వీధిలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోటుచేసుకొంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు... మనుబోలు పడమటి వీధికి చెందిన బొమ్మిరెడ్డి కోటేశ్వరరెడ్డి కుటుంటసభ్యులతో ఇంటి మిద్దెపైన నిద్రిస్తుండగా అర్ధరాత్రి తరువాత తండ్రి రామసుబ్బారెడ్డి బాత్‌రూమ్ వెళ్లేందుకు ఇంటి తలుపులు తీయడానికి ప్రయత్నించారు. రాకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు తీశారు. కిందకు వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి కనిపించాయి. ఇంటిలో మూడు సవర్ల బంగారు ఆభరణాలు, రూ.14,500 నగదు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఎదురింట్లోని బొమ్మిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఇంటికి తాళాలు వేసి పక్కనే కొత్తగా నిర్మించిన ఇంటిలో కుటుంబసభ్యులతో కలిసి నిద్రిస్తున్నారు. సుమారు 2.15 గంటల సమయంలో భార్య బాత్‌రూమ్ వెళ్లేందుకు వచ్చినపుడు ఇంటి తలుపులు తీసి ఉండటం గుర్తించింది. ఇంటిలో వెళ్లి చూడగా బీరువా తలుపులు తీసి ఉండటంతో కుటుంబసభ్యులకు తెలిపి ఇంటిలో పరిశీలించారు. సుమారు 52 సవర్ల బంగారు ఆభరణాలతోపాటు రూ.2.60 లక్షల నగదు, వెండి వస్తువులు దొంగతనానికి గురైనట్లు బాధితులు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మనుబోలు ఎస్సై శ్రీనివాసరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఉదయం ఆలస్యంగా చోరీకి గురైన రెండు ఇళ్లకు సమీపాన బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఇంటిలో దొంగతనం జరిగినట్లు చుట్టుపక్కల వారు సమాచారం అందించారు. రెండు రోజుల క్రితం నెల్లూరుకు వెళ్లిన వాళ్లు ఇంటికి వచ్చి చూడగా ఇంటిని అన్ని తలుపులను పగలగొట్టి రూ.2.30 లక్షల నగదు, 13 సవర్లు బంగారు నగలు, 700 గ్రాముల వెండిచెంబు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్‌టీం ఘటనా స్థలానికి చేరుకని వేలిముద్రలను సేకరించింది. అనంతరం గూడూరు డీఎస్పీ రాంబాబు, ఇన్‌చార్జ్ సీఐ సుబ్బారావుతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.



బీరువాను పగలగొట్టిన దుండగులు



రోదిస్తున్న బాధితురాలు

షార్‌లో చోరీల ముఠా గుట్టురట్టు?

పోలీసుల అదుపులో పలువురు?

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లో పలు చోరీలకు పాల్పడిన ఓ ముఠాను కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు, పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టి పట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారిని విచారిస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. షార్‌లో ఇటీవల కాలంలో వరుస చోరీలు జరుగుతూ వచ్చాయి. ఓ దశలో సీఐఎస్ఎఫ్ దళాలకే చోరులు సవాల్ విసిరినట్లు అయినట్లయింది. షార్ అంతా కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు, స్థానిక పోలీసుల కాపలాలో ఉంటుంది. ఇంతటి భద్రత నడుమ చోరీలు జరగడంపై స్వరత్రా విమర్శలు వచ్చాయి. దీనిపై గతనెల 12న 'ఈనాడు'లో 'పట్టుకోండి చూద్దాం.. పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై షార్ అధికారులు తీవ్రంగా స్పందించారు. దాంతో సీఐఎస్ఎఫ్ దళాలు స్పందించి, చోరీల నివారణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వారు పోలీసుల సాయం తీసుకున్నారు. సీఐఎస్ఎఫ్, పోలీసులు సమన్వయంతో షార్ అంతటా ప్రత్యేక నిఘా పెట్టారు. రేయింబవళ్లు షార్‌లో ఉన్న ఐదు కాలనీలను తమ గుప్పిట్లోకి తెచ్చుకున్నారు. ప్రత్యేక గస్తీ పెట్టడంతో చోరులు దొరికినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పోలీసుల అదుపులో సుమారు పదిమంది వరకు ఉన్నట్లు సమాచారం. ఈ ముఠా సభ్యులే గతనెల ఫేజ్-2 కాలనీలో మహిళా ఇంజినీర్ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు తెలిసింది.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర:	రూ.2816
సవర ధర:	రూ.22,528
వెండి కిలో:	రూ.41,800
వెండి గ్రాము:	రూ.41.80

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు		
సన్నవి	రూ॥	500
పెద్దవి	రూ॥	1,000
పొదలకూరు		
సన్నవి	రూ॥	700
పెద్దవి	రూ॥	1000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	89
రిటైల్	104
లేయర్	54
బ్రాయిలర్స్	146
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	172
లేయర్ మాంసం	92
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	96
లేయర్	60
బ్రాయిలర్స్	156
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	182
లేయర్ మాంసం	102

అంకిత భావం.. తెచ్చింది లాభం!

ప్రగతి బాటలో ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపు

టైర్ల రీట్రేడింగ్‌లో రూ.2.64 కోట్ల వార్షికాదాయం

ఆర్టీసీ నష్టాల బాటలో పయనిస్తున్నా అందులోని ఓ విభాగం మాత్రం లాభార్జనలో ఉంది. బస్సులు నడవడానికి కీలకం టైర్లు.. అవి నాణ్యతగా ఉంటేనే ప్రయాణం సాఫీగా సాగుతుంది. ప్రయాణికులను సకాలంలో గమ్యస్థానానికి చేర్చేందుకు వీలవుతుంది. వాటిలో నాణ్యత లోపాలు ఉంటే టైరు దెబ్బతినడం.. పంక్చర్ కావడం వంటివి జరుగుతుంటాయి. టైర్లు అవసరమైనప్పుడల్లా కొత్తవి కొనుగోలు చేసి వినియోగిస్తే అధిక వ్యయం అయ్యి సంస్థ మరిన్ని నష్టాలు చవి చూడాల్సి వస్తుంది. అదే సొంతంగా పాత టైర్లను రీట్రేడింగ్ చేసి వినియోగిస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఇలా టైర్లపరంగా సంస్థను లాభాల బాటలో పయనింపజేస్తోంది కోవూరు మండలంలోని పడుగుపాడు ఆర్టీసీ జోనల్ వర్కుషాపు..

న్యూస్‌టుడే, కోవూరు

నెల్లూరుకు కూతవేటు దూరంలో పడుగుపాడు ఆర్టీసీ జోనల్ వర్కుషాపు ఉంది. ఇందులో వర్కుషాపు, టైర్ షాపు, స్టోర్సు అనే మూడు విభాగాలు ఉన్నాయి. వర్కుషాపులో మరమ్మతులకు గురైన బస్సులను బాగు చేసి పంపుతారు. స్టోర్ విభాగం ద్వారా బస్సులకు విడిభాగాలు అందిస్తుంటారు. మరో విభాగమైన టైర్‌షాపు అతి ముఖ్యమైనదిగా ఉంది. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం రీజియన్‌లలో ఉన్న బస్సుల పాతటైర్లను తీసుకొచ్చి ఇక్కడ వాటిని రీట్రేడింగ్ చేసి కొత్త వాటిలా మారుస్తుంటారు. దీనివల్ల సంస్థకు ఎంతో ఆదాయం చేకూరుతోంది. రాష్ట్రంలో ఆర్టీసీకి కడప, విజయనగరం, నెల్లూరు, విజయవాడలలో జోన్లు ఉన్నాయి. వీటి పరిధిలో రీజియన్లు ఉన్నాయి. వీటిలో నెల్లూరు రీజియన్‌లోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరులలో సుమారు 2,300 బస్సులు ఉన్నాయి. వీటికి రీట్రేడింగ్ టైర్లను ఈ జోనల్ వర్కు షాపు నుంచే పంపుతున్నారు. ఇక్కడ సుశిక్షితులైన కార్మికులు రీట్రేడింగ్‌ను నాణ్యతగా చేస్తూ ఉండటంతో టైర్లు ఎక్కువ కాలం మన్నుతాయి. దీంతో రాష్ట్రంలోనే నెల్లూరు వర్క్‌షాపునకు ఎంతో పేరు వచ్చింది.


టైర్లను వేడి చేసే ఛాంబర్లు


టైరుకు బటన్ వేస్తున్న దృశ్యం

కార్మికుల అంకితభావంతోనే సత్ఫలితాలు



– రవికాంత్, వర్క్స్ మేనేజర్, జోనల్ వర్క్‌షాపు

కార్మికులలో ఉన్న తపన, సమయపాలన, అంకితభావం కారణంగా మంచి ఫలితాలను రాబట్టగలుగుతున్నాం. సక్రమంగా నిర్వహణ చేయడం వల్ల నాణ్యత గల టైర్లను తయారుచేస్తున్నాం. జోనల్ వర్క్‌షాపును ప్రగతి పథాన నడుపుతున్నాం.


తయారుచేసిన రీట్రేడింగ్ టైర్లు

నెలకు 2,200 టైర్ల తయారీ

టైరుషాపులో మొత్తం 45 మంది రెండు షిఫ్టులలో పనిచేస్తున్నారు. వీరిలో 41 మంది సాధారణ కార్మికులు, నలుగురు పర్యవేక్షణ అధికారులు ఉన్నారు. వీరు పాత టైరును తొలుత 'బఫరింగ్' చేసి తర్వాత దానిపై బటన్ వేస్తారు. ఆ టైరును తీసుకెళ్లి ఎలక్ట్రిక్ ఛాంబర్‌లో 125 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద వేడి చేసి బయటకు తీస్తారు. దీంతో పాత టైరు కొత్తదానిలా మారుతుంది. ఇలా పాత టైరును ప్రైవేటు కంపెనీలలో రీట్రేడింగ్ చేయించాలంటే సుమారు రూ.4 వేలు అవుతుంది. అదే సొంతంగా చేసుకుంటే రూ.3,094 అవుతుంది. అంటే ఒక టైరుకు సుమారు రూ.1000 ఆదా అవుతుంది. ప్రధానంగా ఆర్టీసీ టైరుషాపులో 10×20 టైర్లను అధికంగా రీట్రేడింగ్ చేస్తున్నారు. ఆ తర్వాత 900×20 ఎస్ఎంఎల్‌గా చెప్పే చిన్న టైరు 225×75ను కూడా రీట్రేడింగ్ చేస్తున్నారు. ఇదే కాక ట్యూబ్‌లెస్ టైరు 295×80ను రీట్రేడింగ్ చేస్తున్నారు. నెలకు 2,200 టైర్లను రీట్రేడింగ్ చేసి కొత్తవాటిలా మారుస్తున్నారు. ఇలా వార్షికాదాయం రూ.2.64 కోట్లు వస్తోంది.

పారదర్శకంగా పథకాల అమలు

జన్మభూమి సభలో మంత్రి సోమిరెడ్డి

సర్వేపల్లి(వెంకటాచలం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పారదర్శకంగా జరుగుతోందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. పథకాల అమల్లో రాజకీయాలకు చోటు లేదని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందాలన్నదే లక్ష్యమని పునరుద్ఘాటించారు. వెంకటాచలం మండలంలోని సర్వేపల్లిలో మంగళవారం ప్రారంభమైన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామసభలో సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు మెరుగ్గా అమలవుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని తెదేపా ప్రభుత్వం కేవలం మూడేళ్లలో చేసిందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో రాష్ట్రం, జిల్లా ముందజలో ఉన్నాయన్నారు. జన్మభూమిలో ప్రజలు ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఆలోచనతో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ విజయవంతం అయిందని మంత్రి అన్నారు. కలెక్టర్ రేవు ముత్యాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, వినియోగంలో జిల్లా ముందంజలో ఉందన్నారు. జిల్లాలో 38 వేల మందికి పింఛన్లు అవసరం కాగా ప్రస్తుతం 24,600 మంజూరయ్యాయని, 34 వేల రేషన్‌కార్డులు అవసరం కాగా 14 వేలు వచ్చాయని, మిగిలిన పింఛన్ల, రేషన్‌కార్డుల మంజూరుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని త్వరలో అవి కూడా మంజూరవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1.17 లక్షల పక్కా ఇళ్లు కావాల్సి ఉందని, ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు. గతంలో మంజూరైన పక్కా ఇళ్లకు అదనంగా రూ.25 వేలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని వివరించి, జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. గర్భిణులకు చీరలు, పండ్లు అందజేశారు. పక్కాఇళ్లు, మంచినీటి ట్యాంక్‌ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. సర్వేపల్లి సర్పంచ్ కనుపూరు సువర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగుగంగ ప్రత్యేక కలెక్టర్, ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారిణి ప్రశాంతి, నెల్లూరు ఆర్డీవో హరిత, ఐటిడీఏ ప్రాజెక్టు అధికారిణి కమలకుమారి, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుడు మధుసూదన్‌రావు, బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ ఈడీలు, సర్వేపల్లి నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వెంకటాచలం మండల తెదేపా అధ్యక్షుడు కుంకాల నాగేంద్రప్రసాద్, తహసిల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీవో మధుసూదన్, పలువురు అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.


నూతన గృహాల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సోమిరెడ్డి, కలెక్టర్, అధికారులు

హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణంలోని విట్స్ కళాశాలలో మంగళవారం జాతీయ టెన్నిస్ పోటీలు హోరాహోరీగా సాగాయి. డీఆర్ మెమోరియల్ అండర్ 16 టెన్నిస్ సిరీస్ టోర్నమెంటు ప్రధాన పోటీలు రెండు రోజులుగా జరుగుతున్న విషయం విధితమే. రెండో రోజు బాలబాలికల సింగిల్స్, డబుల్స్ పోటీలు జరిగాయి. మొత్తం 48 పోటీలు నిర్వహించారు. వీటిలో 32 సింగిల్స్, 16 డబుల్స్ జరిగాయి. బాలికల విభాగంలో ముబషి(ఏపీ)పై పావని(తెలంగాణ), శ్వేత సమంతపై బండారు కుందనశ్రీ(ఏపీ) విజయం సాధించారు. మలిష్కపై సంజనసిరిమల్లి(టీఎస్), అదితినారాయణపై సాయి దియబాలాజీ(తమిళనాడు), రేష్మామాధురిపై లక్ష్మిసహితా రెడ్డి(ఏపీ), జాహ్నవిపై అదితి(తెలంగాణ), దీపాలక్ష్మిపై అదితి వెంకటకృష్ణ(తమిళనాడు), కుషిసంతోష(కర్నాటక)పై జ్ఞానిత(ఏపీ), అమూల్యసుకృత(తెలంగాణ)పై సృజత(తెలంగాణ), లలిత్యాభాస్కర్‌రెడ్డిపై తనుషితరెడ్డి(తెలంగాణ), పవిత్రా రెడ్డి(ఏపీ)పై రిధికాకర్ల(తెలంగాణ), అపూర్వవేమూరి(తెలంగాణ)పై సంస్కృతి(తెలంగాణ), వెదవర్షిత(తెలంగాణ)పై కిరణ్ రాణి(తమిళనాడు), నిర్మయి(తెలంగాణ)పై సాయిరాజేష్(మహారష్ట్ర), కుంకుమనీల(తెలంగాణ)పై స్మృతిభాషినిలు విజయం సాధించారు. బాలుర విభాగంలో రితేష్(ఏపీ)పై భూపతి(తమిళనాడు), తారకేష్ అశోకర్‌పై అర్జున్‌రత్నం(తమిళనాడు), కౌషిక్‌కుమార్‌రెడ్డి(తెలంగాణ)పై శశిధర్ కుటే(తెలంగాణ), విశాల్‌శర్వణన్(కర్నాటక)పై పి.హితేష్(తమిళనాడు), యశ్వవర్ధన్‌సింగ్(ఢిల్లీ)పై అమన్‌తాహియా(హర్యాయా), నిధిలాన్(కర్నాటక)పై రూపేష్‌కుమార్(కర్నాటక), కృష్ణాఫా(మహారాష్ట్ర)పై ఆదిత్యాకుమారాసేన్(తమిళనాడు), ప్రీతమ్‌అల్లాఖాన్(ఏపీ)పై హీరాత్‌నాచోడు(గుజరాత్), మోహిత్‌సాయిచరణ్‌రెడ్డిపై సన్మయిరాహుల్‌గాంధీ(మహారాష్ట్ర), శశాంక్‌నాడే(కర్నాటక)పై అర్జున్‌ప్రేమ్‌కుమార్(కర్నాటక)లు విజయం సాధించారు. పోటీలను చీఫ్‌రెఫరి సోమనాథ్, టోర్నమెంటు ఛైర్మన్ విద్యాధర్‌రెడ్డి, విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి, టోర్నమెంటు డైరెక్టర్ లిఖిత్‌రెడ్డి, కార్యనిర్వాహకులు అనుమలశెట్టి రామకృష్ణ, విజయ్‌శంకర్‌రెడ్డి పర్యవేక్షించారు. టెక్నికల్ కమిటీ పీడీలు ఆర్.మాల్యాద్రి, పి.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.


పాయింటు వచ్చిన ఆనందం పంచుకుంటున్న స్మృతి, సంస్కృతి(తెలంగాణ)

ఈనాడు–ఈటీవీ **ఆంధ్రప్రదేశ్** నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

కావలి

బస్సు దిగుతూ కిందపడి వ్యక్తికి గాయాలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప సమీపంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సాయంత్రం బస్సు దిగుతూ ప్రమాదవశాత్తు కిందపడి కోవూరుకు చెందిన షేక్. యస్థాని తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయమై మంగళవారం కావలి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సమాచారం అందడంతో బిట్రగుంట ఎస్ఐ నాగభూషణం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

కావల పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు సేవా కలిగి ఉండాలని ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ కె. సుబ్బారావు అన్నారు. కావలి పట్టణం ప్రాంతీయ వైద్యశాలలో మిత్రమండలి సేవా సంస్థ అధ్యక్షుడు కె. భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రచారకర్త రవికుమార్, జాగో సంస్థ సభ్యులు అలీం, బ్రహ్మయ్య, గని బాషా పాల్గొన్నారు.



సాధించిన పతకాలను చూపుతున్న విద్యార్థినులు

ఆటల్లో మేటి.. వారికి వారే సాటి

- క్రీడల్లో ప్రతిభ చూపుతున్న కేజీబీవీ విద్యార్థినులు
- మండల, జిల్లాస్థాయిల్లో పతకాలు కైవసం
- మెరుగైన వసతులు కల్పిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తామని ధీమా

ముసునూరు (కావలి గ్రామీణం), న్యూస్‌టుడే

ఆట స్థలాలు అంతంత మాత్రమే ఉన్నాయి. సరైన క్రీడా పరికరాలు లేవు. అయినా నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థినులు నిత్యం కృషి చేస్తున్నారు. తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో తర్ఫీదు పొందుతున్నారు. సులువుగా పతకాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు కావలి మండలం ముసునూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినులు. ఇక్కడ సుమారు 193 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. చాలా మంది క్రీడలపై ఆసక్తి పెంచుకున్నారు. కబడ్డీ, ఖోఖో, పరుగు పందెం, జావెలిన్‌త్రో, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌ఫుట్, టెన్నికాయిట్ తదితర క్రీడల్లో సత్తా చాటుతున్నారు. విద్యార్థినులకు వ్యాయామ ఉపాధ్యాయిని అనితకుమారి క్రీడల్లో మెలకువలు నేర్పుతున్నారు. పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. ఫలితంగా విద్యార్థినులు మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ప్రతిభ చూపి పతకాలు కైవసం చేసుకుంటున్నారు. క్రీడా మైదానంతోపాటు వసతులు కల్పిస్తే జాతీయ స్థాయిల్లో ప్రతిభ చూపి పాఠశాల కీర్తిని చాటుతామని విద్యార్థినులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు తాము సాధించిన విజయాలు.. లక్ష్యాలను న్యూస్‌టుడేతో పంచుకున్నారు.

క్రీడల్లో రాణించాలని కోరిక



ఈ చిత్రంలోని విద్యార్థిని కె. మౌనిక, పదోతరగతి చదువుతున్నారు. కావలి మండలంలోని బుడమగుంట స్వగ్రామం. తల్లిదండ్రులు రాజేష్, కావ్య. వీరిది వ్యవసాయ కుటుంబం. ఖోఖో, కబడ్డీలో మండల స్థాయిలో ప్రథమ, జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించారు. బాగా చదివి సైన్యంలో చేరి దేశానికి సేవ చేయడమే తన లక్ష్యమన్నారు.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే..



కావలి మండలం చలంచెర్లకు చెందిన లావణ్య పదోతరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు చెంచయ్య, పద్మ. వ్యవసాయ కుటుంబం. ఖోఖో, రోప్ స్కిప్పింగ్‌లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. వ్యాయామ ఉపాధ్యాయిని శిక్షణతో క్రీడల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ఉన్నత ఉద్యోగం చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు.

ఉన్నత స్థాయికి చేరుకుంటా..



ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం పాజర్ల గ్రామానికి చెందిన టి. లావణ్య పదోతరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, పద్మ. వ్యవసాయ కుటుంబం. పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్, ఖోఖో ఆటల్లో మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు. బాగా చదువుకొని వైద్య వృత్తి ద్వారా నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యమని తెలిపారు.

సత్తా చాటుతా



బోగోలు మండలంలోని తాటిచెట్లపాలెంకు చెందిన కొండూరు అశ్విని పదోతరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు బాలకృష్ణ, బాలకుమారి. మత్స్యకార కుటుంబం. ఖోఖోలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. జాతీయ స్థాయిలో సత్తా చాటుతానని ధీమా వ్యక్తం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా చెప్పారు.

ఖోఖోలో దిట్ట



ఈ చిత్రంలోని విద్యార్థిని బి. శిరీష. పదోతరగతి చదువుతున్నారు. కావలి మండలం చలంచెర్ల స్వగ్రామం. తల్లిదండ్రులు ప్రసాద్, కృష్ణవేణి. వ్యవసాయ కుటుంబం. విద్యార్థిని ఖోఖో పోటీల్లో మండల స్థాయిలో ప్రథమం, జిల్లా స్థాయిల్లో తృతీయ స్థానంలో నిలిచారు. వ్యాయామ ఉపాధ్యాయిని క్రీడల్లో మెలకువలు నేర్పుతున్నారని, ఆటల్లో గెలిచేందుకు మాకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మెరుగైన వసతులు కల్పిస్తే జాతీయ స్థాయిలో సత్తా చాటుతామంటున్నారు. ఐపీఎస్ సాధించాలన్నది లక్ష్యం అన్నారు. పేద విద్యార్థులకు సాయం చేస్తానని చెప్పారు.

పాఠశాలకు మంచి పేరు తెచ్చేందుకు కృషి



ఈ చిత్రంలోని విద్యార్థిని టి. పావని తొమ్మిదో తరగతి చదువుతున్నారు. బోగోలు మండలంలోని పాత బంగారుపాలెం స్వగ్రామం. తల్లిదండ్రులు చిన్న, పోలమ్మ. మత్స్యకార కుటుంబం. ఖోఖో, 100, 200 మీటర్ల పరుగు పందెంలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు, జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి సాధించారు. ఉపాధ్యాయినిగా ఉద్యోగం సాధించడమే ధ్యేయమన్నారు.

వైద్యురాలిగా స్థిరపడి..



ఈ చిత్రంలోని విద్యార్థిని కె. రామకుమారి. తొమ్మిదో తరగతి చదువుతున్నారు. బోగోలు మండలం పాత బంగారుపాలెం స్వగ్రామం. తల్లిదండ్రులు జయరామ్, శాంతి. మత్స్యకార కుటుంబం. ఖోఖో, కబడ్డీ, పరుగు పందెం 100, 200 మీటర్ల పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. జిల్లాస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి పతకాలు పొందారు. బాగా చదివి వైద్యురాలిగా స్థిరపడి సేవలు అందిస్తానని చెప్పారు.

పేదలకు సేవలు లక్ష్యం



బోగోలు మండలంలోని పాత బంగారుపాలెనికి చెందిన పి. సింధూజ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. వీరిది మత్స్యకార కుటుంబం ఖోఖో, రిలే పరుగుపందెం క్రీడల్లో మండల స్థాయిలో ప్రథమ, తృతీయ బహుమతులు, జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి సాధించారు. క్రీడలతో పాటు బాగా చదివి వైద్యురాలిగా ఉద్యోగం సాధించి పేదలకు సేవలు అందిస్తానన్నారు.

క్రీడామైదానం అవసరం

– అనితకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు మైదానం సరిగా లేదు. ఆటలాడేందుకు సరైన పరికరాలు లేవు. ఉన్న పరికరాలతోనే శిక్షణ ఇస్తున్నాం. ఉన్నతాధికారులు స్పందించి వసతులు కల్పించాలి. అప్పుడే విద్యార్థినులు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయిల్లో బహుమతులు సాధించేందుకు అవకాశం ఉంటుంది.

రక్తదానం.. గొప్పదానం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: అన్నిదానాల్లో రక్తదానం ఎంతో గొప్పదని కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు అన్నారు. పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో మంగళవారం 50వ సారి రక్తదానం చేసిన రాజేశ్వరరెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయానికి రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తోటివారి ప్రాణాలను కాపాడాలన్నారు. రాజేశ్వరరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ 100 సార్లు రక్తదానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ రవిప్రకాష్, రెడ్‌క్రాస్ జిల్లా బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, సుధీర్‌నాయుడు, మాల్యాద్రి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ఏనుగులబావి(బిట్రగుంట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం రాత్రి బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీ కోళ్లదిన్నె దళితవాడలో మండల వైకాపా ఆధ్వర్యంలో రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కొందరు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తాగు, సాగునీటి కష్టాలు తీర్చాలని ఆయన సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడారు. కావలి-చెన్నారాయునిపాళెం వయా ఏనుగులబావి మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును అతి దగ్గరలో ఉన్న కోళ్లదిన్నె వరకు పొడగించి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కావలి డిపో మేనేజర్‌కు సూచించారు. అనంతరం దళితవాడ పాఠశాలలో పల్లెనిద్ర చేశారు. ఆయన వెంట ఎంపీపీ సులోచనమ్మ, జడ్పీటీసీ బాపట్ల కామేశ్వరి, మండల వైకాపా అధ్యక్షుడు వీరరఘు, జిల్లా, మండల వైకాపా నాయకులు బీద రమేష్, కర్తం సురేంద్రరెడ్డి, ఎం. రామచంద్రారెడ్డి, బాపట్ల వెంకటపతి, సుందరరావు, కిరణ్ కుమార్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఏనుగులబావి ఎంపీటీసీ సభ్యుడు కొండయ్య పాల్గొన్నారు.

తెదేపా నాయకుల అసమర్థతతోనే రైతులకు కష్టాలు: ఎమ్మెల్యే

కావలి: తెదేపా నాయకుల అసమర్థతతోనే రైతులకు కష్టాలు ఎదురయ్యాయని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమశిల నుంచి సాగునీటిని కావలి మండలానికి తీసుకురాలేకపోయారని ఆయన విమర్శించారు. మంగళవారం కావలి మండలం కొత్తపల్లిలో ఎండిన వరిపైరును ఎమ్మెల్యే పరిశీలించారు. కావలి సౌత్‌వరవ కాలువపై పర్యటించారు. నీరు వస్తున్న తీరును పరిశీలించారు. రైతులు కాలువపై మోటార్లు పెట్టి నీటిని తోడుకుంటుంటే విద్యుత్తు అధికారులు పోలీసుల సాయంతో తొలగించడం ఏమిటని సోమశిల అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఆయన పట్టణంలోని వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు జంపాని రాఘవులు, నాయకులు కుందర్తి శ్రీనివాసులు, జగదీశ్వరరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, శివరామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, కోటారెడ్డి, మాల్యాద్రి, ఎం. శ్రీనివాసులు, పి. వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, పి. మాల్యాద్రి, రాజు, రవీందర్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, శేఖర్, ప్రభాకర్‌నాయుడు పాల్గొన్నారు.



కావలి

వెంకటేశ్వర : హలో
లత : ఎంసీఏ
స్రవంతి : 2కంట్రీస్

కావలి

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

కొత్తపల్లి(కావలి (గ్రామీణం), న్యూస్‌టుడే: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని తమ పాఠశాల విద్యార్థులు నిరూపించారని ప్రధానోపాధ్యాయురాలు జయలలిత అన్నారు. కొత్తపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు వివిధ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన సందర్భంగా సభ ఏర్పాటు చేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గచారి, రామ్మోహన్‌రావు, పెంచలనరసారెడ్డి, హజరత్తయ్య, రవీంద్ర, శ్రీనివాసులు, నలినిగ్రేసీ, శారద, సలీమ్ పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణంపై దాడి

లక్ష్మీపురం(కలిగిరి), న్యూస్‌టుడే : మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ కండ్రిక గ్రామంలో నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై కలిగిరి ఎస్సై పి.చినబలరామయ్య సూచనల మేరకు ఏఎస్సై అజ్మతుల్లా సిబ్బందితో వెళ్లి మంగళవారం దాడులు జరిపారు. మద్యం గొలుసు దుకాణంలో వెతికి 45 బాటిళ్లు పట్టుకున్నారు. నిర్వాహకులు బ్రహ్మయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకునిపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎస్సై బలరామయ్య తెలిపారు.

ప్రజా సంక్షేమమే తెదేపా ధ్యేయం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తాళ్ళపాలెం, మన్నంగిదిన్నె(కావలి (గ్రామీణం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని నవ్యాంధ్ర రాజదాని నిర్మాణ కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లపాలెం, మన్నంగిదిన్నె గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమం గ్రామ సర్పంచులు లక్ష్మీప్రత్యూష, మోర్ల అమరావతి ఆధ్యక్షతన నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాసరావు, ఆర్డీఓ భక్తవత్సలరెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, నుడా డైరెక్టర్ పాలడుగు రంగరావు, ఆప్కాబ్ ఛైర్మన్ కొండూరు పాలిశెట్టి, ఎంపీపీ పర్రి మహేశ్వరి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాయిల శ్రీనుబాబు, తెదేపా మండల అధ్యక్షుడు కోసూరి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం సునీల్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పి.భాస్కర్, నాయుడు, రాంప్రసాద్, ఉప్పాల వెంకయ్య, కార్మిక శాఖ అధికారి దేవవరకృపాదానం పాల్గొన్నారు.

ముంగమూరు, ఏనుగులబావి(బిట్రగుంట) : బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం పండుగలా సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంపిన సందేశాన్ని తహసీల్దార్ హరిబాబు వినిపించి ప్రజలు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఖోఖో పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచి తిరుపతమ్మ, ముంగమూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జన్మభూమి కమిటీ సభ్యుడు కిష్టయ్య, రెవెన్యూ కార్యదర్శి మాల్యాద్రి పాల్గొన్నారు. ఏనుగులబావిలో ఎంపీడీఓ వీవీ శేషయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేక అధికారి సుమలత, రాష్ట్ర ఎన్ఆర్ఈజీఎస్ పర్యవేక్షక కమిటీ సభ్యురాలు కట్టిపల్లి భవాని, బోగోలు మండల తెదేపా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పంది పెనుగొండయ్య, గ్రామసర్పంచి ఏలూరు శేషయ్య పాల్గొని జన్మభూమి-మాఊరు కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.



ముంగమూరులో చంద్రన్న బీమా పత్రం అందజేత

అల్లూరు : పారదర్శక పాలన అందించే దిశగా తెదేపా ప్రభుత్వం అడుగులు వేస్తుందని జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని బీరంగుంట గ్రామంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు.



అల్లూరు, రైతురథంపై బీద రవిచంద్ర

అధికారులపై ఆగ్రహం

జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో కొందరు అధికారుల తీరుపై ఎమ్మెల్సీ రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎంత మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయనే విషయాన్ని స్థానిక గ్రామ పరిపాలన అధికారికి అడుగగా సరైన సమాధానం రాలేదు. ఏడాదిన్నర క్రితం చెప్పినా మీలో మార్పు రాకపోతే ఎలా అని మండిపడ్డారు. ఒక్కొక్క శాఖకు సంబంధించి సమీక్ష పూర్తికాగానే ఇందులో ఏమైనా అనుమానాలు ఉన్నాయా అని ప్రజలను అడిగారు. ట్రాక్టరును లబ్ధిదారునికి అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.మంజుల, సర్పంచి జి.శీనమ్మ, పైడేరు ఛానల్.2 అధ్యక్షులు బీద గిరిధర్, తెదేపా మండల కన్వీనర్ బి.ఉమాప్రసాద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఎమ్.విజయకుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కుళాయప్పరెడ్డి, ఎంపీడీఓ కనకదుర్గభవాని, ఇన్‌ఛార్జి తహసీల్దారు హమీద్, అధికారులు బాలాజీసింగ్, వెంకటయ్య, కృష్ణమోహన్, వ్యవసాయ అధికారి లలిత, నాయకులు గుమ్మడి సురేంద్ర పాల్గొన్నారు.



కావలి: మాట్లాడుతున్న పుర అధ్యక్షురాలు అలేఖ్య

దగదర్తి : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా దగదర్తిలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాయంత్రం కళాశాల విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండలంలోని తిరువీధిపాడు, యలమంచిపాడులలో మంగళవారం జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. తిరువీధిపాడులో ఎంపీడీఓ పరంధామయ్య, యలమంచిపాడులో తహసీల్దార్ జయప్రకాష్ ఆధ్వర్యంలో బృందాలు పాల్గొన్నాయి.

కావలి : కావలి పట్టణంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం మంగళవారం అయోమయంగా మారింది. ప్రతి సారీ రోజుకు నాలుగు వార్డుల చొప్పున కార్యక్రమం నిర్వహించేవారు. ఈ సారి సోమవారం రాత్రి వచ్చిన ఆదేశాలతో తెల్లారే సరికి 40 వార్డుల్లో కార్యక్రమం నిర్వహణకు టెంట్లు, కుర్చీలు వేశారు. దీంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఎలాంటి సమాచారం లేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని పలువురు సభా స్థలికి వచ్చి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవంగా 1 నుంచి 4 వార్డుల్లో మాత్రమే కార్యక్రమం నిర్వహించాలని తలిచారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆటలు, పాటలు, వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. అన్ని చోట్ల ఇన్‌ఛార్జులుగా అధికారులను నియమించినా కార్యక్రమం జరిగే ప్రాంతానికి ప్రజలను తీసుకురావడం కష్టతరంగా మారింది. తొలిరోజు 40 వార్డులకుగాను 5 వార్డుల్లోనే టీవీలను ఏర్పాటు చేశారు.

కావలి : సమస్యలపై ప్రజలు ఇచ్చే ప్రతి వినతికి జవాబుదారీగా తాముంటామని పుర అధ్యక్షురాలు అలేఖ్య అన్నారు. కావలి పట్టణంలోని 2, 3, 4 వార్డుల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. నాల్గో వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో పేదలకు 10 వేలకుపైగా పక్కా గృహాలు మంజూరయ్యాయని, ఇప్పటివరకు అంతర్జాలంలో 9 వేల మంది నమోదు చేసుకున్నారన్నారు. ఇళ్లు కావాలనుకునే వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. స్థానిక వార్డు కౌన్సిలర్ అనురాధ మాట్లాడుతూ తాను స్థానికంగా ఉండటం లేదన్న ఛైర్‌పర్సన్ చెప్పడం సమంజసం కాదన్నారు. పుర ఉపాధ్యక్షులు భరత్‌కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు జ్యోతి బాబురావు, గుత్తికొండ కిశోర్, పుర ప్రతిపక్షనేత కనమర్లపూడి వెంకటనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు అమరావేదగిరిగుప్తా, వార్డు ఇన్‌ఛార్జి వెంకట్రావు, పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆత్మకూరి బ్రహ్మయ్య, పాల్గొన్నారు. రెండో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు పుర ఉపాధ్యక్షులు భరత్‌కుమార్ అన్నారు.



దగదర్తి: ప్రజలతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరాలి



విజేతలతో అధ్యాపకులు

పాతబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే: గ్రిగ్ పోటీలకే పరిమితం కాకుండా భవిష్యతులో ఏ స్థాయి పోటీల్లోనైనా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు కార్యాదక్షతతో ముందుకు సాగాలని బోగోలు మండలం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ అన్నారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో దగదర్తి గ్రిగ్స్‌లో వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడితోపాటు పీడీ ఆర్.సురేష్‌బాబు, గ్రామ సర్పంచి పొడమేకల మాల్యాద్రి, ఇతర అధ్యాపక బృందం అభినందించింది. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాకమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా శివముక్కోటి

కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణం పాతవూరు శ్రీదుర్గా భ్రమరాంభ మల్లేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శివముక్కోటి అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శశిగురుకుల్ అన్నాభిషేకం, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. స్వామి,అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి నంది వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. * కావలి పట్టణం పాతవూరులోని పోలేరమ్మ, శ్రీశీతల పరమేశ్వరిఅమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సద్దిని సమర్పించారు. అదేవిధంగా పుచ్చలపల్లివారి వీధిలోని శ్రీశీతల పరమేశ్వరి అమ్మవారికి అర్చకులు కల్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ములో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.


■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారి పోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఐఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి

చివరి అంకం..రసవత్తరం!

నేడు
స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017
సెమీ ఫైనల్స్

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)

పోటీల చివరి అంకం.. ఎవరు గెలుస్తారో వారే సెమీ ఫైనల్స్‌లో ప్రవేశిస్తారు.. ఒకరు బ్యాటింగ్‌లో ప్రతిభ చూపిస్తే.. మరొకరు బౌలింగ్‌లో సత్తా చాటుతున్నారు.. బంతిని బౌండరీకి పంపించాలని బ్యాట్స్‌మెన్ అహర్నిశలు కష్టపడుతుంటే. .బంతిని ఆపేందుకు ఫీల్డర్లు కుస్తీలు పడుతున్నారు. నువ్వా.. నేనా..అనే రీతిలో స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీలు జరుగుతున్నాయి. స్థానిక ఏసీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ప్రతి క్రీడాకారుడు తమదైన శైలిలో రాణిస్తున్నారు. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా మంగళవారం ఆరు మ్యాచులు జరిగాయి. సీనియర్స్ విభాగంలో మూడు, జూనియర్స్‌లో మూడు మ్యాచులు జరిగాయి. ప్రతి మ్యాచు ఉత్కంఠంగా సాగింది. గెలుపొందిన పలు జట్లు సెమీ ఫైనల్స్‌లో చేరాయి. అంపైర్లుగా చిట్టిబాబు, రాంగోపాల్, హర్ష, అబూబకర్‌లు వ్యవహరించారు. ముందస్తు జాగ్రత్తగా నారాయణ వైద్య కళాశాల ఆధ్వర్యంలో అంబులెన్సు అందుబాటులో ఉంచారు.

(తేది : 03-01-2018 బుధవారం) నేటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం (సెమీఫైనల్స్ -2)

1. ఆదిశంకర పాలిటెక్నిక్ కాలేజ్, గూడూరు — మ॥ 12.00
   Vs ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కొండాపురం

సీనియర్స్ విభాగం (సెమీఫైనల్స్)

1. ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, విద్యానగర్ — ఉ॥ 8.00
   Vs చవాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్, జంగాల కండ్రిగ
2. కృష్ణ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, నెల్లూరు — ఉ॥ 10.00
   Vs గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజ్, గంగవరం

(తేది : 05-01-2018 శుక్రవారం) ఫైనల్స్



కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల, రావూస్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య పోరు

చవాన్స్ విజయం

సీనియర్స్ విభాగంలో తొలి మ్యాచు జంగాల కండ్రిగలోని చవాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ కళాశాల, స్టోన్‌హౌస్‌పేటలోని వివేకానంద డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న వివేకానంద కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి కేవలం 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన చవాన్స్ కళాశాల జట్టు కేవలం 5 ఓవర్లలోనే ఒక వికెట్టు నష్టంతో నిర్దేశిత లక్ష్యాన్ని ఛేదించగలిగింది. దీంతో వివేకానంద డిగ్రీ కళాశాల జట్టుపై చవాన్స్ కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది.



గీతాంజలి కళాశాల జట్టు విజయం



సీనియర్స్ విభాగంలో మూడో మ్యాచు గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్టు మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న గీతాంజలి కళాశాల జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 73 పరుగులు చేసింది. అనంతరం గీతాంజలి కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అధిగమించింది. దీంతో గోకులకృష్ణ కళాశాల జట్టుపై గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల జట్టు గెలుపొందింది.

ఆదిశంకర అదుర్స్



జూనియర్స్ విభాగంలో తొలి మ్యాచు రావూస్ జనియర్ కళాశాల, గూడూరు ఆదిశంకర పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న ఆదిశంకర కళాశాల జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన రావూస్ జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేయగలిగింది. తరువాత బ్యాంటింగ్ చేసిన ఆదిశంకర కళాశాల జట్టు కేవలం 8.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసి విజేతగా నిలిచింది. దీంతో రావూస్ కళాశాల జట్టుపై గూడూరు ఆదిశంకర కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



కేసీడీసీ జయకేతనం

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచు నెల్లూరు కృష్ణచైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల, రావూస్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న రావూస్ కళాశాల జట్టు కేవలం 7.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 36 పరుగులు మాత్రమే చేయగలిగింది. తదుపరి బ్యాటింగ్‌కు దిగిన కేసీడీసీ కళాశాల జట్టు కేవలం 3.5 ఓవర్లలోనే ఒక వికెటు కోల్పోయి 38 పరుగులు చేసింది. దీంతో రావూస్ కళాశాల జట్టుపై కృష్ణచైతన్య కళాశాల జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కేసీడీసీ జట్టుకు చెందిన రియాజ్ బౌలింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. 3 వికెట్లు తీసి మ్యాచ్ గెలుపునకు కారణమయ్యాడు.

ప్రభుత్వ కళాశాల జట్టు విజయ దుందుభి



జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచు వేదాయపాలెం నారాయణ జూనియర్ కళాశాల, కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న నారాయణ జూనియర్ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేయగలిగింది. రెండో బ్యాటింగ్‌కు దిగిన కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల కేవలం 8.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసింది. మధు కేవలం 12 బంతుల్లో 2 సిక్సర్లు, ఒక ఫోరుతో 27 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 3 వికెట్లు తీసి ప్రతిభ కనబరిచాడు. దీంతో నారాయణ జూనియర్ కళాశాల జట్టుపై కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

కేపీసీ కళాశాల విజయానందం



జూనియర్స్ విభాగంలో మూడో మ్యాచు సెమీ ఫైనల్స్ జరిగాయి. ఇందులో నార్తురాజుపాళెంలోని శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాల, స్టోన్‌హౌస్‌పేటలోని కేపీసీ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న కేపీసీ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టంతో 80 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీ వెంకటేశ్వర కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేయగలిగింది. సెమీ ఫైనల్స్ కావడంతో మ్యాచు ఉత్కంఠంగా సాగింది. వినయ్ 19 బంతుల్లో 3 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టి 37 పరుగులు చేశాడు. దీంతో కేపీసీ కళాశాల జట్టు కేవలం 3 పరుగుల తేడాతో ప్రత్యర్థి జట్టుపై ఫైనల్స్‌లోకి వెళ్లింది.

పక్షుల పండగలో భాగస్తులు కావాలి : జేసీ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ని జిల్లా యంత్రాంగం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమం విజయవంతానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని నెల్లూరు నగరం, జిల్లాలోని ప్రముఖ హోటళ్ల యాజమాన్యాలను జేసీ ఇంతియాజ్ కోరారు. మంగళవారం నగరంలోని పర్యాటకశాఖ హరిత హోటల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ముఖ్యంగా నాలుగు ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ముఖ్యవేదికగా సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాగణం, అలాగే బీవీపాలెంలో బోటు షికారు ఆకర్షణీయంగా నిర్వహించడం, అటకానితిప్ప, నేలపట్టులలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి విబ్రి అనే సంస్థలకు అప్పగించామని పేర్కొన్నారు. పర్యాటకులకు అనుగుణంగా, వారికి అవసరమైన ఆహార పదార్థాలు, స్నాక్స్ తదితర పదార్థాలు అందించేందుకు వీలుగా, అవసరమైనచోట తమ తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని హోటళ్ల యాజమాన్యాన్ని ఇంతియాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టరు జయప్రకాష్, హోటల్స్ యాజమాన్య సంఘం నుంచి అమరావతి కృష్ణారెడ్డి, హోటళ్ల యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ర్యాలీ

పండగలో నిర్వహణలో భాగంగా బుధవారం జేసీ కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో మరోసారి నగరంలోని ప్రముఖ హోటళ్ల యాజమాన్యాలు, షాపింగ్‌మాల్స్ ప్రతినిధులు, సినిమా థియేటర్ల ప్రతినిధులు, జ్యూయలరి షాపుల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. పక్షుల పండుగకు సంబంధించి బుధవారం ఉదయం 9.30 గంటలకు నగరంలోని వీఆర్సీ మైదానం నుంచి గాంధీబొమ్మ వరకు విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఐదుగురు రాష్ట్ర మంత్రులు, సినీ తారలు, సంగీత దర్శకుడు తమన్ హాజరవుతారని తెలిపారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్‌తోపాటు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీ ఏఎండీ ఇంతియాజ్

ఏపీ టెట్
ENGLISH METHODOLOOGY

ప్రతిభ

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'
- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught
By using it actively in the class room' -Franke

METHOD
1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH
1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE
1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:
★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:
★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:
✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:
★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:
★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:
✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:
★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:
★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:
✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far
The shortest road to speak and write it.'
- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:
★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:
★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:
✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:
★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:
★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:
✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

రహదారులపై గుంతలు.. పాలకుల కళ్లకు గంతలు!



గుంతలో దిగిన ఆటో..



నేలకొరిగిన వాహనంలోని సిలెండర్లు..

నెల్లూరు నగరంలో రోడ్లు ఏ దుస్థితిలో ఉన్నాయో చెప్పేందుకు నిదర్శనం ఇవి.. నగరంలో గత కొద్ది నెలలుగా భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైపు లైన్ల పనులు జరుగుతున్న సంగతి తెల్సిందే.. ఈ కారణంగా రహదారులు రూపురేఖలనే కోల్పోయాయి.. అభివృద్ధి పనులకు ఎవరూ వ్యతిరేకం కాదుగాని తదుపరి చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవటమే విమర్శలకు తావిస్తోంది..నగరంలోని బాలాజీనగర్ కాలనీలోని లక్ష్మినగర్ వీధిలో గ్యాస్ బండలతో వెళ్తున్న ఓ లగేజీ ఆటో రహదారి గుంతలో ఇరుక్కుపోయింది.దీంతో వాహనంలో ఉన్న గ్యాస్ బండలన్నీ నేలకొరిగాయి. గ్యాస్ బండలు కావటంతో చుట్టుపక్కల స్థానికులు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందారు.. అయితే చాకచక్యంగా వ్యవహరించిన వాహన డ్రైవర్ స్థానికుల సాయంతో ఆటోని గుంత నుంచి బయటకు తీసి పరిస్థితిని చక్కదిద్దటంతో అందరూ ఊపిరిపీల్చుకొన్నారు.. ఆ చిత్రాలే ఇవి.

ఈనాడు, నెల్లూరు

ఫోకస్



ఆటోను స్థానికులతో కలిసి పైకి లేపుతున్న వాహన డ్రైవర్..



రహదారికి గుంత..

పక్షుల పండగలో ఆటలపోటీలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలో ఈనెల 7 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే పక్షుల పండగ సందర్భంగా క్రీడాకారులకు వివిధ ఆటపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రమణయ్య పేర్కొన్నారు. ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు జిల్లా స్థాయి క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పురుషులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, మహిళలకు టెన్నికాయిట్, త్రోబాల్ జరుగుతాయన్నారు. విజేతలకు ఫ్లెమింగో ఫెస్టివల్ ముగింపు రోజున బహుమతి ప్రదానం చేస్తామన్నారు. పోటీలు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయని చెప్పారు. పోటీల్లో పాల్గొనేవారు తమ ఎంట్రీలను సూళ్లూరుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లీలాకుమార్ వద్ద స్వయంగా అందజేయాలని రమణయ్య తెలిపారు.

4న తిరుపతిలో 2కే రన్

సూళ్లూరుపేట వేదికగా జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పురస్కరించుకుని ఈనెల నాల్గో తేదీన నెల్లూరు, తిరుపతిలో, ఐదో తేదీన సూళ్లూరుపేటల్లో 2కే రన్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

5న కోస్ట్‌గార్డు బోటు రాక

కృష్ణపట్నంపోర్టు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: ఈనెల 5న కృష్ణపట్నం ఓడరేవుకు కోస్ట్‌గార్డు బోటు చేరుకుంటుందని కోస్ట్‌గార్డు కార్యాలయ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీ-436 అనే బోటు చెన్నై నుంచి రేవుకు చేరుతుందని తెలిపారు. తీరప్రాంత గస్తీకి కేటాయించిన బోటు 40 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తుందన్నారు. ఆరంభ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్, రక్షణశాఖ అధికారులు హాజరవుతారని చెప్పారు.

'యస్కో' భూములు వెనక్కిచ్చేయాలన్న ఉత్తర్వులు రద్దు

ఈనాడు, హైదరాబాద్: స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు నిమిత్తం యస్కో కంపెనీకి కేటాయించిన భూముల్ని వెనక్కి ఇచ్చేయాలంటూ ఏపీ సర్కారును ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జీ ఇచ్చిన ఉత్తర్వుల్ని ధర్మాసనం రద్దుచేసింది. ఆ భూములకు 1991నాటి మార్కెట్ విలువ చెల్లింపు ఆధారంగా 2017లో ఆ భూముల్ని వెనక్కివ్వండి అంటూ ఆదేశించడాన్ని ఆక్షేపించింది. ఆ భూముల్ని ప్రభుత్వ స్వాధీనంలోనే ఉంచుకోవాలని స్పష్టం చేసింది. ఈ నెలాఖరు వరకు భూముల స్థితిని మార్చబోమన్న ఏపీ అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ ఇచ్చిన హామీని నమోదు చేసింది. సింగిల్ జడ్జి వద్ద అనుబంధ పిటీషన్ను పునరుద్ధరించి విచారణ జరపమని కోరేందుకు యస్కో తరపు న్యాయవాదికి స్వేచ్ఛనిచ్చింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు నిమిత్తం యస్కో కంపెనీకి నెల్లూరు జిల్లా, వెంకటగిరి మండలం చెవిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో 1991లో 30 ఎకరాలు కేటాయించారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన

ఏర్పాట్లు పూర్తి ● కొలువుదీరనున్న 234 నమూనాలు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నుంచి రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలు మొదలు కానున్నాయి. ఈ సంబరాలకు జిల్లా కేంద్రంలోని సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిషుమీడియం హైస్కూల్ వేదిక కానుంది. మూడు రోజుల పాటు బుధవారం నుంచి శుక్రవారం వరకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తారు. ఇటీవల జరిగిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర ప్రదర్శనకు ఎంపికైన పలు నమూనాలను ఇందులో ప్రదర్శించనున్నారు. ఒక్కో జిల్లా నుంచి ఆరు వ్యక్తిగత ప్రదర్శనలు, ఆరు బృందాలు, ఆరుగురు ఉపాధ్యాయుల ద్వారా ఏర్పాటు చేసిన నమూనాలను ప్రదర్శనల్లో ఉంచనున్నారు. ఇలా మొత్తం మీద 234 ప్రదర్శనలు కొలువుదీరనున్నాయి. మంగళవారం వరకు 11 జిల్లాల నుంచి 198 నమూనాలను ప్రదర్శించేందుకు విద్యాశాఖ వెబ్ సైటు ద్వారా నమోదు చేసుకున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు నమోదు చేసుకోలేదని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనను విజయ వంతంగా నిర్వహించేందుకు 15 కమిటీలను ఏర్పాటు చేశామని మంగళవారం విలేకరుల సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. శామ్యూల్ పేర్కొన్నారు. ఈ కమిటీలో సైన్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఎన్‌సీసీ విద్యార్థులు మొత్తం 150 మంది ఉంటారని తెలిపారు. ఈ కమిటీలు వారికి అప్పగించిన పనులను ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వర్తిస్తారన్నారు. ఈ ప్రదర్శనలకు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు బాలురు, బాలికలకు విడి విడిగా వసతి ఏర్పాట్లు చేశామన్నారు. బాలికలకు, మహిళా ఉపాధ్యాయులకు సెయింట్ జోసప్ హైస్కూల్, బాలురు, ఉపాధ్యాయులకు సెయింట్ జాన్స్ ఇంగ్లిషుమీడియం హైస్కూల్లో భోజన, వసతి ఏర్పాట్లు చేశామన్నారు.



విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్

రానున్న మంత్రులు..

ఈ వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవానికి మంత్రులు గంటా శ్రీనివాసరావు, అమర్‌నాథ్ రెడ్డి, సోమిరెడ్డి, నారాయణ సహ ప్రజాప్రతినిధులు, అధికారులు రానున్నారన్నారు. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. ఈ ప్రదర్శనలు తిలకించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు రావచ్చని తెలిపారు. నమూనాలను ప్రత్యేక న్యాయనిర్ణేతలు పరిశీలించి ఉత్తమ నమూనాలను జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తారు. దక్షిణ భారత దేశ స్థాయిలో ఈ నెల 7వ తేదీన హైదరాబాదులో ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన డీఈవో

జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం జిల్లా విద్యాశాకాధికారి కె.శామ్యూల్ పరిశీలించారు. ప్రదర్శనలకు ఏర్పాటు చేసిన గదులు, వసతి, వేదిక తదితరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారిణి రాధారాణి, డిప్యూటీ డీఈవోలు షాఅహ్మద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు

యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్ల పంపిణీ

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే : ఎ.ఎస్.పేట మండలంలో నూతన సంవత్సర యూటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను మండల యూటీఎఫ్ ప్రతినిధులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొదటిగా మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో జ్యోతికి యూటీఎఫ్ 2018 క్యాలండరు, డైరీని అందజేశారు. అనంతరం మండలంలోని అన్ని పాఠశాలలుకు వెళ్లి యూటీఎఫ్ ఉపాధ్యాయులకు క్యాలెండర్లను అందజేశారు.

బస్సు దిగుతూ కిందపడి వ్యక్తికి గాయాలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప సమీపంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సాయంత్రం బస్సు దిగుతూ ప్రమాదవశాత్తు కిందపడి కోవూరుకు చెందిన షేక్.యస్థాని తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయమై మంగళవారం కావలి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సమాచారం అందడంతో బిట్రగుంట ఎస్ఐ నాగభూషణం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సంక్షేమ పథకాల అమలే లక్ష్యం

ఏపీఐఐసీ అధ్యక్షులు పి.కృష్ణయ్య



మాట్లాడుతున్న ఏపీఐఐసీ అధ్యక్షులు పి.కృష్ణయ్య, వేదికపై మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి

చేజర్ల, న్యూస్‌టుడే : సగటు మనిషికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఏపీఐఐసీ అధ్యక్షుడు పి. కృష్ణయ్య పేర్కొన్నారు. చేజర్ల మండలం పెళ్లేరు, ఆదూరుపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన సమీక్షించారు. రైతు రుణమాఫీ, పారిశుద్ధ్యం, తాగునీరు, సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు, ఉద్యాన, ఉపాధి, వెలుగు పథకాలపై సమీక్షించారు. దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దటంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుదలగా పని చేస్తున్నారని, ప్రజలంతా ఆయనకు సహకారం అందించాలని మాజీమంత్రి, తెదేపా రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు వాస్తవాలను గుర్తించి సహకారం అందించాలని ఆయన కోరారు. చేజర్ల మండలంలో అన్ని గ్రామాలకు సాగు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామన్నారు. ఇళ్లు లేని పేదలందరు పునాదులు వేసుకొని దరఖాస్తు చేసుకొంటే వెంటనే మంజూరు చేస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా సాగాలని ఆత్మకూరు ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి సూచించారు. గ్రామాల్లో సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఆర్డీవో బాపిరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సల్మాషిరీన్, తహసీల్దారు ఎస్ఎం హమీద్, ఎంపీడీవో మాణిక్యం, అన్ని శాఖల అదికారులు, ఆత్మకూరు నియోజక వర్గంలోని తెదేపా, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ముస్తాపురం(సోమశిల) : జన్మభూమి-మావూరు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశం ఉందని సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ రాపూరు సుందరరామిరెడ్డి అన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల అధికారుల బృందం ఉప్పలపాడు, ముస్తాపురం, వరికుంటపాడు గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ముస్తాపురంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. వరికుంటపాడులో భూసమస్యలు పరిష్కారం చేసేందుకు రెవెన్యూ అధికారులు కార్యక్రమానికి రాలేదని పలువురు గ్రామస్థులు అభ్యంతరం తెలిపారు. దాంతో కొంతసేపు కార్యక్రమం ఆగింది. అనంతరం ఉపతహశీల్దారు రావటంతో సమావేశం జరిపించారు. మంచాలపల్లి జంగాలకాలనీలో తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకలు అందించారు. ప్రత్యేక అధికారి మహేశ్వరయ్య, ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, సర్పంచి మస్తాన్, గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లురాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జన్మభూమి

జండాదిబ్బ(సంగం) : సంగం మండలంలో మంగళవారం జండాదిబ్బ, అన్నారెడ్డిపాళెంలో జన్మభూమి కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. మండల తహశీల్దారు షఫీమాలిక్ ఆధ్వర్యంలో జండాదిబ్బలో, ఎంపీడీవో రఫీఖాన్ ఆధ్వర్యంలో అన్నారెడ్డిపాళెంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఎంపీపీ డి.కామాక్షమ్మ, గ్రామసర్పంచులు కె.పద్మావతమ్మ, ఎం.పోలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో తొలుత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ కలసి జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధికారులు రేషన్ కార్డుల అర్హుల జాబితా చదివి వినిపించారు. పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. పింఛన్లను అందించారు. గర్భిణులకు సీమంతం చేశారు. మండల వైద్యాధికారి కామాక్షయ్య పర్యవేక్షణలో ఉచిత వైద్యశిబిరం, పశువైద్యాధికారి జయకుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం జరిగాయి. వ్యవసాయాధికారి శైలజకుమారి, కార్యదర్శులు ప్రవీణ, రమేష్‌బాబు, వీఆర్వోలు సుష్మ, ప్రసాద్‌రావు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు నాగమణి తదితరులు హాజరయ్యారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న అధికారులు

పొనుగోడు, పందిపాడు(అనుమసముద్రంపేట) : ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి నారాయణమ్మ, తహశీల్దారు నాగరాజు, ఎంపీడీవోలు రమణయ్య పేర్కొన్నారు. ఎ.ఎస్.పేట మండలంలోని పొనుగోడు, పందిపాడు గ్రామాలలో జన్మభూమి మాఊరు గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. సర్పంచులు అల్లంపాటి సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డిల అధ్యక్షతన జరిగిన గ్రామసభలలో మాట్లాడుతూ వివిధ శాఖలు అమలుచేస్తున్న పథకాలను వివరించారు.

గ్రామసభల్లో ఐసీడీఎస్ సీడీపీవో ఉషారాణి ఆధ్వర్యంలో పర్యవేక్షకులు విజయలక్ష్మి, హైమావతి గర్భిణులకు సీమంతాలను నిర్వహించారు. రెండు గ్రామాలలో ఆరోగ్యకేంద్రాల ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో వైద్యులు గోపీనాథ్, మంజుల, ఆరోగ్యసిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పశువైద్య శాఖ అద్వర్యంలో పశువులకు డాక్టర్ సీవీరెడ్డి ఆధ్వర్యంలో వైద్యం అందించారు. పందిపాడులో విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఈ గ్రామసభల్లో తెదేపామండల అధ్యక్షులు మాల్యాద్రినాయుడు, ప్రదానకార్యదర్శి సుధాకరరెడ్డి, తెదేపామండల నాయకులు వివేకానందరెడ్డి, కోటిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రభావతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : సంక్షేమ ఫలాలు ప్రజల వద్దకు చేర్చేందుకే జన్మభూమి కార్యక్రమమని నోడల్ అధికారి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు రూరల్ మండలంలోని నల్లపురెడ్డిపల్లి, చెర్లోయడవల్లి గ్రామాల్లో సర్పంచులు శ్రీదేవి, విజయభాస్కర్‌రెడ్డిల అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. నల్లపురెడ్డిపల్లిలో ఎంపీడీవో శ్రీనివాసరావు, చెర్లోయడవల్లిలో తహశీల్దారు సుబ్బయ్య గ్రామసభల్లో మాట్లాడారు. ప్రత్యేక అధికారి రవిశంకర్ మాట్లాడారు. అధికారులు, స్థానిక నాయకులు, జన్మభూమి కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా బాండ్లు అందజేస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

పేదల సంక్షేమమే లక్ష్యం

ఆత్మకూరు : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆత్మకూరు కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆత్మకూరు పురపాలక ఆవరణలో, పేరారెడ్డిపల్లి ప్రాధమిక పాఠశాల ఆవరణలో జన్మభూమి గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. పురపాలకం ఆవరణలో 13, 14 వార్డుల గ్రామసభలు, పేరారెడ్డిపల్లిలో 22వ వార్డు పరిధిలో గ్రామసభ నిర్వహించారు. వార్డుల కౌన్సిలర్లు చిల్లూరు మంజూష, శ్రీకాంత్ నారాయణ, డక్కా రమణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జన్మభూమి ప్రాధాన్యతాంశాలు వివరించారు. పురపాలకం ఆధ్వర్యంలో చేపట్టే సంక్షేమ పథకాలు వివరించారు. తెదేపా అధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ దేవాదాయ భూముల్లో నివాసం ఉన్నవారి వివరాలు పంపాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే చింతచెట్ల కాలనీవాసుల సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. పురపాలక వైస్‌ఛైర్మన్ చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బానాయుడు, కౌన్సిలర్లు మాట్లాడారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

మర్రిపాడు, న్యూస్‌టుడే : మర్రిపాడు మండలం పొంగూరుకండ్రిక, సింగనపల్లి, చాబోలు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మావూరు గ్రామసభలు జరిగాయి. ఈ సభకు మండల ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యంరెడ్డి హాజరయ్యారు. రెవెన్యూ కార్యాలయంలో చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించి జన్మభూమి ముగిసిన వెంటనే ప్రజల న్యాయమైన పనులను చేయాలని రెవెన్యూ అధికారులను ప్రత్యేకాధికారి ఆదేశించారు. తహశీల్దారు పద్మావతి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో శ్రీధర్‌రెడ్డి, ఎంఈవో సత్యనారాయణ, పీఆర్, డిస్కం, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, యాసిన్, రామారావు, డీటీ రవికుమార్, సర్పంచులు వెంకటసుబ్బమ్మ, నాగేశ్వరరావు, లక్ష్మి, ఎంపీటీసీ రంతు పాల్గొన్నారు.

పొంగూరుకండ్రికలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి పరిశీలించారు. భోజనాలు సక్రమంగా పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

ప్రభుత్వ విద్యాలయాలను సద్వినియోగం చేసుకోండి

ఆదూరుపల్లి(చేజర్ల), న్యూస్‌టుడే : అత్యుత్తమ ప్రమాణాలు, సౌకర్యాలు కలిగి ఉన్న ప్రభుత్వ విద్యాలయాలను ప్రజలందరు వినియోగించుకోవాలని ఏపీఐఐసీ అధ్యక్షులు పి.కృష్ణయ్య సూచించారు. చేజర్ల మండలం ఆదూరుపల్లిలో రూ. 15 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎస్సీ బాలికల గురుకులాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఆత్మకూరు నియోజక వర్గంలో అన్ని మండలాల్లో చక్కని విద్యాలయాలు రూపుదిద్దుకొంటున్నాయన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు. ప్రస్తుతం ఉన్నత స్థానాలలో ఉన్న అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని వివరించారు. గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమాధికారులకు సూచించారు. నిర్మాణాల్లో అవసరమైన మార్పులను తెలిపారు. ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న పి. కృష్ణయ్య, ఆనం, అధికారులు

గ్రిగ్ పోటీలలో ప్రతిభ

మర్రిపాడు, న్యూస్‌టుడే : ఆత్మకూరులో జరిగిన గ్రిగ్ పోటీలలో మర్రిపాడు కేజీబీ విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. యం. ప్రవల్లిక(100 మీటర్లు) ప్రథమ, (200 మీటర్లు) ద్వితీయ, యం. ప్రవల్లిక(లాంగ్‌జంప్) ప్రథమ, పి. సుజి(400 మీటర్లు) తృతీయ, (800 మీటర్లు) ప్రథమ, జి. కావేరి (800 మీటర్లు) ద్వితీయ, పి. సుజి (హైజంప్) తృతీయ, యం. మాలతి(జావలిన్‌త్రో) ద్వితీయ, వాలీబాల్‌లో ద్వితీయ స్థానాలు సాధించారు. జూనియర్ విభాగంలో బి. మాధురి (100 మీటర్లు) తృతీయ, బి.మాధురి (200 మీటర్లు) ద్వితీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయులు అంజలీదేవి, పీఈటీ పద్మ, ఉపాధ్యాయులు విజేతలను ప్రశంసించారు.

ఆత్మకూరు

సత్తా చాటిన తూర్పుపల్లి విద్యార్థులు

చేజర్ల, న్యూస్‌టుడే : ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన 96వ గ్రిగ్స్ పోటీలలో చేజర్ల మండలం తూర్పుపల్లి విద్యార్థులు మూడు విభాగాల్లో సత్తా చాటారు. త్రోబాల్ సీనియర్స్ విభాగంలో, టెన్నికాయిట్ జూనియర్ విభాగంలో, వాలీబాల్ విభాగాల్లో రన్నర్స్‌గా నిలిచారు. పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు సాయికృష్ణలను ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆదర్శంవైపు అడుగు

ఆత్మకూరు పురపాలకం 2017 సంవత్సరంలో ఆదర్శం వైపు అడుగులేస్తూ ప్రత్యేకతను సంతరించుకొంది. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రధానమైనది ఆత్మకూరు పురపాలకం. నియోజకవర్గ గమనంపై పురపాలకం తనదైన ముద్ర వేసింది. ఈ క్రమంలో పురపాలకం పరిధిలో 2017 వేసిన ముద్రలు పరిశీలిస్తే..

న్యూస్‌టుడే, ఆత్మకూరు

పురపాలకం సేవలపరంగా 2017లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. స్వచ్ఛ పురపాలకంగా జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. పేదలకు గూడు కల ఈ ఏడాది సాకారం అయింది. స్వచ్ఛ సర్వేక్షణ్ పరుగు పందెంలో దేశంలోని ఇతర పురపాలకాలతో పోటీ పడుతోంది.

అభివృద్ధి : పేదల గూడుకు పునాది పడింది. 1,028 ఇళ్ల నిర్మాణం రూ. 63 కోట్లతో చేపట్టారు. మరో 980 మంజూరై సిద్ధంగా ఉన్నాయి. వీటిని ప్రభుత్వమే కట్టించి లబ్ధిదారులకు ఇస్తుంది. మరో 1,500 లబ్ధిదారులు సొంతంగా నిర్మించుకొనేవి మంజూరయ్యాయి. పురపాలక కార్యాలయం పనులు ఈ ఏడాది మొదలయ్యాయి. పురపాలక పాత కార్యాలయం స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం మొదలైంది. జలపుష్ప భవనం నిర్మాణం చేపట్టారు. పట్టణంలో రూ. 25 కోట్లతో సిమెంటు రోడ్ల నిర్మాణం మొదలైంది. మొత్తానికి 2017లో పురపాలకం అభివృద్ధి వైపు అడుగులు వేసింది. మరో వైపు రూ. 33 కోట్లు సిమెంటు రోడ్లకు మంజూరయ్యాయి. సెంట్రల్ లైటింగ్ పనులు నెల్లూరుపాళెం నుంచి ఆత్మకూరు వరకు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది.



నిర్మాణంలో ఉన్న ఎన్‌టీఆర్ నగర్ గృహాలు

ఆత్మకూరు ప్రత్యేకత

ఘటనలు : 2017 ఏప్రిల్‌లో పురపాలక వైస్‌ఛైర్మన్‌గా తెదేపా కౌన్సిలర్ చంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు ఉమ్మడి పాలకవర్గంలో సీపీఎం మద్దతుదారు సందాని వైస్‌ఛైర్మన్‌గా ఉన్నారు. మొదట చేసుకొన్న ఒప్పందం మేరకు సందాని రాజీనామా చేయడంతో చంద్రారెడ్డిని వైస్‌ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమస్యలు : ఆత్మకూరు పురపాలకం 2017లో స్వాగతం పలికిన సమస్యలు వీడకుండానే 2018లో అడుగెట్టింది. రూ. 38 కోట్లతో నిర్మించే డ్రెయిన్ పనులు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఈ ఏడాది పనులు వేగవంతం అయినా ఇంకా పూర్తికాకుండానే నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టారు. ఈ సమస్య ప్రధానంగా వేధిస్తోంది. సోమశిల రోడ్డు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులు ఈ ఏడాది కూడా చేపట్టలేదు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల కావడమే కొంత ఊరట ఇచ్చే అంశం. పాలిటెక్నిక్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల, బాలుర కమ్యూనిటీ వసతిగృహాలకు ప్రహరీ సమస్య అలానే ఉంది. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.

క్రీడాకారులకు అభినందన

సంగం, న్యూస్‌టుడే : సంగంలోని జి.ప. ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయుడు మధుసూదన్ రావుకి ఘనంగా సన్మానం జరిగింది. వీరిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఆత్మకూరు జోనల్ గ్రిగ్ పోటీల్లో సంగం ఉన్నత పాఠశాలకు చెందిన సీనియర్ బాలికలు, సీనియర్ బాలుర జట్లు సాఫ్ట్‌బాల్‌లో విజయం సాధించాయి. సీనియర్ విభాగంలో షటిల్ పోటీల్లోను విజయం వరించింది. ఈ పాఠశాలకు చెందిన బాల మహేంద్ర అనే విద్యార్థి షాట్‌పుట్‌లో విజయం సాధించారు. పరుగు పందెం, ఇతర పోటీల్లోను రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. కబడ్డీ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ప్రధానోపాధ్యాయులు డి. మాల్యాద్రి అధ్యక్షతన క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్‌రావుని ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు. క్రీడాపోటీల్లో సంగం కీర్తిని జాతీయస్థాయికి తీసుకువెళతామని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు తెలిపారు.



సీనియర్ బాలికల జట్టు సభ్యులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు తదితరులు

విద్యుత్తు రీడింగ్ సేకరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగదారులు సకాలంలో బిల్లులను చెల్లించాలని ఏడీఈ పరంజ్యోతి అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాల్లో రూ. లక్షకుపైబడి బిల్లులు చెల్లించే కంకర క్రషర్లు, కోల్డ్ స్టోరేజీ, టోల్‌ప్లాజా, ఇంజినీరింగ్ కళాశాల తదితర ప్రాంతాల్లో రీడింగ్‌లను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. లక్షకుపైబడి బిల్లులు వచ్చేవి తన పరిధిలో రీడింగ్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. విద్యుత్తు బిల్లుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రాయితో దాడి చేశారని ఫిర్యాదు

సీతారామపురం, న్యూస్‌టుడే : చెక్‌డ్యాం పనులకు వినియోగించిన నగదు లావాదేవీల విషయమై ప్రశ్నించినందుకు తనపై సీతారామపురం రాజుగారివీధికి చెందిన కప్పా నరసింహారాజు అనే వ్యక్తి డిసెంబరు 25న సాయంత్రం రాయితో దాడిచేసి గాయపరిచారని అదేవీధికి చెందిన బడబాగ్ని నరసింహారాజు అనేవ్యక్తి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెక్‌డ్యాం పనులకు సంబంధించి రూ. 30వేలు లావాదేవీలకు లెక్కలు సరిగాలేకపోవడంతో తాను ప్రశ్నించగా కోపోద్రిక్తుడై తనపై రాయితో దాడిచేయడంతో కన్నుపై గాయమైందని బి. నరసింహరాజు ఫిర్యాదులో తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరాకేష్ తెలిపారు. బాధితుడిని ఉదయగిరి ప్రభుత్వాసుపత్రికి పంపించామన్నారు.

విద్యార్థులకు అభినందన

అన్నారెడ్డిపాళెం(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలం అన్నారెడ్డిపాళెంలోని జి.ప. ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడాపోటీలకు హాజరయిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఇటీవల జరిగిన జోనల్ గ్రిగ్ పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు సీనియర్ విభాగంలో కబడ్డీ జట్టులో ద్వితీయ స్థానం, లాంగ్‌జంప్‌లో ఎం. నరేష్ మూడో స్థానం, జూనియర్ విభాగంలో ఎం. దివ్య 400 మీటర్ల పరుగుపందెంలో రెండు, 200 మీటర్ల పరుగు పందెంలో మూడు స్థానాలు లభించాయి. వీరిని, వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు మస్తానమ్మను ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

అనంతసాగరంలో..

అనంతసాగరం(సోమశిల) : ఆత్మకూరులో జరిగిన గ్రిగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. సోమశిల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్, షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించారు. ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానం సంపాదించారు. సోమశిల గురుకులం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఖోఖోలో రేవూరు బాలికలు సత్తా చాటారు. అనంతసాగరంలోని శాంతినికేతన్ విద్యార్థులు వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచారు. వీరిని కరస్పాండెంట్ ప్రభాకర్‌రావు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

సర్పంచికి పరామర్శ

గాంధీజనసంఘం(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలం గాంధీజనసంఘం గ్రామసర్పంచి ఎం. సుజాతమ్మ ఇంటిలో జరిగిన చోరీ, తాగుబోతుల ఆగడాలు వంటి ఘటనలు తిరిగి జరగకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం అన్నారు. గాంధీజనసంఘం గ్రామసర్పంచి ఎం. సుజాతమ్మ ఇంటిలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఇంటిలోకి ప్రవేశించిన వ్యక్తులు అక్కడ మద్యం తాగి సీసా పగులకొట్టినట్లుగా ఉంది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆనం రామనారాయణరెడ్డి సుజాతమ్మ ఇంటికి వచ్చారు. సుజాతమ్మ, ఆమె భర్త కృష్ణమూర్తితో మాట్లాడారు. జరిగిన ఘటన గురించి వివరాలు తెలుసుకుని వారిని ఓదార్చారు. సంగం ఎస్సై వేణుతో ఈ విషయంపై విచారణ జరపాలని, తిరిగి జరగకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట ఏపీఐఐసీ ఛైర్మన్ పి. కృష్ణయ్య, తెదేపా నాయకులు టి. గిరినాయుడు, ఆనం ప్రసాద్‌రెడ్డి, ఎస్. శ్రీనివాసులు రెడ్డి, కె. రవీంద్రరెడ్డి తదితరులు హాజరయ్యారు.

బియ్యం మరింత నాణ్యతగా ఉండాలి

పందిపాడు(అనుమసముద్రంపేట), న్యూస్‌టుడే : ఎ.ఎస్. పేట మండలం పందిపాడు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీఈపీ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో జ్యోతి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను, కూరలను పరిశీలించారు. వంట ఏజెన్సీ మహిళతో మాట్లాడారు. బియ్యం మరింత నాణ్యతగా ఉండాలని అన్నారు. బియ్యం వండగానే ముద్దగా మారుతుందని, నాణ్యత ఉండేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఎంఈవో తెలిపారు. అలాగే భోజనంలో కోడిగుడ్డు రోజూ అందుతుందా అని విద్యార్థులను అడిగారు. వారానికి మూడురోజులు గుడ్లు వండుతున్నారని తెలిపారు.



పాఠశాలలో భోజనం తనిఖీ చేస్తున్న ఎంఈవో

అంగన్‌వాడీ కేంద్రానికి వంటపాత్రల పంపిణీ


అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే : ఎ.ఎస్. పేట మండలం పందిపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి మంగళవారం వంటపాత్రలు, గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పందిపాడు సర్పంచి ఎ. సుబ్బారెడ్డి పంచాయతీ నిధుల నుంచి ఈ వంట సామగ్రి వస్తువులను కొనుగోలు చేసి తెచ్చారు. అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త నారాయణమ్మకు వంట సామగ్రిని సర్పంచి సుబ్బారెడ్డి అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, తహశీల్దారు నాగరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు ఎ. కృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు.



అంగన్‌వాడీ కేంద్రానికి గ్యాస్, వంటపాత్రలు అందజేస్తున్న సర్పంచి సుబ్బారెడ్డి

చిరమన శివాలయంలో శివముక్కోటి ప్రత్యేక పూజలు

చిరమన(అనుమసముద్రంపేట), న్యూస్‌టుడే : ఎ.ఎస్. పేట మండలం చిరమనలోని శ్రీచంద్రమౌళేశ్వర ఆలయంలో మంగళవారం శివముక్కోటి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నాభిషేకం, పల్లకీ సేవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ పండితులు ఎం. రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి అన్నాభిషేకం, పల్లకీసేవ నిర్వహించారు. శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం కావడంతో ఈ రోజు శివముక్కోటి పర్వదినాన్ని నిర్వహిస్తారని ఆలయ అర్చకులు సురేష్ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో నెల్లూరు సింహపురి హాస్పిటల్ ఛైర్మన్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి దంపతులు, రాజవోలు సొసైటీ అధ్యక్షులు కె. నరసింహారెడ్డి దంపతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



శివాలయంలో అన్నాభిషేకం, పూజలు చేస్తున్న పురోహితులు

గూడూరు

ఆక్రమణలో ఎస్టీ శ్మశాన వాటిక

తిమ్మానాయుడుపాల్లెం(కోట), న్యూస్‌టుడే : కోట మండలం తిమ్మానాయుడుపాలెం లోని ఎస్టీ శ్మశానవాటిక ఆక్రమణకు గురైంది. దారిని కూడా ఆక్రమించారు. ఈక్రమంలోనే శవాలను తీసుకువెళ్లి అంత్యక్రియలు చేసేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పాటి వర్షం వచ్చిన సర్కస్ విన్యాసాలు చేయాల్సి వస్తోంది. పలు పర్యాయాలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణాలు తొలగించి దారి చూపాలని కోరుతున్నారు.



గూడూరు గ్రామీణం : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు ప్రస్తుతం తెదేపా ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు దరిచేర్చుతూ ఉందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు పట్టణం పురపాలక సంఘం పరిధిలోని 1, 2, 3, 4 వార్డుల్లో మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోనక దేవసేన, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో తొలుత జన్మభూమి మావూరు ప్రతిజ్ఞను అందరూ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ముందుకు ప్రభుత్వం వచ్చి సమస్యలను పరిష్కరించేందుకు తెదేపా ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు ఐదో సంవత్సరం జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్టీలతో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి రేషన్‌కార్డు, పింఛన్, ఇళ్లు మంజూరు చేసేలా, ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే వైద్యం బిల్లు పెట్టితే సీఎం సహాయనిధి నుంచి నగదును మంజూరుకు మీలో ఒకడిగా ఉంటానని చెప్పారు. పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ పొనక దేవసేన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ప్రసుత్త ప్రభుత్వంలో అనేక కోట్ల రూపాయలను వెచ్చించి సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతులను కల్పించామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద రూ. 5 కోట్లు ఉన్నాయని వాటిని వచ్చే నెలలోగా పూర్తి చేస్తే మరిన్ని నిధులు వస్తాయని ఇవన్నీ ప్రజలకోసమే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీడీపీవో ఉమామహేశ్వరీ, ఎస్ఐ నరేష్, కౌన్సిలర్లు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, విజయమ్మ, రమీజా, నూర్జహాన్, గిరిబాబు, రమేష్, చంద్రయ్య, షంషీర్, వివిధ శాఖల అధికారలు, తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నెర్నూరు, మంగళపూరు, మిట్టాత్మకూరు(గూడూరుగ్రామీణం) : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులే గ్రామాలకు రావడం మంచి పరిణామని గూడూరు ఏఎంసీ ఛైర్మన్ బొల్లినేని కోటీశ్వరావు తెలిపారు. గూడూరు మండలం మిట్టాత్మకూరు గ్రామంలో జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి ఎంపీడీవో కరీముల్లా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్ కోటీశ్వరావు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా తెదేపా ప్రభుత్వం మాత్రమే ప్రజా సంక్షేమం కోసం పాటు పడి అన్ని వర్గాల ప్రజలకు పథకాలను దరి చేర్చుతుందని స్పష్టం చేశారు. ప్రతిపల్లెలో రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు, రుణాలు, దీపం పథకం అందించి ప్రజల అభివృద్ధే అజెండాగా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా గూడూరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లురాజు, జడ్పీటీసీ సభ్యురాలు పద్మ, మండల ఉపాధ్యక్షురాలు మట్టం శ్రావణి, సర్పంచి శ్రీదేవమ్మ, ఎంపీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గూడూరు మండలంలోని నెర్నూరు గ్రామంలో డిప్యూటీ తహశీల్దార్ శైలకుమారి ఆధ్వర్యంలో, మంగళపూరు గ్రామంలో ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శశిఇంద్రాణి ఆధ్వర్యంలో జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో అర్జీలను సమర్పించారు.



చిల్లకూరు : మాట్లాడుతున్న ఎంపీపీ రమాదేవి

తూర్పుకనుపూరు,చింతవరం, వేళ్లపాలెం(చిల్లకూరు) : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే సీఎం చంద్రబాబునాయుడు 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ వీరబోయిన రమాదేవి అన్నారు. చిల్లకూరు మండలంలోని తూర్పుకనుపూరులో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అధికారులను గ్రామాలకు పంపి క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, తదనుగుణం చర్యలు చేపట్టేందుకు జన్మభూమి ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు ఐటీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొన్నారని గుర్తుచేశారు. మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, తెదేపా చిల్లకూరు మండల అధ్యక్షుడు పి.జానకిరామిరెడ్డి, నాయకులు సిహెచ్.పట్టాభిరెడ్డి, పి.రామచంద్రయ్య, యనమల ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రబీమా పత్రాలు, డ్వాక్రా రుణ మాఫీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.విజయేంద్రకుమార్, ఎంఈవో జీసీ మధుసూదన్‌రావు, ఉపాధి పథకం ఏపీవో గిరిబాబు, స్థానిక సర్పంచి సింహాద్రి సత్యనారాయణశెట్టి, వరగలి సర్పంచి మూగ శంకరయ్య, తెదేపా చిల్లకూరు మండల కార్యదర్శి ఎస్. సురేష్‌నాయుడు, ఉడతావారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు అన్నం మునిశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చింతవరంలో ఉప తహశీల్దార్ సుభాషిణి, వేళ్లపాలెంలో వ్యవసాయ శాఖాధికారి ఇ.వెంకటరమణ ఆధ్యర్యాన గ్రామసభలను నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వేళ్లపాలెంలో స్థానిక సర్పంచి రావుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యాన గర్భిణులకు సామూహిక సీమంతాలను చేశారు. ఎంపీపీ రమాదేవి చేతుల మీదుగా తూర్పుకనుపూరులో గర్భిణులకు పోషకాహారం, పసుపు కుంకుమ అందజేశారు. చింతవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి మమతాకుమారి వైద్య పరీక్షలు నిర్వహించి గర్భందాల్చిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ˊఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సునంద, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గూడూరు గ్రామీణం :మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజల నుంచి అర్జీల స్వీకరణ





కోట : ఊనుగుంటపాళెం సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి.. కేశవరంలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న తహశీల్దారు

ఊనుగుంటపాళెం, కేశవరం(కోట) : జన్మభూమి - మా ఊరు గ్రామ సభల ద్వారా ప్రజలు సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని జన్మభూమి కోట మండల ప్రత్యేకాధికారి రమణ పేర్కొన్నారు. కోట మండలం లోని కేశవరం, ఊనుగుంటపాళెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఊనుగుంటపాళెంలో ఎంపీడీవో బ్రహ్మయ్య ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సభలో ప్రత్యేకాధికారి రమణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మన ఊరు వేదికగా నిలుస్తోందన్నారు. అనంతరం ప్రజలు వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కేశవరంలో తహశీల్దారు రాజ్యలక్ష్మి చేతుల మీదుగా కొత్త రేషనుకార్డులు 8 మందికి అందజేశారు. వారికి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కేశవరం, ఊనుగుంటపాళెం ప్రాదేశిక సభ్యుడు సుగుణమ్మ, పెంచలమ్మ, ఊనుగుంటపాళెం సర్పంచి శైలజరెడ్డి, కేశవరం ఉప సర్పంచి శ్రీనివాసులు, మహిళా శిశు సంక్షేమాధికారిణి హేనాసూజాన్, మండల విద్యాశాఖాధికారి సునీల్‌కుమార్, ఐకేపీ ఏపీఎం అనీల, ఉపాధి హామీ ఏపీవో పెంచలమ్మ, వ్యవసాయాధికారిణి నిర్మల, పంచాయతీ రాజ్ ఏఈ రామయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ షబీర్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చెరువులోకి రొయ్యల వ్యర్థాలు వదులుతున్నారంటూ ఆందోళన

వాలమేడు(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలం వాలమేడు గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో గ్రామంలో ఉన్న చెరువులోకి కొందరు ఆక్వా రైతులు రొయ్యల వ్యర్థాలను ఏకంగా చెరువులోకి వదిలేస్తున్నారంటూ అధికారులు ఎదుట సన్నచిన్న కారు రైతులు కొందరు ఆందోళన చేశారు. పలుసార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనంలేక తమ పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో ప్రమీలారాణి అక్కడే ఉన్న మండల వ్యవసాయ అధికారిణి వియభారతితో చర్చించి ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని సూచించారు. కొందరు పేదలు తమకు భూపంపిణీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ బాలలకు బాలామృతంను పంపిణీ చేశారు. ఫించనుల, రేషన్‌కార్డులు పంపిణీ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాబు, ఉప సర్పంచి కాటయ్య, మాజీ సర్పంచి పేట శ్రీహరి, ర.భ జేఈ జగదీష్‌రెడ్డి, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమంలో కొందరు గిరిజనులు నివేశన స్థలాలు కావాలంటూ అర్జీలు ఇస్తున్న నిరాకరించడంతో వారు ఆవేదన చెందారు.



వాకాడు : వాలమేడులో ఫిర్యాదు చేస్తున్న ఆయకట్టు రైతులు

గ్రామ సభల్లో సమస్యల వెల్లువ

బురదగాలికొత్తపాళెం(చిట్టమూరు) : చిట్టమూరు మండలంలో జరిగిన అయిదో విడత జన్మభూమి గ్రామ సభల్లో ప్రజలకు ఒరిగిందేమీలేదని సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదుల్లో ఒక్కదానికి కూడా పరిష్కారం చూపలేదని ప్రజలు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని ఆరోపించారు. మంగళవారం బురదగాలికొత్తపాళెం, ఎల్లూరు, మల్లాం ఆయా సర్పంచులు సౌజన్య, రత్నమ్మ, సునీల్‌రెడ్డిల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. బురదగాలికొత్తపాళెం గ్రామంలో గతంలో జరిగిన గ్రామ సభల్లో ఆర్టీసీ బస్సులు రావడం లేదని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని వృద్ధాప్య పింఛన్లు అందరికి ఇవ్వడంలేదని కొందరికీ మాత్రమే ఇస్తున్నారని అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఎల్లూరు గ్రామంలో పక్కాగృహాలు అందరికి ఇవ్వడంలేదని పార్టీ వారికే ఇస్తున్నారని ఆధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అదే తరహాలో రేషన్‌కార్డులు, మంజూరులో కూడా వివక్షత చూపుతున్నారని ఫిర్యాదు చేశారు. మల్లాం గ్రామ సభలో రైతులు సాగునీరు అందించకుండా చేస్తున్నారని దాంతో వేలాది ఎకరాలు పంటలు నష్టపోతున్నారని రైతులను ఆదుకోలేని ప్రభుత్వం ఎందుకని అధికారులను ప్రశ్నించారు. దాంతో ప్రతిగ్రామంలో సమస్యలపై నిలదీసే వారు ఎక్కువయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, ఎంపీటీసీ సభ్యులు బుజ్జమ్మ, అశోక్, చెంగయ్య ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ చంద్రశేఖర్, ఈవోపీఆర్‌డీ వీరబ్రహ్మాం. అన్ని శాఖల అధికారులు, గ్రామ సభల్లో పాల్గొన్నారు.



చిట్టమూరు : సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎంపీపీ మంజుల



కోట

అరుణ : 2 కంట్రీస్

రామ్‌రాజ్ : స్పైడర్

ఆర్ఆర్‌టి : ఎంసీఏ

గూడూరు

సెల్‌టవరు నిర్మాణాన్ని అడ్డుకుంటాం

కోట, న్యూస్‌టుడే : కోటలోని పాల్లెపు వారి వీధిలో ప్రైవేటు సంస్థ సెల్‌టవరు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుందని. దీని వలన స్థానికులు ఇబ్బందులు పడే ఆవకాశముందని పేర్కొన్నారు. స్థానికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సెల్‌టవరు నిర్మాణం చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నతాధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తున్నట్లుగా తెలిపారు. అధికారులు కూడా స్పందించి న్యాయం చేయకపోతే టవరు నిర్మాణాన్ని అడ్డుకుంటామన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా వైద్యాధికారి తనిఖీ

నిడిగుర్తి, చినతోట(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలంలోని తీర గ్రామాలైన నిడిగుర్తి, చినతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వరసుందరం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చినతోట వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంపై ఆయన విచారించారు. తీరం వాసులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. చంద్రన్న సంచార చికిత్స వాహనాన్ని పరిశీలించారు.

ఔరా.. రూ.70 లక్షల రోడ్డు మటాష్!

రోడ్డుపైనే పారుతున్న రొయ్యల వ్యర్థాల నీరు



రోడ్డుపై రొయ్యలగుంతల వ్యర్థాలతో దెబ్బతిన్న ర.భ రోడ్డు

న్యూస్‌టుడే, అందలమాల, పామంజి, కొండూరు(వాకాడు)

వాకాడు మండలంలోని తీర గ్రామాలైన అందలమాల, పామంజి, కొండూరు గ్రామాలకు వెళ్లే ర.భ రోడ్డుకు పక్కనే వందల ఎకరాల రొయ్యలగుంతలు ఉండడంతో వాటికి సంబంధించిన రైతులు గుంతలకు ప్రత్యేకంగా మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోక నిర్లక్ష్యంగా ర.భ రోడ్డుపైనే రొయ్యల వ్యర్థాల నీటిని వదలడంతో 2 కిలోమీటర్లు మేర రోడ్డు పూర్తిగా దెబ్బతినింది. దెబ్బతిన్న రోడ్డు విలువ రూ.70 లక్షలు ఉంటుందని ర.భ ఇంజినీర్లు అంటున్నారు. మండలంలోని వాలమేడు గ్రామం నుంచి అందలమాల, కొండూరు మీదుగా వావిళ్లపాలెం వెళ్లే రోడ్డు మార్గంలో 2 కిలోమీటర్లు మేర వేసిన తారురోడ్డుపై రొయ్యల వ్యర్థాల నీరు పారుతూ పెద్ద గుంతలు ఏర్పాడ్డాయి. కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలు సార్లు ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులకు విన్నవించినా పట్టించుకోక పోగా ప్రజా ధనం ఇలా లక్షలు రూపాయలు దుర్వినియోగం కావడంపైనా శ్రద్ధ పెట్టక పోవడం బాధాకరమని వాలమేడు, అందలమాల, కొండూరు, పామంజి ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ర.భ జేఈ జగదీష్‌రెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా అందలమాల వద్ద నలుగురు ఆక్వా రైతుల కారణంగా ఈ పరిస్థితి వచ్చిందని వారికి చెప్పామని అయినా వినడం లేదని వారిపై కేసులు పెడుతామన్నారు.



తారు రోడ్డు గుంతలు పడిన దృశ్యం

సమైక్యత కోసం సైకిల్ ర్యాలీ



సైకిల్ ర్యాలీని స్వాగతం పలికిన ఏబీవీపీ నాయకులు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : నేటి తరం యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమైక్యత కోసం పాటు పడితేనే సమాజం మంచి మార్గంలో వెళ్తుతుందని సైకిల్ ర్యాలీ చేస్తున్న ప్రణీత్ తెలిపారు. హైదరాబాదుకు చెందిన ప్రణీత్ అనే యువకుడు హైదరాబాదు నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో మంగళవారం గూడూరు పట్టణానికి వచ్చిన ఆయనకు గూడూరు ఏబీవీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రెండో పట్టణం మాళవ్యానగర్‌లోని స్వర్ణాంధ్ర భారతి కళాశాలలో ఆయను సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా సైకిలిస్టు ప్రణీత్ మాట్లాడుతూ అందరూ స్వామి వివేకానంద అశయాలతో, యువతలో చైతన్యం నింపేదిశగా ర్యాలీని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మనోజ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ట్రాలీ బోల్తా : ఒకరికి గాయాలు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గూడూరు పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వద్ద మంగళవారం తెల్లవారుజామున ఓ ట్రాలీ బొల్తాకొట్టిన ఘటనలో ఒకరు గాయపడ్డారు. గ్రామీణ ఎస్ఐ బాబీ తెలిపిన వివరాలు మేరకు బెంగళూరు నుంచి కోల్‌కతాకు భారీ ట్రాలీ పొక్లయిన్‌లతో నెల్లూరు వైపు వెళుతోంది. ఈక్రమంలో గూడూరు సమీపంలోకి వచ్చేసరికి భారీ ట్రాలీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో క్లీనర్ షంషాద్ గాయపడ్డారు. డ్రైవర్ సజ్మాహాసన్ మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. గాయపడిన క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ప్రమాదంలో భారీ ట్రాలీలో ఉన్న పొక్లయిన్‌లు కూడా ధ్వంసమయ్యాయి. ఆ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాబీ తెలిపారు.

పాఠశాల వేళల్లో సమావేశాలు పెట్టొద్దు

వాకాడు, న్యూస్‌టుడే : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం వాకాడు మండలంలో వేర్వేరు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే ఒక సంఘం ఉపాధ్యాయులు మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం ఏర్పాటు చేశారని, తమకు కూడా అదే సమయంలో కావాలని మంగళవారం ఎంఈవో బాబును ఒక సంఘం ఉపాధ్యాయులు కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ ఉపాధ్యాయులు ఎలాంటి సెలవులు పెట్టకుండా సమావేశాలను పాఠశాల వేళల్లో నిర్వహిస్తే శాఖపరంగా చర్యలు తీసుకొంటామని, పాఠశాల వేళల తర్వాతనే సమావేశాలు పెట్టుకోవాలని ఆయన సూచించారు.

ట్యాంక్ నుంచి కలుషిత నీరు సరఫరా

రావిగుంటపాలెం(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలం రావిగుంటపాలెం గ్రామంలో పంబలి నుంచి నీరు వచ్చే పాత మంచినీటి ట్యాంకులో గత కొద్ది రోజులుగా కలుషిత నీరు కొళాయిలకు విడుదల అవుతున్నాయంటూ అక్కడి గ్రామస్థులు మంగళవారం 'న్యూస్‌టుడే'కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ట్యాంక్ పైకి ఎక్కే నిచ్చెన ఇటీవల విరిగిపోవడంతో ట్యాంక్‌ను శుభ్రపర్చడం లేదని అలాగే పాచిపట్టిన నీటిని విడుదల చేయడంతో తమకు ఆందోళనగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోవాలని కోరారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' ఎంపీడీవో ప్రమీలారాణి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆర్‌డబ్ల్యూఎస్ జేఈని పంపించి చర్యలు తీసుకొంటామన్నారు.

గంగనీటిని విడుదల చేయకపోతే ఆందోళన చేస్తాం

కోట, న్యూస్‌టుడే : తెలుగుగంగ నీటిని మళ్లీ నిలిపివేశారని, ఈక్రమంలోనే సాగునీరు వెంటనే విడుదల చేయకపోతే ఆందోళన చేస్తామని డీసీసీ ఉపాధ్యక్షుడు మధుసూదనరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధురెడ్డి, కాంగ్రెస్ కోట మండల అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోటలో మంగళవారం వారు మాట్లాడుతూ కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో 25 వేల ఎకరాల్లో రబీ సాగు చేస్తున్నారన్నారు. తీవ్ర వర్షాభావంతో చెరువులు, నదుల్లో సాగునీరు లేదన్నారు. గంగనీటిని విడుదల చేశామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చెప్తున్నారన్నారు.

బావిలో పడి వ్యక్తి అనుమానాస్పదమృతి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గూడూరు రైల్వే జంక్షన్ ప్రధాన ముఖద్వారం పక్కనే ఉన్న బావిలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గూడూరు ఒకటో పట్టణ ఇన్‌ఛార్జి ఎస్ఐ నరేష్, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు కడప జల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన వెంకటరమణయ్య, అలియాస్ వెంకటపతి (36) అనే వ్యక్తి గత 20 ఏళ్లగా స్థానికంగా ఉన్న రైల్వే ఫ్లాట్‌ఫాంపై పేపర్లు అమ్ముతూ, ఇతర పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొద్ది రోజుల క్రితం ఇంటి వెళ్లి తిరిగి గూడూరుకు చేరుకున్నాడు. డిసెంబరు 31వ తేదీ స్నేహితులతో కలిసి ఉన్నాడు. అయితే ఏం జరిగిందో ఏమోగాని రైల్వేస్టేషన్ ముఖద్వారం పక్కనే ఉన్న బావిలో శవమై కనిపించాడు. విద్యుత్తు మోటార్ ఉన్న వైరుతో రెండు రోజుల క్రితం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా సంఘటనా స్థలాన్ని బట్టి తెలుస్తోంది. హత్యా, లేక ఆత్మహత్యా అన్నది అనుమానంగా పలువురు వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్‌కు నీరు సరఫరా చేసే బావిలో వ్యక్తి మృతిచెందడంతో అదే నీరును రైల్వేస్టేషన్‌కు సరఫరా చేస్తున్నారా అన్ని ప్రయాణికులు ఆందోళన చెందారు. ఆమేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్న స్నేహితులు, యాచకులు, పలువురు మృతిచెందిన వ్యక్తి వివరాలు తెల్పడంతో సమాచారాన్ని బంధువులకు సమాచారం ఇచ్చారు.



మృతి చెందిన వెంకటపతి

పోలీసుస్టేషను ఎదుట ఆందోళన

అల్లంపాడు(కోట), న్యూస్‌టుడే : కోట పోలీసుస్టేషను వద్ద మంగళవారం అల్లంపాడుకు చెందిన కొందరు గ్రామస్థులు న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అల్లంపాడు గ్రామంలో తమ అభిమాన నాయకులైన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మేరిగ. మురళి, వినోద్‌రెడ్డి, దశరథరామిరెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు కడుతుంటే శ్యాంప్రసాద్‌రెడ్డి మద్దతు అనుచరులు దాడులు చేస్తున్నారన్నారు. ఫ్లెక్సీలను సైతం నాశనం చేస్తున్నారని వాపోయారు. అదే విధంగా క్రిస్మస్ పండుగకు కట్టిన ఫ్లెక్సీలను కూడా చించేశారని వాపోయారు. ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే న్యాయం కోసం ఆందోళన చేశామన్నారు. ఇప్పటికైన పోలీసులు స్పందించి గ్రామంలో తమపై దాడులను అరికట్టాలని కోరారు. ఈ విషయమై సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ సమగ్రంగా విచారించి న్యాయం చేస్తామన్నారు. గ్రామంలో శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు.



ఆందోళన చేస్తున్న అల్లంపాడు గ్రామస్థులు

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై పూజలు



పూజలందుకుంటున్న చెన్నకేశస్వామి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గూడూరు పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసం పురస్కరించుకుని మహిళలు ప్రత్యేక పూజలను వేడుకగా నిర్వహించారు. శ్రీప్రసన్న గోష్ఠి భక్త బృందం తిరుప్పావై పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పట్టణంలోని కోదండరామాంజనేయస్వామి దేవాలయంలో కూడా ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ఇతర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలను చేశారు.

కోట : కోటలోని విషభయహర బాలసుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వైభవంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మూలవిరాట్‌కు క్షీరాభిషేకాలు చేశారు. విశేష అలంకరణలు చేశారు. అర్చకుల వేద మంత్రాలతో సహస్ర నామపూజలు చేశారు. ఉభయకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచి పెట్టారు. కోటసర్పంచి రాఘవయ్య, ఉభయకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మల్లాం(చిట్టమూరు) : చిట్టమూరు మండలంలోని మల్లాం ఆలయంలో మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు వైభవంగా జరిపారు. దోష నివారణ పూజలు అర్చనలు నిర్వహించారు.

క్రీడాకారులకు ప్రశంసలు



పాలిచర్లవారిపాలెంలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చింతవరం(చిల్లకూరు), న్యూస్‌టుడే : ఇటీవల తిక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 96వ గ్రిగ్ మెమోరియల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన చింతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీవీ సుబ్బారావు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ఈ దఫా తమ పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు బహుమతులను సొంతం చేసుకొన్నారని వివరించారు. పీడీ రమేష్ క్రీడల్లో విద్యార్థులకు మంచి తర్ఫీదునివ్వడంతో ఇది సాధ్యమైందని కితాబిచ్చారు. క్రీడాకారులు బాగా రాణించి పాఠశాలకు పేరుప్రతిష్ఠలను తీసుకొచ్చారని అభినందించారు. పరుగు పందెంలో వందన, రేవతి, జావలిన్‌త్రోలో పావని, లాంగ్‌జంప్, హైజంప్‌లో భవాని, జూనియర్స్‌లో పరుగుపందెంలో సునీలా, లోకేష్, షాట్‌పుట్‌లో కల్యాణరాజు బహుమతులను అందుకొన్నారని చెప్పారు. అలాగే బాలుర, బాలికల విభాగాల్లో షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ విజేతలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పెంచలయ్య, రమణయ్య, మురళీమోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలిచర్లవారిపాలెంలో..

పాలిచర్లవారిపాలెం(చిల్లకూరు) : మండలంలోని పాలిచర్లవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రిగ్ పోటీల్లో వాలీబాల్ సీనియర్ విభాగంలో విజేతలుగా నిలిచారని ప్రధానోపాధ్యాయుడు ఎ.సురేంద్రమోహన్‌రావు పేర్కొన్నారు. విద్యార్థులను మంగళవారం అభినందించారు. బహుమతుల సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు షేక్.జమీలాను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు డిమాండ్

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నెల్లూరుకు రూ.45 కోట్లతో మంజూరైన ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రిని విశాఖ జిల్లాకు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ గ్రామీణ కమిటీ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నెల్లూరుకు మంజూరైన ఈ కేంద్రాన్ని ఇక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్యం అధ్వానం.. వ్యాధుల బారిన జనం

విడవలూరు,న్యూస్‌టుడే: మండలంలోని వివిధ పంచాయతీల్లో చెత్త పేరుకుపోతోంది. దీంతో పారిశుద్ధ్యం లోపించడంతో దోమలు ఉద్ధృతమవుతున్నాయి. వీటి దాడితో ప్రజలు ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నారు. దోమలపై దండయాత్ర చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దోమల నిర్మూలను అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కనీసం మురుగుకాలువల్లో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీలకు నిధులున్నా దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వాపోతున్నారు. మండలంలో 14 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. మొత్తం పంచాయతీలకు కలిపి రూ.96,20,992 నిధులు ప్రభుత్వం



గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త



విడవలూరులో కాలువల్లో కదలని మురుగునీరు

విడుదల చేసింది. కానీ పారిశుద్ధ్యానికి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టడం లేదని విమర్శలు వినవస్తున్నాయి.

పంచాయతీలవారీగా వచ్చిన నిధులు

అలగానిపాడుకు రూ.3,85,971, అన్నారెడ్డిపాలేనికి రూ.4,78,378, చౌకచర్లకు రూ.5,66,222, దంపూరుకు రూ.4,78,830 దండిగుంటకు రూ.1,77,690, గాదెలదిన్నెకు రూ.2,87,865, ముదివర్తికి రూ.8,73,390, పార్లపల్లికి రూ.5,41,261, రామచంద్రాపురానికి రూ.8,89,281, రామతీర్థానికి రూ.8,44,482, ఊటుకూరుకు రూ.16,44,288, వరిణికి రూ.3,41,679, వావిళ్ళకు రూ.4,66,281, విడవలూరుకు రూ.16,45,374 చొప్పున వచ్చాయి. గ్రామాల్లో వివిధ పనులు చేపట్టాలి. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యానికి ఖర్చుచేయాలి.

దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం

నాగరాజు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో

దోమల నివారణకు ప్రత్యేక నిధులుండవు. 14వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకోవాలి. ఫాగింగ్ మిషన్లు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగుచేయించి ఫాగింగ్ చేయిస్తాం.

సాంకేతిక విప్లవంతో పారదర్శక పాలన

కొడవలూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వ రంగాల్లో సాంకేతికత జోడించి పారదర్శక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కొడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను చంద్రన్న బీమా ఆదుకుంటుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కుటుంబానికి రూ.2.5 లక్షలతో ఆరోగ్య భద్రత కల్పించామన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులకు పండగల సమయంలో వివిధ సరకులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం త్వరలోనే రూ.149 లకే పల్లెలకు ఇంటర్నెట్ కనెక్షన్ అందిస్తుందన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు ఎంపీడీవో వసుంధర సీమంతాలను నిర్వహించగా ఎమ్మెల్యే ఆశీర్వదించారు. చిన్నారులకు అమృత హస్తం ప్యాకెట్లు, ఉపకార వేతనాల చెక్కును ఐకేపీ కార్యదర్శికి అందించారు. కార్యక్ర



ఇందుకూరుపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వేదికపై రామ్‌శంకర్‌నాయక్ తదితరులు

మంలో సర్పంచి వెంకటాద్రి, జడ్పీటీసీ సభ్యులు ఇరువూరు శ్రీధర్‌రెడ్డి, తహశీల్దారు షేక్ బషీర్, తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కార్యదర్శి పాటూరు రమేష్, పీఆర్ ఏఈ ప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాశిన ప్రసాద్, తెలుగు యువత మండలాధ్యక్షులు గరికపాటి రాజేంద్ర, మండల కార్యదర్శి షేక్ ఫయాజ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తువ్వర ప్రవీణ్‌కుమార్, కోవూరు వెంకీ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మిక్కిలింపేట గ్రామంలో తహశీల్దారు షేక్ బషీర్, గుండాలమ్మపాలెంలో డీటీ ఇంతియాజ్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు.

విడవలూరు: పేద ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విడవలూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వారి సంక్షేమం కోసం రూ.వేల కోట్లు నిధులు ఖర్చుచేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, రైతు రుణమాఫీ పత్రాలు, సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. డీఆర్డీఏ పీడీ లావణ్యవేణితో కలిసి గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆయుర్వేద, హోమియో, వైద్యశాఖ వైద్య శిబిరాలు ఏర్పాటుచేశాయి. కార్యక్రమంలో తహశీల్దారు బాలమురళి, ఎంపీడీవో నాగరాజు, ఏఎంసీ ఛైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఈస్ట్రన్‌ఛానల్ డీసీ ఛైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు సత్యంరెడ్డి, ఎంపీపీ అలివేలమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట : ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మావూరు కార్యక్రమ లక్ష్యమని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మంగళవారం ఇందుకూరుపేట పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి- మావూరు కార్యక్రమం సర్పంచి పెండెం రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న మంచి మనసున్న వారు తమ సొంత గ్రామాలను అభివృద్ధి చేయటానికి జన్మభూమిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఆక్వా రంగమే ప్రధాన ఆదాయవనరన్నారు. ప్రభుత్వం దీన్ని ప్రోత్సహిస్తుందన్నారు. వ్యవసాయం, ఆక్వా అన్ని రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రావిళ్ల వీరేంద్రనాయుడు, ప్రధాన కార్యదర్శి బొద్దుకూరు సుధాకర్, ఎంపీటీసీ సభ్యులు రాంప్రసాద్, నాయకులు సురేష్‌నాయుడు, రమేష్‌నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు అబ్బిరెడ్డి, తహశీల్దారు మధుసూదన్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీడీవో కిరణ్‌కుమార్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

వారధిగా సాధికార మిత్రలు

మోడేగుంట(కోవూరు(గ్రామీణం) : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సాధికారమిత్రలు పనిచేయనున్నారని జడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. మండలంలోని మోడేగుంటలో జన్మభూమి-మావూరు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, కుటుంబ వికాసం కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి రూ.10 వేలు అందేలా చేయాలన్నదే సీఎం ముఖ్య ఆశయమన్నారు. 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించారన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు శీలం రామలింగేశ్వరరావు, ఎంపీడీవో జాలిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, ఎంఈవో జగన్నాథశర్మ, ఎంపీఎం అక్కిశెట్టి సుజాత, వైద్యులు హరిత, ఏఈలు రవికుమార్, గౌస్‌బాషా, నాయకులు వెంకటేశ్వర్లునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని రేబాలలో మంగళవారం జన్మభూమి మావూరు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, రుణాలు, ఇళ్లు కావాలని 59 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దారు రవీంద్రబాబు, గ్రామ సర్పంచి మల్లిక మస్తానయ్య, ఉపసర్పంచి



విడవలూరులో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

రియాజ్, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు శివరామకృష్ణారెడ్డి, నాయకులు తూపిలి వెంకటరమణారెడ్డి, ఫయాజ్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మినగల్లుకు ఎమ్మెల్యే రాక

మినగల్లు(బుచ్చిరెడ్డిపాలెం) : మండలంలోని మినగల్లు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే జన్మభూమి మావూరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు బత్తల హరికృష్ణ మంగళవారం తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఊటుకూరు(విడవలూరు) : మండలంలోని ఊటుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారని తెదేపా మండలాధ్యక్షుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు,ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పున్నూరు, జగదేవిపేటలో..

ఇందుకూరుపేట : మండలంలోని జగదేవిపేట, పున్నూరులో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. జగదేవిపేటలో తహశీల్దారు, పున్నూరులో తన ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

తెరపై ఈనాడు



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్ట్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1 -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

కోవూరు

మైథిలి- ఒక్కక్షణం

శ్రీనివాస- ఎంసీఏ

బుచ్చిరెడ్డిపాలెం

రాజ్‌కిషోర్.. ఎంసీఏ

జమీలామహల్.. ఒక్కక్షణం

నాజ్.. 2కంట్రీస్

విడవలూరు హైస్కూల్‌లో ఆటల పోటీలు

విడవలూరు,న్యూస్‌టుడే: మండల కేంద్రమైన విడవలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఎంఈవో శైలజ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆటల పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనవచ్చన్నారు. గెలుపొందిన వారికి జన్మభూమి ముగింపురోజు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అలివేలమ్మ, ఉప ఎంపీపీ సుజాతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుప్రజ, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పీఈటీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను తిలకిస్తున్న ఎంఈవో, ఎంపీపీ తదితరులు

వైభవంగా శివముక్కోటి

కోవూరు, న్యూస్‌టుడే: శివముక్కోటి సందర్భంగా కోవూరులోని శ్రీ కామాక్షి సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రధాన పూజారి విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారదర్శనం ద్వారా భక్తులు స్వామిని దర్శనం చేసుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.



కోవూరు

లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

రేగడిచెలిక(కొడవలూరు), న్యూస్‌టుడే: మదనపల్లి నుంచి విజయవాడకు వెళుతున్న ట్రావెల్స్ బస్సు ముందు వెళుతున్న లారీని ఢీకొట్టింది. దీంతో బస్సులోని డ్రైవర్లు ఇద్దరికి గాయాలైన సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు.

క్రీడల్లో చిరుతలు.. పల్లెటూరి పిల్లలు

వారంతా పల్లెటూరి పిల్లలు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. ఎలాంటి క్రీడా శిక్షణ తీసుకోలేదు. నైపుణ్యాలు తెలియవు. అయినా ఆటలపై ఉన్న మమకారంతో ఏకలవ్యుడ్ని ఆదర్శంగా తీసుకున్నారు. ఒక వైపు చదువులో ప్రతిభ చాటుతూనే మరో వైపు తమకిష్టమైన ఆటల్లో సాధన చేస్తున్నారు. నైపుణ్యాలు సాధించారు. పోటీలకు వెళ్లి పతకాలు సాధిస్తున్నారు. తల్లిదండ్రులు, పాఠశాలకు గుర్తింపు తెస్తున్నారు. వారే మండలంలోని యల్లాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు.


కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు


ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కప్పుతో క్రీడాకారులు

యల్లాయపాలెం (కొడవలూరు), న్యూస్‌టుడే

కోవూరు నియోజవర్గంలోని ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో యల్లాయపాలెం బాలురు ఛాంపియన్‌షిప్, బాలికల ఛాపియన్‌షిప్‌లు సాధించారు. అలాగే వ్యక్తిగతంగా మూడు పతకాలను సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను తొలిసారిగా కైవసం చేసుకున్నారు. ఆ పాఠశాలకు ఇటీవల వచ్చిన పీడీ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. దీంతో చిన్నారులు పాఠశాలకు అనతి కాలంలోనే క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు సాధించగలిగారు. పాఠశాలకు చెందిన నెల్లూరు శ్రావణి 100, 200, 400 మీటర్ల విభాగాల పరుగు పందెంలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ సాధించింది. జె.రవికిశోర్ 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. పి.గంగాధర్ 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించాడు. రెజ్లింగ్‌లో శ్రీనాథ్ ద్వితీయ స్థానం, బాలుర కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలించి ఓవరాల్ చాంఫియన్‌షిప్ సాధించారు.

రూ.5 లక్షలతో పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు

ప్రభుత్వం ఇటీవల ఎన్ఎఆర్ఈజీఎస్ పథకంలో రూ.5 లక్షల నిధులను పాఠశాల ఆవరణలో ఐదు క్రీడా ప్రాంగణాలను నిర్మించింది. దీంతో ఇటీవల పీడీగా వచ్చిన వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు క్రీడలను నేర్పిస్తున్నారు. చిన్నారుల ఆసక్తిని బట్టి వారికి తర్ఫీదు ఇస్తున్నారు. దీంతో ఆటలపట్ల ఆసక్తి పెరిగింది. విద్యార్థులు అనతికాలంలో విశేషంగా క్రీడల్లో ప్రతిభను చాటుతున్నారు.



ఒలింపిక్స్‌లో రాణించాలని..

జే రవికిశోర్, క్రీడాకారుడు

ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొని దేశప్రతిష్ఠను ప్రపంచానికి చాటాలని ఉంది. ఇందుకోసం అహర్నిశలు కృషి చేస్తాను. మా పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే గ్రిగ్స్ పోటీల్లో విజేతగా నిలిచాను. ఈసారి జిల్లా స్థాయిలో రాణించి ఆపై రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతాను. క్రమం తప్పకుండా ఇప్పటి నుంచే ప్రత్యేకంగా కృషి చేస్తున్నాను.

పీటీ ఉషే నాకు ఆదర్శం



శ్రావణి, విద్యార్థిని

ఒలింపిక్స్‌లో పరుగు పందెంలో బంగారు పతకాన్ని సాధించిన పరుగుల రాణి పీటీ ఉషే నాకు ఆదర్శం . ఆమె మాదిరిగా బాగా కష్టపడి పరుగు పందెం పోటీల్లో రాణించేందుకు నా శక్తిమేరకు కృషి చేస్తాను. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.



విజయమే నా లక్ష్యం

జి.గంగాధర్, విద్యార్థి

పరుగు పందెంలో దిగితే విజయమే నా లక్ష్యంగా పెట్టుకుంటాను. అందరికన్నా ముందు దూసుపోయి విజయాన్ని కైవసం చేసుకోవడమే తెలుసు. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడలకు ప్రత్యేక కోట ఉన్నందున గట్టిగా కృషి చేస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి కుటుంబానికి ఆసరాగా ఉంటాను.

పిల్లల్లో క్రీడాప్రతిభ ఊహించలేదు



లక్ష్మీప్రసూన, ప్రధానోపాధ్యాయురాలు

మా పాఠశాల విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ఊహించనంతా వెల్లివిరుస్తోంది. పీడీ మాస్టర్ వెంకటేశ్వర్లు, హిందీ ఉపాధ్యాయులు నాగభూషణం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే విద్యార్థులు మరింత ఉత్సాహంగా ఆటల పోటీల్లో రాణించగలిగారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యాలు కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతిభను వెలికి తీసి వారిని ప్రయోజకులుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం.



ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారు

వెంకటేశ్వర్లు, పీడీ

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే అపరిమితమై ప్రతిభను వారి నుంచి వెలికి తీయవచ్చు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలిగే విద్యార్థులు పాఠశాలలో ఉన్నారు. నిత్యం విద్యార్థులకు అటలను అడిస్తున్నాను. దీంతో వారిలో ఏ ఆట పట్ల ఇష్టం ఉంటే అందులో ప్రతిభ చూపుతారు. ఆ క్రీడల్లో వారికి ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నాను. దీంతో విద్యార్థులు క్రీడల్లోనే ప్రతిభను చాటడం ఆనందంగా ఉంది.

యువత చేతల్లోనే దేశ భవిష్యత్తు

నార్తురాజుపాలెం(కొడవలూరు), న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తు యువతపై ఆదారపడి ఉందని నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. మండలంలోని నార్తురాజుపాళెంలో ఉన్న శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు తన అనుభవంతో రాష్ట్రంలో బహుళ జాతి కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో కూడా ఇప్పటికే పలు పరిశ్రమలు రావడంతో పారిశ్రామిక హబ్‌గా మారిందన్నారు. జిల్లాలోని 24 ఇంజినీరింగ్ కళాశాలలో ఏటా వేలాది మంది ఇంజినీరింగ్ పట్టభద్రులు బయటకు వస్తున్నారన్నారు. వారందరికీ ఎంఎన్‌సీ కంపెనీల్లో ఉద్యోగావకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉద్యోగాలు రావాలంటే చదువు ఒక్కటే సరిపోదని, తగిన నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. అప్పులు చేసి చదివిస్తున్న కన్నతల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకున్నప్పుడే మీ శక్తిసామర్థ్యాలు బయటకు వచ్చి, తద్వారా దేశరూపు రేఖలను మార్చగలరన్నారు. విద్యార్థులు కుల, మతాలనే బేధం లేకుండా మెలగాలన్నారు. ఒకరి సంస్కృతి , సంప్రదాయాలను మరొకరు గౌరవించుకోవాలన్నారు. ఎంఎన్‌సీ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పెనుబల్లి బాబూనాయుడు, ప్రిన్సిపల్ దత్తాత్రేయశర్మ, డైరెక్టర్ ప్రియతమ్ జ్యోతి, టీపీవో కృష్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న మేయర్ అజీజ్, ఛైర్మన్ బాబూనాయుడు

డిగ్రీ కళాశాల మార్పునకు మూడు నెలల గడువు

కోవూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మార్చేందుకు మూడు నెలల గడువును పొడిగిస్తూ లోకాయుక్త అనుమతించినట్లు సామాజిక వేత్త సాయిని రామచంద్రారావు మంగళవారం తెలిపారు. లోకాయుక్తకు కళాశాల ప్రిన్సిపల్ అజహర్‌బేగ్ హాజరై కళాశాలకు కొత్తభవనం నిర్మాణం జరుగుతుందని మరో మూడునెలలు గడువు పెంచేలా అనుమతించాలని కోరడంతో ఈమేరకు మార్చి 31వ తేదీ వరకు అనుమతించిందని తెలిపారు. ఏప్రిల్ 9వతేదీకి కేసు వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఉన్నత పాఠశాల ప్రాంగణంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాఠశాల విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతుండటంతో రామచంద్రారావు లోకాయుక్తను ఆశ్రయించారు.

యువత గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించాలి

కొత్తూరు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: యువత గాంధీజీ సిద్ధాంతాలను అచరించాలని పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ కమిటీ కన్వీనర్ గణేశం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరులోని జీవీకే డిగ్రీ కళాశాలలో గాంధీజీ సిద్ధాంతాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. గాంధీజీ బాల్యం, విద్యాభ్యాసం, అహింస, క్రమశిక్షణ యువత ఆచరించాల్సి ఉందన్నారు. సన్మార్గంలో యువత పయనించినప్పుడే యువత బాగుంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వైవీ సుబ్రమణ్యం గాంధీజీ గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో గాంధీజీ ఆశ్రమ కమిటీ సభ్యులు శివరామయ్య, గూడూరు లక్ష్మి, రంగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా పేరు నిలబెట్టాలి

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: క్రీడాకారులు అన్ని రకాల క్రీడల్లో పాల్గొని జిల్లా పేరు నిలబెట్టాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పీవీ రమణయ్య ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పెన్‌కాక్ సిలాట్ పోటీల్లో నెల్లూరు విద్యార్థులు గెలుపొందారు. డిసెంబరు 28, 29 తేదీల్లో నవి ముంబాయిలో జరిగిన ఈ పోటీల్లో నెల్లూరు నుంచి పాల్గొన్న జయ రిత్విక్, ఎస్‌కే నసీ ముద్దీన్, టి.అభినయ్‌లు కాంస్య పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత తుంగల్ పుత్రి విభాగంలో వీఎస్ఆర్ లావణ్య కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా డీఎస్‌డీవో వీరిని అభినందించారు. ప్రతిఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పెన్‌కాక్ సిలాట్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి విజయ భరద్వాజ పాల్గొన్నారు.

మైపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా రవీంద్రరెడ్డి



మైపాడు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: మండలంలోని మైపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా దేవిరెడ్డి రవీంద్రరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఈ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య మృతితో ఈ ఎన్నిక జరిగింది. ఇందులో డైరెక్టర్‌గా ఉన్న సోమరాజుపల్లికి చెందిన దేవిరెడ్డి రవీంద్రరెడ్డిని అధ్యక్షుడిగా ఎన్నికచేశారు. ఉపాధ్యక్షుడిగా గంపల రామసుబ్బారావు ఎన్నికయ్యారు.

విద్యార్థులకు అభినందనలు


విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు

దామరమడుగు(బుచ్చిరెడ్డిపాళెం),న్యూస్‌టుడే: మండలంలోని దామరమడుగు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆటల్లో రాణిస్తున్నారు. డిసెంబరు 28 నుంచి 30 వరకు ఇందుకూరుపేట మండలంలోని పల్లెపాడులో గ్రిగ్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో టెన్నీకాయిట్ ఆటలో జూనియర్ విభాగంలో బాలురు మన్సూర్, నరేంద్ర మొదటి బహుమతి, సీనియర్ బాలికల విభాగంలో శరణ్య,లక్ష్మి రెండోబహుమతి సాధించారు. వీరిని మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టరు పి.పి.నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోవూరు : మండలంలోని పల్లిపాడు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ మెమోరియల్ పోటీలో కోవూరు జడ్పీ బాలికోన్నత పాఠశాల క్రీడాకారిణులు పలు పోటీల్లో గెలుపొందారు. మంగళవారం పాఠశాలలో క్రీడాకారిణులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో హాకీ, కబడ్డీ పోటీల్లో క్రీడాకారిణులు విజేతలుగా నిలిచారన్నారు. ఖోఖో , సాఫ్ట్‌బాల్ లలో ద్వితీయస్థానంలో నిలిచి అందరి మన్ననలను అందుకున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ అధ్యాపకురాలు దేవిక, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కోవూరు: క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

నెల్లూరు

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నగరంలోని పురమందిరం ఆవరణలో ఉన్న వర్ధమాన సమాజంలో నెల్లూరుకు మంజూరైన ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రి తరలిపోవడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సాయంత్రం 5 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వాస్తవ పరిశీలన కమిటీ కన్వీనర్ వై. సుధీర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ప్రజా సంఘాలు, అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, అభ్యుదయ వాదులతో చర్చాగోష్ఠి జరుగుతుందని తెలిపారు.

బొల్లినేని మెడ్‌స్కిల్స్‌తో 848 మందికి ఉపాధి

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : బొల్లినేని మెడ్‌స్కిల్స్ సెంటర్ ద్వారా ఇప్పటి వరకు 848 మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించినట్లు ఆ సంస్థ అధిపతి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది సైతం ఈ అవకాశాన్ని కలిగించామన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారికి పలు కోర్సుల్లో శిక్షణను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 73373 62529, 94920 09083 నంబర్లను సంప్రదించాలని కోరారు.



క్రీడాకారులను అభినందిస్తున్న డీఎస్‌డీవో పీవీ రమణయ్య

జిల్లా పేరు నిలబెట్టాలి: డీఎస్‌డీవో

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: క్రీడాకారులు అన్ని రకాల క్రీడల్లో పాల్గొని జిల్లా పేరు నిలబెట్టాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పీవీ రమణయ్య ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పెన్‌కాక్ సిలాట్ పోటీల్లో నెల్లూరు విద్యార్థులు గెలుపొందారు. డిసెంబరు 28, 29 తేదీల్లో నవి ముంబాయిలో జరిగిన ఈ పోటీల్లో నెల్లూరు నుంచి పాల్గొన్న జయ రిత్విక్, ఎస్‌కే నసీముద్దీన్, టి.అభినయ్‌లు కాంస్య పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత తుంగల్ పుత్రి విభాగంలో వీఎన్‌ఆర్ లావణ్య కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా డీఎస్‌డీవో వీరిని అభినందించారు. ప్రతిఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెన్‌కాక్ సిలాట్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి విజయ భరద్వాజ, కోశాధికారి చాముండేశ్వరిలు పాల్గొన్నారు.

ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు డిమాండ్

ప్రభుత్వ వైద్య కళాశాల ఎదుట సీపీఐ ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నెల్లూరుకు రూ.45 కోట్లతో మంజూరైన ప్రాంతీయ క్యాన్సర్ ఆసుపత్రిని విశాఖ జిల్లాకు తరలించడాన్ని వ్యతిరేఖిస్తూ నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ గ్రామీణ కమిటీ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నెల్లూరుకు మంజూరైన ఈ కేంద్రాన్ని ఇక్కడే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు కేటాయించిన నిధులతో అధునాతనమైన పరికరాలను కొనుగోలు చేసి ఆసుపత్రిని ఇక్కడే ఉంచాలని కోరారు. ఆసుపత్రి తరలిపోకుండా జిల్లా కలెక్టర్, మంత్రులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకురాలు అరిగెల రమమ్మ, సీఐటీయూ నాయకులు అల్లాడి గోపాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ప్రసాద్, డీవైఎఫ్ఐ నాయకులు సుధీర్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

మేం తక్కువ కాదు..!

గ్రిగ్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా

జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే

ప్రతిభ ఉండాలేగానీ ఏ స్థాయి పోటీల్లోనైనా రాణించవచ్చు.. నైపుణ్యాలు తెలిసి ఉంటే చాలు ప్రభుత్వ, ప్రైవేటు అన్న తేడా ఏమీ ఉండదు. ఇటీవల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 96వ గ్రిగ్ మెమోరియల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు పోటీ పడ్డారు. సాఫ్ట్ బాల్, ఖోఖో, త్రో బాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, త్రిపుల్ జంప్, లాంగ్ జంప్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జోనల్, జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలలు తక్కువ కాదని నిరూపించాయి. స్థాయిల వారీగా పోటీ పడి జిల్లాస్థాయికి చేరుకున్నాయి. నెల్లూరులోని ఫత్తేఖాన్ పేట రామయ్య బడి, కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

రాష్ట్రస్థాయి పాఠశాలల సమాఖ్య క్రీడలకు ఎంపిక



జె.చిన్నా రావు

రాష్ట్రస్థాయి పాఠశాలల సమాఖ్య క్రీడలకు కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. రగ్బీ, క్రికెట్ పోటీల్లో పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో కొత్తూరు పాఠశాల మూడో స్థానంలో నిలిచింది.

క్రికెట్ టెన్నిస్‌లో జాతీయ స్థాయికి..

ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీల్లో కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.స్వాతి, బి.కావ్యలు పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 13, 14, 14 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొంటారు. కె.స్వాతి ఇప్పటికే కర్నూలులో జరిగి అండర్-17 విభ్యాగం రగ్బీ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పీడీ ఎన్.శ్రీధర్‌ను అభినందించారు.

సత్తా చాటిన కొత్తూరు విద్యార్థులు

గ్రిగ్ పోటీల్లో కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్స్ బాలికల విభాగంలో టెన్నికాయిట్, జూనియర్స్ బాలికల విభాగంలో టెన్నికాయిట్, సీనియర్స్ బాలికల విభాగంలో బాల్ బ్యాడ్మింటన్, సీనియర్స్ బాలికల విభాగంలో త్రో బాల్, జూనియర్ బాలుర విభాగంలో టెన్నికాయిట్ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచారు. నెల్లూరు రూరల్ గ్రిగ్ పోటీల్లో సీనియర్ గేమ్స్, సీనియర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో బహుమతులు సాధించిన క్రీడాకారులను అభినందించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.శ్రీధర్‌ను సన్మానించారు.



ఓవరాల్ ఛాంపియన్ షిప్ రామయ్య బడి

గ్రిగ్ పోటీల్లో ఫత్తేఖాన్‌పేట నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల పాఠశాల సత్తా చాటింది. వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌తో పాటు గేమ్ ఛాంపియన్ షిప్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించింది. షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించిన జె.చిన్నారావు వ్యక్తిగత ఛాంపియన్‌గా నిలిచాడు. లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించాడు. మొత్తం 23 పాయింట్లు కొల్లగొట్టాడు. అదే విధంగా సీనియర్ బాలుర విభాగంలో త్రో బాల్, హ్యాండ్ బాల్ పోటీల్లో విన్నర్స్‌గా, సాఫ్ట్‌బాల్, షటిల్ పోటీల్లో రన్నర్స్‌గా రామయ్య బడి నిలిచింది. సీనియర్ బాలికల విభాగంలో సాఫ్ట్‌బాల్ రన్నర్స్‌గా, జూనియర్ బాలుర విభాగం సాఫ్ట్‌బాల్‌లో విన్నర్స్‌గా గేమ్ ఛాంపియన్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులు వేదమూర్తి విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసి, ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జె.వెంకట్రావును ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సుబ్బారావు, మధుమోహన్, జయమ్మ, కవిత, షారూన్, మల్లికార్జున, చంద్రశేఖర్, దేవసేన, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పాఠశాలల సమాఖ్య క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

అయ్యప్ప భక్తుల పూజలు

నెల్లూరు(జడ్పీ, న్యూస్‌టుడే): నెల్లూరు నగరం మూలాపేట బ్రాహ్మణవీధిలో మంగళవారం శివ అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామిలు పి.విజయ్ ఆచార్య , ఎస్.శ్రీనివాసులరెడ్డి, సోలేటి వెంకటేశ్వర్లు, ఎ.కుమార్,వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్త జనం వందలాది మంది తరలి వచ్చారు. ప్రత్యేక ప్రాంగణంలో శబరి మలలోని గర్భగుడి ఆకారంలో అంబలం ఏర్పాటు చేశారు. గురుస్వామి రవి నేతృత్వంలో ముందుగా విశేష పూజలు నిర్వహించారు.



భజనలో పాల్గొన్న స్వాములు

సంక్రాంతికి తెప్పోత్సవం ఘాట్ నిర్మాణం పూర్తి : మేయర్



ఘాట్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మైపాడుగేటు సమీపంలో ప్రతి ఏడాది ప్రతిష్ఠాత్మకంగా జరిగే మల్లికార్జునస్వామి తెప్పోత్సవం నిర్వహణకు ఏర్పాటు చేస్తున్న ఘాట్ నిర్మాణం సంక్రాంతికి పూర్తయ్యేలా పనులను వేగవంతంగా చేస్తున్నామని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. మంగళవారం ఘాట్ నిర్మాణం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించే పారువేట, తెప్పోత్సవం, ప్రసిద్ధ దేవాలయాల నమూనాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి లక్షలాది భక్తులు విచ్చేయడం సంప్రదాయ ఆచారమని తెలిపారు. అసౌకర్యం, అపరిశుభ్ర వాతావరణం, నిర్వహణ లోపాల నడుమ గతంలో పండుగ జరిగేదని, ఆ ఇబ్బందులను తొలగించేందుకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.45 లక్షలతో ఘాట్ నిర్మాణం చేపట్టామని వివరించారు. మరో రూ.40 లక్షలతో ఘాట్ ప్రాంతంలో సుందరమైన పార్కు, విశ్రాంతి తీసుకునేందుకు బల్లలు, పచ్చదనం ఏర్పాటుకు కేటాయించి ప్రజలు ఏడాది పొడవునా సందర్శించే ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని పండుగలకూ సమాన ప్రాధాన్యమిస్తూ అందరి మనోభావాలను గౌరవిస్తూ నెల్లూరును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న కృషిలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా, ఎస్సీ రవికృష్ణంరాజు, కార్పొరేటర్లు కిన్నెర ప్రసాద్, మామిడాల మధు, పొత్తూరు శైలజ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయ వచ్చని అందుకు తగ్గ ప్రణాళిక రూపొందించానని కోట మండలం చిట్టేడుకు చెందిన శ్రీహరి తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఎటువంటి కాలుష్యం లేకుండా తరగని శక్తితో దీనిని నిరూపిస్తానని తెలిపారు.

కుమారుడి ఆచూకీలేదని ఫిర్యాదు

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: నెల్లూరు సంతపేటలోని కాటంపూడివారి వీధికి చెందిన నాగార్జున (29) కనబడటం లేదని అతని తండ్రి ప్రసాదరావు మూడో నగర పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. నాగార్జున 31వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లారని, అదే రోజు రాత్రి 11.55గంటలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు భార్యకు తెలపాడరని చెప్పారు. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ అయి ఉందని, స్నేహితులు, బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదని ఫిర్యాదు చేశారు. ఈమేరకు మూడో నగర ఎస్.ఐ. వెంకటేశ్వరరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

15, 41 డివిజన్‌ల జన్మభూమి కార్యక్రమంలో నుడా ఛైర్మన్




పింఛను, రేషన్ కార్డులు అందజేస్తున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముంగమూరు తదితరులు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే: పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నాం. ఇప్పటికే అర్హులైన జాబితా సిద్ధం చేసి జన్మభూమిలో అందజేస్తున్నాం. ఇంకా ఎవరైనా అర్హులుంటే గుర్తించి అందజేస్తాం అని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన 15, 41 డివిజన్‌లలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. 41వ డివిజన్‌లో జరిగిన సభను వైకాపా కార్పొరేటర్ నాగరాజు అడ్డుకున్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఎందుకివ్వరంటూ అధికారులు, నాయకులపై విమర్శలకు దిగారు. దాంతో అధికారులు, కోటంరెడ్డి, జీహెచ్‌ఎంసీ ఛైర్మన్ చాట్ల నరసింహారావులు ఆందోళనకారులకు నచ్చజెప్పారు. అనంతరం కొంత మందికి మాత్రమే రేషన్‌కార్డులు అందజేశారు. పింఛన్లకు సంబంధించిన పత్రాలను డివిజన్‌లోని అర్హులందరికీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేదవారన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రేషన్‌కార్డుల ముద్రణలో ఆలస్యం కావడం వల్ల ఈనెలాకరులోపు గాని, ఫిబ్రవరి మొదటి వారంలోగాని కార్డులు అందజేలా చేస్తామన్నారు. నగర అభివృద్ధికి మంత్రి నారాయణ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. 15వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ అంచూరి జానకి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. గర్భిణులకు సీమంతం, బాలికలకు పౌష్టికాహారం, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ ఆయా డివిజన్‌లలో జరిగిన కార్యక్రమంలో నాయకులు అంచూరు శ్రీనివాసులునాయుడు, తానే మస్తాన్, విజయకుమార్, అన్నంగి ప్రసాద్, మురళి, చంద్ర, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మైపాడు రోడ్డు విస్తరణకు నిధులు

ముంగమూరు

3వ డివిజన్ జాకీర్‌హుస్సేన్ నగర్‌లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని తెదేపా నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ వేదికను పండుగ వాతావరణంలో నిర్వహించారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందించేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ముంగమూరు రేషన్‌కార్డులతోపాటు పింఛన్లను అర్హులకు అందజేశారు. అలాగే పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు అక్కడే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతోందన్నారు. తాళ్లపాక అనురాధ మాట్లాడుతూ మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేయడంతోపాటు ఈ మూడున్నరేళ్లలో అనేక సబ్సిడీ రుణాలు, బ్యాంకు రుణాలను అందించారన్నారు. మహిళ సమస్యల పరిష్కారం కోసం తాము కృషి చేస్తామని, స్థానికంగా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పొత్తూరు శైలజ, మామిడాల మధు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

తుంగభద్ర బదులు కృష్ణ జలాలు తీసుకోవాలి

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాలు కర్ణాటకకు ఇచ్చి కృష్ణ జలాలు తీసుకోవాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడతల రమేష్ ఓ ప్రకటనలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరారు. తుంగభద్రనదిలో సుంకేశుల జలాశయం వద్ద మన రాష్ట్రంలో మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. ఈనీటి వాటాను వాడుకుంటామని కర్ణాటక సర్కార్ ఏపీ ప్రభుత్వాన్ని కోరిందన్నారు. తుంగభద్ర జలాలు 4టీఎంసీలు ఆ రాష్ట్రానికి ఇచ్చి ఆమేర ఆల్మట్టి డ్యాం నుంచి కృష్ణ జలాలు విడుదల చేయించుకుంటే వేసవిలో రాయలసీమ, నెల్లూరు, చిత్తూరు జిల్లాల తాగునీటి అవసరాలు తీర్చుకోవచ్చన్నారు.

క్రైస్తవులకు అందని ప్రభుత్వ ఫలాలు

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: దేశంలో ఉన్న క్రైస్తవుల వాస్తవ జనసంఖ్యను చూపడం లేదని దీని వల్ల ప్రభుత్వ సహాయసహకారాలు క్రైస్తవులకు అందక సరైన గుర్తింపు లేక అన్ని విధాలా వెనుకబడుతున్నారని క్రిస్టియన్ కేసర్ రిసోర్స్ సంస్థ వ్యవస్థాపకులు ఎమ్. యేసురత్నం పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రాజ్యాంగం ప్రతి పౌరునికిచ్చిన మత స్వేచ్ఛ క్రైస్తవులకు అందడం లేదన్నారు. క్రిస్టియన్‌గా మారాలంటే ఎన్నో నిబంధనలున్నాయన్నారు. ఈ సమావేశంలో క్రైస్తవుల సంరక్షణ పునరుద్ధరణ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు సత్కారం



సత్కారం అందుకుంటున్న పాటూరు శ్రీనివాసులు, ఎ.కమలమ్మ
శుభస్వీకరణ భవనాన్ని ఆధునికీకరించిన దాత

సాంస్కృతికం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మూలాపేటలోని అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతి సమాజంలో సోమవారం రాత్రి సమాజ సేవకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభినవ ఘంటసాలగా పేరుగాంచిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాటూరు శ్రీనివాసులు, టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ఎ.కమలమ్మలను సత్కరించి వారి సేవలను కొనియాడారు. సమాజానికి అనుబంధంగా వున్న శుభస్వీకరణ నిలయాన్ని రూ.5 లక్షలతో తీర్చిదిద్దిన దాతలు మూలాపేటకు చెందిన దివంగతులు రావూరు బాబూరావు, నారాయణమ్మ కుటుంబ సభ్యులను సత్కరించారు. సరస్వతి సమాజం అధ్యక్షులు కామిరెడ్డి గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేవీఎస్ఆర్ ఆంజనేయులు, కోశాధికారి కల్లం శ్రీనివాసులు, గ్రంథాలయాధికారి జీఆర్ సుబ్రహ్మణ్యం, ఎం.వేణుగోపాలయ్య, పి.నాగరాజారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటూరు శ్రీనివాసులు శిష్యులు పాత సినిమా గీతాలను ఆలపించారు.

సర్వేపల్లి చారిటబుల్ ట్రస్టు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: ట్రంకురోడ్డులోని టీవీఎస్ కల్యాణసదన్‌లో మంగళవారం సర్వేపల్లి చారిటబుల్ ట్రస్టు నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ట్రస్టు నిర్వాహకులు సర్వేపల్లి రామ్మూర్తి, ప్రభాకరరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీవీఎస్ కల్యాణసదన్ ఛైర్మన్ డాక్టర్ పీవీఎస్ఆర్‌కే మూర్తి, బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు శివకుమార్, ఎ.జయప్రకాష్, గుడ్డదొన వాసుదేవరావు, ఎస్.వి.రమేష్‌బాబు, ఆచార్య ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ గ్రీన్ కోర్ క్యాలెండర్ ఆవిష్కరణ



నేషనల్ గ్రీన్ కోర్ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: నేషనల్ గ్రీన్ కోర్ నూతన క్యాలెండర్‌ను మంగళవారం సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిషుమీడియం పాఠశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ మాట్లాడుతూ జిల్లాలోని 250 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎన్‌జీసీ కమిటీల ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. దీనికి ప్రతి ఏడాది రూ.5వేలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రామారావు, డిప్యూటీ డీఈవోలు షాఅహ్మద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాదరాజుగూడూరులో వైద్యశిబిరం

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే: మాదరాజుగూడూరులోని సెంట్‌కార్ల్స్‌లో మంగళవారం స్థానికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింహపురి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో అక్కడ పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

స్పాస్టిక్స్ సెంటర్‌లో అన్నదానం

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే: నగరంలోని రెడ్‌క్రాస్ ఆవరణంలో ఉన్న స్పాస్టిక్స్ సెంటర్‌లో నూతన ఏడాదిని పురస్కరించుకుని ప్యూర్ స్మైల్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ముందుగా ఆ సంస్థ నిర్వాహకులు పర్వీన్ కేక్‌ను కత్తిరించి పంచిపెట్టారు. అనంతరం చిన్నారులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఏవీ సుబ్రహ్మణ్యం, స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిరంజీవి ఐ బ్యాంకు అధ్యక్షుడు సుధీర్, సభ్యురాలు జ్యోత్స్న, దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ గురునాథం,వైస్ ప్రిన్సిపాల్ మాధురి, నజీర్, వాణి, లలిత, స్వర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్థురాలికి బాసట



జయమ్మకు ఆర్థిక సాయం చేస్తున్న సి.ప్రసాద్

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: మంచానికే పరిమిత మైన కుష్టు రోగిని విశ్రాంత పోలీసు అధికారి ఆదుకున్నారు. నెల్లూరు ఆమంచర్లలో గల లెప్రసీ కాలనీకి చెందిన జయమ్మ కుష్టువ్యాధిగ్రస్తురాలు. ఇటీవల కాలం నుంచి ఆరోగ్యం క్షీణించి మంచానికే పరిమితమైంది. విషయం తెలుసుకున్న విశ్రాంత పరిపాలన అధికారి సి.ప్రసాద్ జయమ్మను పరామర్శించారు. ఆమెకు కావల్సిన నిత్యావసర సరకులు బియ్యం, పండ్లు, చీరలు తదితరాలు అందించారు. ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తమకు తోచినంతలో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. నిత్యావసర సరకులు లభించక ఎంతో మంది అభాగ్యులు మనమధ్యే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పండగ వాతావరణంలో 'జన్మభూమి- మాఊరు'

- అర్హులు, లబ్ధిదారులు, పేదలకు రేషన్ కార్డులు, పింఛన్ల పంపిణీ
- సర్వేపల్లిలో గ్రామ సభను ప్రారంభించిన మంత్రి సోమిరెడ్డి, కలెక్టర్
- ఇందుకూరుపేట-దేవిస్‌పేటలో గ్రామసభ బహిష్కరణ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారం లక్ష్యంగా మంగళవారం జిల్లాలో 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం ప్రారంభమైంది. పండుగ వాతావరణంలో అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు గ్రామ సభలను నిర్వహించారు. పెద్ద పెద్ద వేదికలు ఏర్పాటు చేసి పేదలు, లబ్ధిదారులు, అర్జీదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు అధికారులు, పాలకుల ప్రారంభోత్సవాలు, ప్రార్థనలు, ప్రతిజ్ఞలు, ప్రసంగాలతో పాటు లబ్ధిదారులకు కార్డులు, పింఛన్లు అందజేశారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత సాయంత్రం 5 గంటలవరకు నిర్వహించాల్సిన సభలతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కొన్ని ప్రాంతాల్లోనే జరిగాయి. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని షెడ్యూల్‌లో ఇచ్చినా.. జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ ప్రత్యేక ప్రసారాలకు సంబంధించిన ఏర్పాట్లను మాత్రం అధికారులు చేయడంలో విఫలం అయ్యారు. ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, నెల్లూరు నగరం, నెల్లూరు గ్రామీణం నియోజకవర్గాల్లోనూ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అట్టహాసంగా గ్రామ సభలు నిర్వహించారు. దొరవారిసత్రం, నెల్లూరు నగరంలో మాత్రం స్వల్ప వివాదాలు చోటుచేసుకున్నాయి.



జిల్లాలో జన్మభూమి- మాఊరు సభలపై సమీక్షిస్తున్న కలెక్టర్, చిత్రంలో సీపీవో మూర్తి, ఇతర అధికారులు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పొదలకూరు మండలం, దుగ్గిగుంట గ్రామంలో జన్మభూమి-మాఊరు గ్రామ సభను ప్రారంభించారు. ఇందులో భాగంగా అక్కడ నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీలనూ ఆయన ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, హౌసింగ్ మంజూరు పత్రాలు, చంద్రన్న కానుకలు అందజేశారు. అలాగే సర్వేపల్లిలో జరిగిన గ్రామ సభకు మంత్రి సోమిరెడ్డితోపాటు జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు హాజరయ్యారు. వారితోపాటు సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు అర్హులకు రేషన్‌కార్డులు, ఇతర పత్రాలు అందజేశారు.
- ఆత్మకూరు నియోజకవర్గం చేజర్లలో ఏపీఐఐసీ ఛైర్మన్ కృష్ణయ్య, ఆత్మకూరు తెదేపా ఇన్‌ఛార్జి ఆనం రామనారాయణరెడ్డిలు గ్రామ సభలను ప్రారంభించారు. ఈ సభకు వైకాపా ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. వెంకటగిరి పట్టణంలోని 1, 2, 3 డివిజన్‌లల్లో మున్సిపల్ ఛైర్మన్ దొంతు శారద ప్రారంభించారు.
- సూళ్లూరుపేట పట్టణంలో ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి గ్రామ సభను ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి పరసా రత్నం, జడ్పీ ఫ్లోర్‌లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, నాయకులు ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.
- దొరవారి సత్రం, మీజూరు పంచాయితీలో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. చెక్‌డ్యామ్ పనులు అసంతృప్తిగా ఉన్నాయని, వాటిని పూర్తయ్యే వరకు అధికారులు ఎవరూ తమ గ్రామంలోకి రాకూడదంటూ అడ్డుకున్నారు. ఆందోళన చేపట్టారు. దాంతో ఆ విషయం తెలుసుకున్న జడ్పీటీసీ ముప్పాళ్ల విజేత ఆ గ్రామానికి వెళ్లి ఆందోళన చేస్తున్న గ్రామస్థులకు సర్దిచెప్పారు. ఆ పనులకు సంబంధించి నిధులు మంజూరై ఉన్నాయని, త్వరలోనే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని ఆమె తెలియజేయడంతో వారు ఆందోళనలను విరమించారు.
- కావలి పట్టణంలో 4 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పండుగ వాతావరణంలో నిర్వహించాల్సిన ఆట, పాటలు సక్రమంగా నిర్వహించలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని వీక్షించేలా స్థానిక అధికారులు ఏర్పాట్లు చేయడంలో విఫలం అయ్యారు. దాంతో ప్రజలు ఉసూరుమని వెనుదిరిగారు.
- కావలి గ్రామణ ప్రాంతం తాళ్లపాళెం గ్రామ సభను కావలి ఇన్‌ఛార్జి బీద మస్తాన్‌రావు ప్రారంభించారు. అక్కడ ఘనమైన ఏర్పాట్లు చేశారు.
- ఉదయగిరి నియోజకవర్గంలో అప్పసముద్రం, సకునాలపల్లిలో అధికారులు, ఎంపీపీ, ఏఎంసీ ఛైర్మన్‌లు ప్రారంభించారు. దుత్తలూరులో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ప్రారంభించారు. అలాగే కలిగిరి మండలం ఏపినాపి పంచాయితీలో నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే బొల్లినేని రామారావు పాల్గొన్నారు.
- నెల్లూరు నగరంలో 3, 15, 41 డివిజన్‌లల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. 41వ డివిజన్‌లో జరిగిన సభలో స్థానిక వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టించారు. కొద్దిసేపు సభ జరక్కుండా అడ్డుకున్నారు.
- నెల్లూరు గ్రామీణం నియోజకవర్గంలోని 26, 17, 25 డివిజన్‌లల్లో గ్రామ సభలకు గ్రామీణం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర మేయరు అజీజ్, విజయా డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ కోడూరు కమలాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
- గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని 1, 2, 3, 4 వార్డుల్లో సభలు నిర్వహించారు. మండలంలో మిట్టఆత్మకూరు, మంగళపూరు, నెల్లూరు ప్రాంతాల్లో జరిగిన సభలను ఏఎంసీ ఛైర్మన్ బొల్లినేని కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు పాల్గొన్నారు.
- కోవూరు నియోజకవర్గంలోని విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట మండలాల్లో జరిగిన గ్రామ సభలను ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. ఇందుకూరుపేట మండలంలోని దేవిస్‌పేటలో జరిగిన గ్రామసభను జన్మభూమి కమిటీ సభ్యులు పేడూరు ఆదిశేషయ్య, పాకం మల్లికార్జున, పోలవరం రాజేశ్వరి, చెంచమ్మ, తెదేపా నాయకులు బహిష్కరించారు.

జిల్లా ప్రణాళికా విభాగం నుంచి కలెక్టర్ సమీక్ష

జిల్లాలో మంగళవారం ప్రారంభమైన జన్మభూమి- మాఊరు కార్యక్రమాల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలించడంతోపాటు, పర్యవేక్షించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా ప్లానింగ్ కార్యాలయంలో సీపీవో మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచే జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు జిల్లాలోని నోడల్ ఆఫీసర్లతో ఫోన్‌లో మాట్లాడుతూ.. ఇబ్బందులున్న చోట సరైన సూచనలు, సలహాలిస్తూ పర్యవేక్షించారు. ప్రతి రోజు నిర్ణీత పట్టికలో నమోదు చేసి, ప్రతి రోజు 5 గంటల్లోపు అన్ని వివరాలను నివేదించాలని కలెక్టర్ కోరారు. జన్మభూమి వివరాలను నివేదికలో తప్పులు లేకుండా పూర్తిచేయాలని, లేదంటే లబ్ధిదారుల జాబితాలు రూపొందించే సమయంలో తప్పులు జరిగే ఆస్కారం ఉందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతోనూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీవో పీబీకే మూర్తి, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలకు సంకల్పం

డీఈవో కె.శామ్యూల్



శామ్యూల్

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 35 రోజుల పాటు సంకల్పం పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 328 ప్రభుత్వపాఠశాలల్లో బుధవారం నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు సెలవుదినాలు మినహాయించి ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. ఏడు సబ్జెక్టులు ఐదు భాగాలుగా విభజించి బోధన అందిస్తామని, వారానికి ఒక సారి ఒక్కో సబ్జెక్టులో పరీక్ష నిర్వహించి విద్యార్థి పరిస్థితిని తెలుసుకొని పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేస్తామన్నారు. పదిలో 10:10 మార్కులు సాధించేలా ఈ సంకల్పంలో ప్రత్యేకమైన విద్యాబోధన అందిస్తామన్నారు. దీనికోసం ముగ్గురు నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పరీక్షల ప్రశ్నపత్రాలను పరీక్ష రోజు గంట వ్యవధిలో సంబంధిత ప్రధానోపాధ్యాయుడుకి పంపుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు.

ఆత్మకూరు సీఐ టాస్క్‌ఫోర్సుకు బదిలీ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలిని టాస్క్‌ఫోర్సుకు అటాచ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఆత్మకూరులో అధికారులపై స్థానిక నేతలు దాడులు చేయడంతో దుమారం రేగిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం, నేతలకే ప్రాధాన్యతనివ్వడంతో జిల్లా ఎస్పీ రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ, ఎస్సైలకు చార్జిమెమోలు జారీ చేశారు. బాధితుల కేసులను కౌంటర్ కేసులుగా నమోదు చేయడం, నేతలకు స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో విధుల్లో అలసత్వం, తదితర అంశాలపై ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగానే ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలిని స్థానిక విధుల నుంచి తప్పించి తాత్కాలికంగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్సుకు బదిలీ చేశారు. వెంటనే విధుల్లో హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నగరంలో ఈనాడు

- ఉదయం 7.30 గంటల నుంచి భిక్షాటన పూర్వక త్యాగరాజ స్మరణోత్సవాల నిర్వహణకు నవాబుపేట మహాలక్ష్మి మందిరం నుంచి పత్తివారిస్కూల్ వైపు త్యాగరాజ కీర్తనల గానంతో సంగీత విద్వాంసులు, ఔత్సాహిక గాయకుల భిక్షాటన
- సాయంత్రం 5 గంటలకు టౌన్ హాల్ ప్రాంగణంలోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో నెల్లూరుకు మంజూరైన క్యాన్సర్ సెంటర్‌ను విశాఖపట్టణంకు తరలించటాన్ని వ్యతిరేకిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం
- సాయంత్రం 6 గంటలకు రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో వైకుంఠ ద్వారంలో స్వామివారి దర్శనం
- సాయంత్రం 6 గంటలకు మూలాపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో గోదాదేవికి ఊంజల్‌సేవ, దీపోత్సవం, తిరుప్పావై పాశుర ప్రవచనం
- సాయంత్రం 6.30 గంటలకు పప్పులవీధిలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా ఆండాళ్‌గోష్టి

- సాంస్కృతికం, న్యూస్‌టుడే

విద్యుత్తు కార్మికుల శ్రమదోపిడీ

4న ఆత్మీయ సదస్సు



మాట్లాడుతున్న విద్యుత్తు కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు

ఫత్తేఖాన్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులు ఏళ్ల తరబడి శ్రమదోపిడీకి గురవుతున్నారని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును యాజమాన్యం తుంగలో తొక్కిందని ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా ఛైర్మన్ పి.కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు దశల వారీ ఆందోళనలు చేస్తున్నామని, ప్రభుత్వం, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల సవతి ప్రేమ చూపుతోందని తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కం సంస్థల్లో 23వేల మంది కాంట్రాక్టు కార్మికులు ప్రాణాలకు తెగించి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27 నుంచి విద్యుత్తు సంస్థలోని కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధపడుతున్నామని అందులో భాగంగా నాలుగో తేదీ నగరంలోని పురమందిరంలో ఆత్మీయ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు జి.హారతి, జీఎస్ బాబు, పి.రామయ్య, చందు, సుమన్, హజరత్‌వలి, సునీల్, సుధాకర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన జీవితం క్రమశిక్షణకు మారుపేరు





వేదికపై బీద రవిచంద్ర, కె.సుధాకరయ్య, మురళీకృష్ణనాయుడు తదితరులు.. ఎస్ఈ ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

నెల్లూరు, జడ్పీ న్యూస్‌టుడే: సౌమ్యుడిగా.. పనితీరులో నిక్కచ్చిగా నిజాయితీతో అందరి మన్ననలు అందుకోవడంలో పంచాయతీరాజ్ ఎస్ఈ ప్రభాకర్‌రెడ్డి లాంటి అధికారులు అతితక్కువ మంది ఉంటారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జిల్లాపంచాయతీరాజ్ ఎస్ఈ ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా పంచాయతీరాజ్ డిప్లొమా, పీఆర్ ఇంజినీర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనమైన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జడ్పీ పాత సమావేశ మందిరంలో జరిగిన సభలో తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, ఆయా సంఘాల నేతలు బాబూరావు, కె.సుధాకరయ్య, వి.వి.మురళీకృష్ణనాయుడు,ఎస్.కె.రియాజ్, సీఈ పద్మజ తోపాటు పలువురు మాట్లాడారు. పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ స్థాయికి ఆయన ఎంతో కష్టపడి చేరుకున్నారన్నారు. నెల్లూరులో జెఈ గా ఉద్యోగ జీవితం మొదలు పెట్టి ఎస్ఈగా ఇక్కడే పదవీ విరమణ చేయడం గొప్పవిషయమన్నారు. ఓఎస్‌డీ పెంచలరెడ్డి ఈఈ స్థాయి అధికారులు మహేశ్వరయ్య,డి.సుధీర్‌బాబు, వి.కాంతారావు ఎల్.విజయకుమార్ ,ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రామిరెడ్డి, విశ్రాంత అధికారి రవి తదితర ప్రముఖులు మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇంజినీర్లు, జిల్లాకు చెందిన పి.ఆర్.అధికారులు, ఎమ్మెల్యే కోటంరెడ్డి ప్రతినిధిగా హజరత్తయ్య తదితరులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎస్‌డి.మున్వర్ సభ ఏర్పాట్లను పరివ్యేక్షించారు.

నెల్లూరు గ్రామీణం

తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని అందుకు తగ్గ ప్రణాళిక రూపొందించానని కోట మండలం చిట్టేడుకు చెందిన శ్రీహరి తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఎటువంటి కాలుష్యం లేకుండా తరగని శక్తితో దీనిని నిరూపిస్తానని తెలిపారు.

ఇళ్లు కూల్చేముందు ప్రత్యామ్నాయం చూపండి: గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు(ఇరిగేషన్) న్యూస్‌టుడే: రైల్వే ట్రాక్ సమీపంలో నివసిస్తున్న వారి నివాసాలు కూల్చేముందు వారికి ప్రత్యామ్నాయం చూపాలని గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రవీంద్రనగర్, ఉమ్మారెడ్డి గుంట ప్రాంతంలో మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో భాగంగా కోటంరెడ్డి ప్రతి ఇంటి నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, కాలనీలో వసతులపై ఆరా తీశారు. ప్రస్తుతం రైల్వే లైను వేస్తున్న నేపథ్యంలో కొన్ని సంవత్సరాలుగా తామంతా నిర్మించుకున్న ఇళ్లు కూల్చివేస్తామని ప్రకటించారని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో పాటు కాలనీలో దోమలు పందులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాలనీలో ఇళ్లు కూల్చేముందు ప్రత్యామ్నాయం చూపాలని, ప్రస్తుతం సాలుచింతల రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

పేదల సంక్షేమానికే జన్మభూమి-మాఊరు

రేషన్‌కార్డులు, పింఛన్ల పంపిణీ





మాట్లాడుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి.. జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు.. రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ బీద, కొండ్రెడ్డి తదితరులు

కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు, బుజబుజనెల్లూరు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం గ్రామీణ నియోజకవర్గంలో వాడవాడలా మంగళవారం ప్రారంభమైంది. కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డులో జరిగిన కార్యక్రమంలో గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతానికి రూ.3.35 కోట్లు నిధులు మంజూరు చేశామని, ఇంకా మరో రూ.3.75 కోట్లు నిధులు అభివృద్ధి పనులకు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మకాలనీలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే ఆ ప్రాంతంలో పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరు చేసేందుకు ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం, కొత్తూరు తదితర ప్రాంతాల్లో 40 వేల పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గ్రామీణ నియోజకవర్గంలో రూ.2.75 కోట్లు సీఎం సహాయనిధి నుంచి బాధితులకు సాయం అందించామని పేర్కొన్నారు. మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నగరంలోని 8 వేల మరుగుదొడ్లను నిర్మించామని పేర్కొన్నారు. దీని ద్వారా దేశంలోనే నెల్లూరు నగరానికి మూడో స్థానం లభించిందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్ పద్మజ, నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, హరిబాబు యాదవ్, దాసరి రాజేష్, ఖాజావలి, చిరమన శ్రీనివాసులరెడ్డి, స్వర్ణ వెంకయ్య, ఏసునాయుడు, జన్ని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బుజబుజనెల్లూరులో..

నెల్లూరు గ్రామీణ మండలం బుజబుజనెల్లూరులోని ఉన్నత పాఠశాలలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి, విజయ డెయిరీ ఛైర్మన్ రంగారెడ్డి, తదితర నాయకులు పాల్గొని ప్రజలకు రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ, ఎస్సీ సెల్ నాయకులు మాతంగి కృష్ణ, తెదెపా నాయకులు శేషు, రామకృష్ణ, ప్రసాదరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు సీఎంకే సాధ్యం : బీద

కాకుపల్లి, మాదరాజుగూడూరు(నెల్లూరు గ్రామీణం) : పేదలకు సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలిపారు. గ్రామీణ మండలం కాకుపల్లి, మాదరాజుగూడూరు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలనేదే సీఎం ధ్యేయమన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..కాకుపల్లి, మాదరాజుగూడూరు గ్రామాల్లో రూ.కోట్లాదిలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాకుపల్లిలో తహసీల్దారు నరసింహులు, ఎంపీడీవో వసుమతి ఆధ్వర్యంలో కార్యక్రామలు కొనసాగాయి. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మన్ రంగారెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, హరిబాబుయాదవ్, కాకుపల్లి నాయకులు ఈశ్వరయ్య, సర్పంచి వెంకటేశ్వర్లుయాదవ్, ఒట్టూరు సుధాకర్‌యాదవ్, వెడిచెర్ల వెంకటేశ్వర్లుయాదవ్, పరదేశి రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి- మాఊరు

గొల్లకందుకూరు, సజ్జాపురం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలంలోని గొల్లకందుకూరు, సజ్జాపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలిపారు. గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని సమస్యలపై అర్జీలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లను అధికారులు అందజేస్తారని పేర్కొన్నారు.

సామూహిక శీమంతాలు

మాదరాజుగూడూరు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం మాదరాజుగూడూరులో మంగళవారం సామూహిక శీమంతాలు జరిగాయి. గ్రామంలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో వసుమతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ



సరకులను అందజేస్తున్న వెడిచర్ల వెంకటేశ్వర్లుయాదవ్

కలివెలపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం కలివెలపాళెంలోని రేషన్‌దుకాణాల్లో మంగళవారం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. జన్మభూమి కమిటీ సభ్యుడు వెడిచెర్ల వెంకటేశ్వర్లుయాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పండగలను సంతోషంగా జరుపుకొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్రాంతి కానుకలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి అను నిత్యం కష్టపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ హోంకు ఎల్ఈడీ టీవీ అందజేత



ఎల్ఈడీ టీవీ అందజేస్తున్న దాతలు

నెల్లూరు (వైద్యం),న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురంలోని బ్లూమింగ్ బర్డ్స్ అనాథ ఆశ్రమానికి నిర్మల ఏజెన్సీస్ అధినేత నరసింహారెడ్డి ఎల్ఈడీ టీవీని వితరణగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిల్డ్రన్స్ హోంకు అవసరమైన ఉపకరణాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తమ ఎజెన్సీలోని సిబ్బందితో కలిసి గతేడాది నుంచి ఇక్కడకు వచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి పిల్లల క్రమశిక్షణతో బాగా చదువుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణయ్య, రఫీ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పాస్టిక్స్ సెంటర్‌లో అన్నదానం

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నగరంలోని రెడ్‌క్రాస్ ఆవరణంలో ఉన్న స్పాస్టిక్స్ సెంటర్‌లో నూతన ఏడాదిని పురస్కరించుకుని ప్యూర్ స్మైల్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ముందుగా ఆ సంస్థ నిర్వాహకులు పర్వీన్ కేక్‌ను కత్తిరించి పంచిపెట్టారు. అనంతరం చిన్నారులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఏవీ సుబ్రహ్మణ్యం, స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిరంజీవి ఐ బ్యాంకు అధ్యక్షుడు సుధీర్, సభ్యురాలు జ్యోత్స్న, దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ గురునాధం,వైస్ ప్రిన్సిపాల్ మాధురి, నజీర్, వాణి, లలిత, స్వర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

మాదరాజుగూడూరులో వైద్యశిబిరం

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం మాదరాజుగూడూరులోని సెంబ్‌కార్ప్‌లో మంగళవారం స్థానికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింహపురి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో అక్కడ పనిచేసే ఉద్యోగులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, ప్రాజెక్టు మేనేజర్ శశిధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృషివిజ్ఞాన కేంద్రంలోకి మురుగునీరు

నాణ్యత లోపిస్తున్న వరివంగడాలు



కృషివిజ్ఞాన కేంద్రంలో వరి వంగడాల సాగు



పంటసాగు జరిగే పొలం పక్కనే మురుగునీటి ప్రవాహం

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం భక్తవత్సలనగర్, పడారుపల్లి సమీపంలోని కృషివిజ్ఞన కేంద్రంలో పారుతున్న మురుగునీరు అక్కడ పంటల సాగుకు తలనొప్పిగా మారింది. చుట్టుపక్కల నుంచి వచ్చే మురుగునీరు ఈ కేంద్రం నుంచే బయటకు పోతోంది. దీంతో ఈ మురుగునీరు అక్కడ వేసిన పంటల మీదుగా కాలువల్లో వెళ్తోంది. పరిశోధనల ద్వారా సరికొత్త వరివంగడాలు సృష్టించి రైతులకు అందించాల్సిన బాధ్యత ఇక్కడి శాస్త్రవేత్తలపై కఉంది. అలాగే ఇక్కడి పంటల్లో వచ్చే తెగుళ్లు, చీడపీడలు గుర్తించి తద్వారా వాటి నివారణ కోసం సేంద్రియ పద్ధతులు, పురుగుమందులు గురించి రైతులకు తెలిపి వారిని చైతన్య పరచాల్సి ఉంది. కానీ ఇపంటపొలల మధ్యలో దూర ప్రాంతాల నుంచి డ్రైనేజీతో కలిసి వచ్చే మురుగునీరు పారుతుండటంతో అక్కడి భూసారం దెబ్బతింటోంది. దీనివల్ల సారవంతమైన వరివంగడాలకు బదులుగా మురుగునీటితో కలిసి పెరిగిన వంగడాలు పెరుగుతున్నాయి. ఈ మురుగునీటి వల్ల పంటపొలాలు దెబ్బతింటున్నాయి.

సర్వేపల్లి

నేడు ఎమ్మెల్యే పల్లెనిద్ర

టి.పి.గూడూరు తోటపల్లి(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: మండలంలోని తోటపల్లి గ్రామంలో బుధవారం రాత్రి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారని వైకాపా మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ మంగళవారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

రేపు ముగ్గుల పోటీలు

పొదలకూరు, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో శ్రీలక్ష్మీనారాయణస్వాముల అనుగ్రహం కోసం గురువారం ఉదయం 10 గంటలకు పొదలకూరు షిర్డీసాయిబాబా ఆలయ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చిన్మయ మిషన్ కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలకు ముగ్గు పిండి, అన్నీ రకాల రంగులు ఉచితంగా ఇస్తామన్నారు.

గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

మహ్మదాపురం(పొదలకూరు), న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన 96వ గ్రిగ్ మెమోరియల్ పోటీల్లో పొదలకూరు మండలం మహ్మదాపురం డీయస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం మండలం కనుపూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో సీనియర్ బాలుర విభాగంలో హాకీ, ఫుట్‌బాల్ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచారు. జూనియర్ విభాగంలో ఫుట్‌బాల్ పోటీల్లో విన్నర్స్‌గా, సీనియర్ బాలికల విభాగంలో వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారు. స్పోర్ట్స్‌లో డి.హరికృష్ణ వ్యక్తిగత ఛాంపియన్‌గా నిలిచారు. 1500 మీటర్ల పరుగు పందెంలో గణేష్ రజత పతకం, 200, 400 మీటర్ల పరుగు పందెంలో బి.రోజారాణి రజత పతకం కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆదిశేషారెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పతకాలు సాధనకు తగిన శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ్‌తోపాటు క్రీడా కారులను ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లాస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చూపి పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తేవాలని కోరారు.





విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు.. పతకాలు చూపుతున్న పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

పొదలకూరు క్రీడాకారులకు అభినందనలు

2017-18 గ్రిగ్ మెమోరియల్ పోటీల్లో పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ, టెన్నీకాయిట్ పోటీల్లో విజేతలుగా నిలిచారని వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన తెలిపారు. పరుగుపందెం, హైజంప్, డిస్క్‌త్రో, జావెలిన్‌త్రో, కుస్తీ పోటీల్లో తమ విద్యార్థులు రెండు, మూడు స్థానాలు సాధించారని వెల్లడించారు. విజేతలను మంగళవారం ప్రధానోపాధ్యాయిని జాయిస్‌జూలీయా, ఉపాధ్యాయులు, ఎ.వి.సుధాకర్, అనీల్, రఘురాం అభినందించారు.

మనుబోలులో విజయోత్సవ ర్యాలీ

మనుబోలు : నియోజకవర్గ స్థాయిలో జరిగిన గ్రిగ్ పోటీల్లో మనుబోలు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 29 పతకాలు సాధించి సత్తా చాటారు. అందులో 12 బంగారు, 8 రజితం, 9 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి క్రీడాకారులు సాధించిన పతకాలను ప్రదర్శిస్తూ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఇద్దరు క్రీడాకారులకు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. విజేతలను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు హైమావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నపల్లిపాళెం విద్యార్థుల ప్రతిభ

కోడూరు(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు రూప పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం కోడూరులోని చెన్నపల్లిపాళెం ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రిగ్ పోటీల్లో జూనియర్ వాలీబాల్‌లో ప్రథమ స్థానం, సీనియర్ కబడ్డీలో ద్వితీయ స్థానం, షాట్‌ఫుట్‌లో చింతా బాలసుబ్రహ్మణ్యం అనే విద్యార్థి ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో విజేతలుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీడీ సుమతి, ఉపాధ్యాయులు రామచంద్రయ్య, మోహన్, ఫణికుమార్, పవన్, బుజ్జయ్య పాల్గొన్నారు.





మనుబోలులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు.. కోడూరు : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రూప

దైనందినిలు ఆవిష్కరణ

నేలటూరు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: ఏపీఎస్ఈబీ అసిస్టెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్ దైనందినిలను నేలటూరులోని శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్ర ముఖ్య ఇంజినీర్లు చంద్రశేఖర్‌రాజు, బాలాజీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఈలు దేవప్రసాద్, రమేష్‌ముని, సుబ్బారావు, శ్రీనివాసరావు, అసోసియేషన్ కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, కోశాధికారి రవికుమార్ పాల్గొన్నారు.



దైనందినిలను విడుదల చేస్తున్న సీఈలు

ఐసీడీఎస్ అధికారులకు బాలిక అప్పగింత

మనుబోలు, న్యూస్‌టుడే: ఏడేళ్ల వయస్సు ఉన్న ఓ బాలిక సోమవారం కొండూరు సత్రంలో తిరుగుతుండగా అంగన్‌వాడీ కార్యకర్త విజయమ్మ, గ్రామస్థులు చేరదీశారు. ఆ బాలిక పేరు, ఊరు అడుగగా పేరు దుర్గ అని, ఊరు బాపట్ల అని ఒకసారి, నెల్లూరు అని మరోసారి చెప్పింది. తండ్రి పేరు ఏడుకొండలు అని, తనని కాగితాలపూరు రైల్వేస్టేషన్‌లో వదిలి వెళ్లాడని చెప్పింది. బాలికను మంగళవారం నెల్లూరులోని బాలల సేవాసదన్‌లో అప్పగించినట్లు విజయమ్మ తెలిపారు.

జిల్లా పేరు నిలబెట్టాలి: డీఎస్‌డీవో

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: క్రీడాకారులు అన్ని రకాల క్రీడల్లో పాల్గొని జిల్లా పేరు నిలబెట్టాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పీవీ రమణయ్య ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పెన్‌కాక్ సిలాట్ పోటీల్లో నెల్లూరు విద్యార్థులు గెలుపొందారు. డిసెంబరు 28, 29 తేదీల్లో నవి ముంబాయిలో జరిగిన ఈ పోటీల్లో నెల్లూరు నుంచి పాల్గొన్న జయ రిత్విక్, ఎస్‌కే నసీముద్దీన్, టి.అభినయ్‌లు కాంస్య పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత తుంగల్ పుత్రి విభాగంలో వీఎన్ఆర్ లావణ్య కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా డీఎస్‌డీవో వీరిని అభినందించారు. ప్రతిఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3** - టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్-4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

పొదలకూరు

జమున : ఎంసీఏ

ముత్తుకూరు

నవరంగ్ : ఎంసీఏ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎస్పీ రాంబాబు

మనుబోలు, న్యూస్‌టుడే: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగలను త్వరలోనే పట్టుకుంటామని గూడూరు డీఎస్పీ రాంబాబు తెలిపారు. మంగళవారం మనుబోలు పడమటి వీధిలోని మూడు ఇళ్లలో చోరీ జరగడంతో ఆయన పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. దుండగులు చోరీలు చేసేందుకు గడ్డపారలు, ఇనుపరాడ్లు ఉపయోగించినట్లు తెలుస్తుందన్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్లినపుడు విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఎక్కువ రోజులు బయట ప్రాంతాలకు వెళ్లే వారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇస్తే ఇళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గట్టి నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను త్వరలోనే పట్టుకొని నగదు, బంగారు రికవరీ చేస్తామన్నారు. పగటి పూట గుర్తు తెలియని వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట గూడూరు సీఐ సుబ్బారావు, మనుబోలు ఎస్సై శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

యువత భాగస్వామ్యంతో స్వచ్ఛభారత్ సాధ్యం



మాట్లాడుతున్న పి.హరిబాబు

బ్రహ్మదేవి(ముత్తుకూరు), న్యూస్‌టుడే: నేటి యువత భాగస్వామ్యంతోనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.హరిబాబు పేర్కొన్నారు. బ్రహ్మదేవిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య విద్యలో నాలుగో ఏటా వారంరోజులపాటు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కింద విద్యార్థులు పాఠశాలను ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ప్రతిరోజు ఒక కార్యక్రమం చొప్పున గ్రామీణ వాతావరణంలో సేవ చేస్తారన్నారు. విద్యార్థి దశ నుంచే సమసమాజంపై అవగాహన కలిగి ఉండి అందరిలో చైతన్యం తీసుకురావాలన్నారు. మాధ్యమిక విద్య అనంతరం మత్స్యశాస్త్రం చదివితే ఎన్నో అవకాశాలుంటాయని తెలిపారు. చెత్త తొలగించేందుకు స్థానికంగా యంత్రాన్ని సమకూర్చడంలో ప్రధానోపాధ్యాయుడు సాయిప్రసాద్ చొరవ చూపడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచి కట్టా సుబ్రహ్మణ్యం, కోఆప్షన్ సభ్యుడు బషీర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు త్రివేణి, జసంత, మాధవి, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేపల్లి



వెంకటాచలం: వసతిగృహంలో తనిఖీ చేస్తున్న మంత్రి, కలెక్టర్



ముత్తుకూరు: పథకాల గురించి వివరిస్తున్న ఈవోపీఆర్డీ

కేంద్ర, రాష్ట్ర పథకాలు సద్వినియోగం చేసుకోండి

సర్వేపల్లి(వెంకటాచలం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచించారు. వెంకటాచలం మండలంలోని సర్వేపల్లిలో మంగళవారం స్థానిక సర్పంచ్ కనుపూరు సువర్ణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలను కలెక్టర్ ముత్యాలరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పక్కాఇళ్ల మంజూరు అనుమతి పత్రాలు అందజేశారు. పిల్లలకు అన్నప్రాసన నిర్వహించి, గర్భిణులకు చీరలు, పండ్లు అందజేశారు. గ్రామంలోని ఎస్టీ వసతిగృహాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 34 పక్కాఇళ్ల నిర్మాణాలకు, రూర్బన్ నిధులు రూ.47 లక్షలతో నిర్మించనున్న మంచినీటి ట్యాంక్‌కు, సర్వేపల్లి పంచాయతీ పరిధిలోని నాగంబొట్లవారి కండ్రిగ గ్రామంలో రూ.43 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న మంచినీటి ట్యాంక్, ఇంటింటికి కొళాయి పథకానికి శంకుస్థాపన చేశారు. రూ.10లక్షలతో నిర్మించిన సిమెంట్‌రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి ప్రశాంతి, నెల్లూరు ఆర్డీవో హరిత, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు కుంకాల నాగేంద్ర ప్రసాద్, తహసిల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు లేక ఇబ్బందులు

సర్వేపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభ వద్ద కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేయకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అర్జీలు ఇచ్చేందుకు, రేషన్‌కార్డులు తీసుకునేందుకు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వృద్ధులు, వికలాంగులు, సాధారణ ప్రజలు హాజరయ్యారు. భోజనం, తాగునీరు సౌకర్యాలు కల్పించపోవటంతో సభకు వచ్చిన వృద్ధులు, ప్రజలు పెదవి విరుస్తూ వెళ్లారు.

దుగ్గుంట(పొదలకూరు) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పొదలకూరు మండలం దుగ్గంట పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. జిల్లాలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జలవనరులను కాపాడుకోనేందుకు నీరూ-చెట్టు పథకం కింద రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయించి చెరువు కలుజులు, కట్టలు, కాలువలు, చెక్‌డ్యాంలు పూర్తిచేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి రూ.70 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రం వద్ద నిలిచిన 13, 14వ వేతన సంఘం నిధులను రాష్ట్రానికి తీసుకొచ్చి వాటికి ఉపాధిహామీ నిధులు జోడించి సిమెంటు రోడ్లు వేయించామన్నారు. సోమశిల జలాశయం కింద ఐదు లక్షల ఎకరాలు, కండలేరు కింద 80 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, సర్పంచ్ విజయమ్మ, ఐటీడీఏ పీవో కమలకుమారి, సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు మధుసూదన్‌రావు, ఐసీడీఎస్ పీడీ ప్రశాంతి, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటస్వామి, నెల్లూరు ఆర్డీఓ హరిత, పొదలకూరు ప్రత్యేక అధికారి కన్నయ్య, ఎంపీడీవో నాగేంద్రబాబు, తహసీల్దారు నిర్మలానందబాబా, పొదలకూరు తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, సీడీసీ ఛైర్మెన్ మనోహర్‌నాయుడు, విరువూరు సర్పంచ్ సురేష్‌రెడ్డి, బాబునాయుడు, పొదలకూరు మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దుగ్గంట పంచాయతీలో అభివృద్ధి పనులు ప్రారంభం : దుగ్గుంట పంచాయతీ పరిధిలోని కోనగలూరు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.10 లక్షలతో శ్మశానవాటిక, సిమెంటు రోడ్లను మంత్రి సోమిరెడ్డి ప్రారంభించారు. ఉట్లపాళెంలో రూ.30 లక్షలతో అంగన్‌వాడీ భవనం ప్రారంబించారు. దుగ్గుంటలో 41 మందికి సీజెఎఫ్ఎస్ భూములకు పట్టాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు, పసిపిల్లలకు అన్నప్రాసన చేశారు. పాఠశాల విద్యార్థులకు త్రోబాల్ పోటీలను మంత్రి ప్రారంభించి నగదు బహుమతులు అందజేశారు.

లక్ష్మీనరసింహపురం, వెంకన్నపాలెం(మనుబోలు): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ, మండల ప్రత్యేకాధికారి కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని లక్ష్మీనరసింహపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలను నిర్వహించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. తెల్లరేషన్ కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక సరకులను అందించారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం ముగ్గులపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దారు లీలారాణి, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఈవోపీఆర్డీ శేఖర్, వ్యవసాయాధికారి శేషగిరి, వెలుగు ఏపీఎం రత్నయ్య, వివిధశాఖల అధికారులు, పీఏసీఎస్ చిట్టమూరు శేషారెడ్డి, సర్పంచులు కవిత, బాలనాగమ్మ, ఉప సర్పంచి చదలవాడ కృష్ణమనాయుడు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లూరు(ముత్తుకూరు): ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మల్లూరు, డమ్మాయిపాలెం పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. పింఛన్లు, రేషనుకార్డులకు దరఖాస్తులు ఇచ్చిన లబ్ధిదారుల జాబితా ఇప్పటికే తయారయిందని, ఇంకా అర్హులకు అందని ప్రభుత్వ పథకాల కోసం అర్జీలను స్వీకరించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. డమ్మాయిపాలెంలో జన్మభూమి కమిటీ సభ్యులు అధికారపార్టీ వారికే పింఛన్లు అందేలా చేశారని సర్పంచి వర్గీయులు అధికారుల దృష్టికి తెచ్చారు. మొత్తం 13 మందిని పింఛన్లకు అర్హులుగా గుర్తించామని ఈవోపీఆర్డీ చెంచుకృష్ణయ్య చెప్పారు. రెండు పంచాయతీల్లో స్థానికుల నుంచి 11 అర్జీలను అధికారులు స్వీకరించారు. ప్రత్యేకాధికారి అయిన పశుసంవర్ధకశాఖ జేడీ భరత్‌రమేష్‌కుమార్ పశువైద్య శిబిరం ప్రారంభించి డీవార్మింగ్ వేశారు. కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, పాముల సుజాత, ఎంపీటీసీ సభ్యులు మణికృష్ణ, సుజాతమ్మ, ఏడీ డాక్టర్ సోమయ్య, తహసీల్దార్ చెన్నయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తోటపల్లి(తోటపల్లిగూడూరు) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెదేపా మండల కన్వీనర్ బొమ్మి సురేంద్ర అన్నారు. తోటపల్లిగూడూరు మండలం తోటపల్లి పంచాయతీలో మంగళవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దారు పుల్లయ్య, సర్పంచి స్వప్న, ఉపసర్పంచి రామ్మోహన్, తెదేపా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం రఘుబాబు, ఎంపీటీసీ వెంకయ్య, గృహనిర్మాణ శాఖ ఎఈ వెకంటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇస్కపాళెం(వెంకటాచలం): వెంకటాచలం మండలంలోని ఇస్కపాళెం, పుంజులూరుపాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అధికారులు వివరించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పక్కాఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి రవీంద్రబాబు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు హాజరయ్యారు. బుధవారం మండలంలోని తాటిపర్తిపాళెం, ఎగువమిట్ట, కందలపాడు గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మధుసూదన్‌రావు తెలిపారు.

నావూరు(పొదలకూరు) : పొదలకూరు మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులే మూడు బృందాలుగా నిర్వహించారు. దుగ్గుంటలో ఎంపీడీవో నాగేంద్రబాబు, ఇనుకుర్తిలో తహసీల్దారు నిర్మలానందబాబా, నావూరులో ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి గ్రామసభలు నిర్వహించారు. నావూరు, నావూరుపల్లి గ్రామాల్లో మృతిచెందిన కుటుంబాల వారికి చంద్రన్న బీమా కింద ముందుగా రూ.5000 అందజేసినట్లు ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు సర్పంచుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఇద్దరికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.





మనుబోలు: వైద్యురాలు స్వాతికి సీమంతం చేస్తున్న మహిళలు, టీపీగూడూరు: లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందిస్తున్న సురేంద్ర, తహశీల్దారు పుల్లయ్య









పొదలకూరు: హ్యాండ్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి, పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం, గ్రామసభకు హాజరైన అధికారులు, ప్రజలు, నావూరు: గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి



ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్న మండల ప్రత్యేకాధికారి

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ఇస్కపాళెం(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, మత్స్యశాఖ జేడీ సాల్మన్‌రాజు కోరారు. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాళెం గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికంగా ఉన్న బీసీ బాలుర వసతిగృహం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. మరుగుదొడ్ల వినియోగం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, సర్పంచి శేషమ్మ, అధికారులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట

మంగళంపాడు విద్యార్థుల ప్రతిభ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాయుడుపేటలో జరిగిన జోనల్‌స్థాయి గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటారు. బాలికల సీనియర్స్ పోటీల్లో బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, రెజ్లింగ్‌లో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య అభినందించారు.

బాలికలు భళా!

సత్తా చాటుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు

తడ, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు బేష్ అనిపిస్తున్నారు. చదువుతోపాటు ఆటపాటలు, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, కబడ్డీ ఇలా అన్ని పోటీల్లో ముందజలో ఉంటూ ప్రతిభ చాటుతున్నారు. మండల స్థాయి పోటీల్లో పలు బహుమతులు సాధిస్తున్నారు. అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్నారు తడ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు. ప్రోత్సాహం అందిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటుతామంటున్నారు.

ఆలోచనలే బొమ్మలుగా



తడకు చెందిన శివప్రసాద్, నీరజల కుమార్తె టి.లక్ష్మీప్రియ 9వ తరగతి చదువుతోంది. బొమ్మలు గీయడం అంటే ఇష్టంగా మారింది. ఆ ఇష్టమే ఇప్పుడు చిత్రలేఖనం పోటీల్లో ప్రత్యేకతను చాటుతోంది. ఖాళీ సమయాల్లో తన మనసులో వచ్చిన ఆలోచనలను ఇట్టే బొమ్మ రూపంలో కాగితంపై గీసేస్తుంది. ఇలా తను వేసిన బొమ్మలతో ఒక పుస్తకాన్ని నింపేసింది. ఎంతో చక్కగా గీసే బొమ్మలకు అంతే అందంగా రంగులు కూడా అద్ది అందరినీ ఆకట్టుకుంటోంది. మండల స్థాయి పోటీల్లో ఎన్నో బహుమతులు అందుకుంది.

బొమ్మ గీస్తే గుణశ్రీకి బహుమతే



తొమ్మిదో తరగతి చదివే కె.గుణశ్రీ స్వగ్రామం చిత్తూరు జిల్లా చిలమత్తూరు. తల్లిదండ్రులు జానకిరామయ్య, మహాలక్ష్మి. చిత్రలేఖనం పోటీల్లో ఈమే ముందుంటుంది. ఏదైనా కవర్‌పేజీ బొమ్మలు చూస్తే అచ్చం అద్దుగుద్దినట్టుగా బొమ్మను ఇట్టే గీసేస్తుంది. తను గీసిన బొమ్మలను సైతం ఇంట్లో అలంకరణగా కూడా ఏర్పాటు చేసింది. గతేడాది మండల స్థాయిలో జరిగిన సైన్సుఫేర్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. డివిజన్ స్థాయికి ఎంపికైంది.

వ్యాసరచనలో దిట్ట పావని



గుండ్రటి అక్షరాలతోపాటు వ్యాకరణ దోషాల్లేకుండా ఆకట్టుకునే రీతిలో వ్యాసం రాయగలదు తొమ్మిదో తరగతి చదివే ఎన్ పావని. తడకు చెందిన వాసు, హరిత దంపతుల కుమార్తె. పాఠశాల స్థాయిలో వ్యాసరచన పోటీలు ప్రకటిస్తే ఆమె పేరు నమోదు కావాల్సిందే. పోటీల్లో పాల్గొంటే ప్రథమ బహుమతి తనదే. గతేడాది వరల్డ్ స్పేస్‌వీక్‌లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో షార్ అధికారుల నుంచి ధ్రువపత్రం, జ్ఞాపిక అందుకుంది.

జలధారలా రమ్య ప్రసంగం



వేదికపై మాట్లాడాలంటేనే తొలుత వణుకు పుట్టే పరిస్థితుల నుంచి ఇప్పుడు బెరుకు లేకుండా ఎంచక్కా ఏ అంశాన్నైనా అలవోకగా ఇట్టే ప్రసంగించగలదు టి.రమ్య. 10వ తరగతి చదువుతోంది. లాలా, కుమారి తల్లిదండ్రులు. ఊరు శ్రీహరికోట కాలనీ, ఆరో తరగతి నుంచి వక్తృత్వ పోటీల్లో పాల్గొంటోంది. గతేడాది మండల స్థాయిలో నిర్వహించిన సైన్సు ఫేర్‌లో అబ్దుల్ కలాం జీవితచరిత్రపై వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

నర్మద పడితే ఉడుం పట్టే



పదో తరగతి చదువుతున్న కె.నర్మదకు తొలి నుంచి ఆటలంటే ఆసక్తి. స్వగ్రామం తడ. కె.రవి, నిర్మల తల్లిదండ్రులు. కబడ్డీ, ఖోఖో అంటే ప్రాణం. ఈమె బరిలో ఉంటే ప్రత్యర్థి జట్టుకు బెరుకే. ప్రత్యర్థులను ఉడుం పట్టులా పట్టేస్తుంది. ఖోఖోలోనూ ప్రత్యేకతను చాటుతోంది. కబడ్డీ అంటే ఉపాధ్యాయులైనా, విద్యార్థులైనా ముందుగా నర్మద పేరే చెబుతారు. గతేడాది కేజీబీవీ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో తన జట్టు గెలుపు సాధించింది.

యువకుడి మృతి

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీ తుమ్మూరులో నివాసముంటున్న వెంకటేశ్వర్లు (29) అనే బేల్దారి సోమవారం శబరిమలై వెళ్లి అక్కడ గుండెపోటుతో చనిపోయాడు. యువకుడు అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమలైకి చేరుకుని దేవతామూర్తిని దర్శనం చేసుకుని తిరిగి దిగుతుండగా కొట్టాయంలో గుండెనొప్పితో కుప్పకూలాడు. మంగళవారం మృతదేహాన్ని ఇక్కడికి తరలించి అంత్యక్రియలు చేశారు.

ఎమ్మెల్సీకి సన్మానం



ఎమ్మెల్సీ వాకాటిని సన్మానిస్తున్న తెలుగు యువత నాయకులు

నాయుడుపేటపట్టణం: జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డిని నాయుడుపేట తెలుగు యువత నాయకులు సన్మానించారు. స్థానిక తుమ్మూరులో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన్ని స్థానిక వ్యాపారి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రాజేష్ పలువురు యువకులు కలిసి గజమాలతో సన్మానించారు.

విద్యార్థులకు ఆటపోటీలు



ప్రశంసాపత్రాలను చూపుతున్న విద్యార్థులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని శ్రీచైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో మంగళవారం చిన్నారులకు ఆటపోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ సాయిరాం, శ్రీసిటీ ఇంజినీర్ శ్రీనివాస్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జి పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల్లో వేడుకలు



హెచ్‌ఎంకు కేకు తినిపిస్తున్న ఉపాధ్యాయినులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట బ్రాహ్మణవీధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల్లో మంగళవారం కొత్త ఏడాది వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎం కేపీ ప్రేమలత కేక్ కోసి విద్యార్థినులకు తినిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని రాజ్యలక్ష్మి విద్యార్థుల కోసం రెండు నీళ్ల డ్రమ్ములు, గరిటలు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్లు వేస్తాం

మునిరత్నంనగర్ (నాయుడుపేటపట్టణం), న్యూస్‌టుడే: మునిరత్నంనగర్‌లోని అన్ని మట్టి వీధులను సిమెంటు రోడ్లుగా మారుస్తామని స్థానిక ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి అన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ మునిరత్నంనగర్‌లోని పాఠశాల వద్ద మంగళవారం సాయంత్రం జన్మభూమి మాఊరు సభలో ఆమె మాట్లాడారు. మునిరత్నంనగర్‌లోని రెండు వార్డుల్లో రూ.2 కోట్లతో పనులు చేశామన్నారు. సిమెంటు రోడ్లు ఇంకా వేస్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మునిరత్నంనగర్‌లో రోడ్ల సదుపాయం కల్పించామన్నారు. ఇక్కడ ఇళ్ల, స్థలాలు లేని వారికి బహుళ అంతస్తుల సముదాయం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కాలనీలో ప్రస్తుతం స్థలాలు కొని ఉంటున్న వారు పక్కా ఇళ్ల కట్టుకునేందుకు రెవెన్యూ అధికారులు పొజిషన్ పత్రాలు ఇచ్చేలా చేస్తామన్నారు. కార్యక్రమానికి ముందుగా ఛైర్‌పర్సన్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీవో ప్రమీలారాణి, వైస్‌ఛైర్మన్ అత్తికాయల సుబ్రమణ్యం, కౌన్సిలర్లు మునిగోపి, శ్రీనివాసులు, తెదేపా నాయకులు గంగాప్రసాద్, శశికుమార్, బాబు, ఖాదర్‌బాషా, మాజీ ఉప సర్పంచి కరీం, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి తెదేపా ప్రాధాన్యత: నెలవల

చిలమత్తూరు, తిమ్మాజీకండ్రిగ(నాయుడుపేటపట్టణం), న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మాజీ ఎంపీ, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం అన్నారు. నాయుడుపేట మండలం చిలమత్తూరు, తిమ్మాజీకండ్రిగ గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు జరిగాయి. తిమ్మాజీకండ్రిగలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పని చేస్తున్నారన్నారు. చిలమత్తూరులో రంగవల్లులువేసి జన్మభూమి మాఊరు కార్యక్రమానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పి.శ్రీరామ్‌ప్రసాద్, తహసీల్దారు మైత్రేయ, ఎంపీడీవో శివయ్య, ఏడీఏ నర్సోజీరావు, ఏవో కవిత, ఎంఈవో శ్రీనివాసులు, మండల తెదేపా అధ్యక్షుడు రాజారెడ్డి, సర్పంచి వెంకటరమణయ్య, మాజీ సర్పంచి లొడారి మనోహర్, నాయకులు చెంచయ్య, ఎంపీటీసీ సభ్యులు ఏసుదాసు, చిలమత్తూరు సర్పంచి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఉత్సవాలు ప్రారంభం

తిమ్మాజీకండ్రిగ(నాయుడుపేటపట్టణం), న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం తిమ్మాజీకండ్రిగలోని త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు మంగళవారం మొదలయ్యాయి. గోపూజ, గణపతిపూజ, స్థలశుద్ధి, గణపతి హోమం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె.పెంచలయ్య, సుబ్రమణ్యం, బాబు, రామయ్య పాల్గొన్నారు.

మీజూరులో వైద్య శిబిరం

మీజూరు(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని మీజూరులో మంగళవారం తొగరాముడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిషోర్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. శిబిరాన్ని ప్రోగ్రామింగ్ అధికారిణి రమాదేవి పరిశీలించారు. ప్రభుత్వం గర్భిణులకు, చిన్నారులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని హెల్త్ సూపర్‌వైజర్ జనార్దన్‌కు సూచించారు.

ఆలయానికి మైక్‌సెట్ కోసం వినతి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం శిరసనంబేడులో నూతనంగా నిర్మించిన మునిమండాలమ్మ ఆలయానికి తితిదే తరపున మైక్‌సెట్ ఇప్పించాలని స్థానికులు తహసీల్దారు నాగరాజలక్ష్మిని కోరారు. మంగళవారం ఇక్కడ జరిగిన జన్మభూమిలో ఆమెకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ జీవీ కృష్ణారెడ్డి, సభ్యులు వేలూరు హరిబాబురెడ్డి, శిరసనంబేటి శ్యామ్‌మోహన్‌రెడ్డి, మల్లు కృష్ణయ్య తదితరులు కలిసి సభ్యుల తీర్మానం తెలిపారు. తితిదేకు నివేదిస్తామని తహసీల్దారు తెలిపారు.



సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి : ఎంసీఏ
ఎన్‌వీఆర్ : హలో

నాయుడుపేట

మురారి : ప్రాజెక్ట్ జడ్
శ్రీవెంకటేశ్వర : ఎంసీఏ
సీఎస్‌తేజా: టూ కంట్రీస్

విభిన్న సాగు భేష్

పెళ్లకూరు, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం తాళ్వాయపాడులో చెత్త సంపద కేంద్రంలో పంటలు, పూల సాగుతోపాటు చేపల పెంపకం చేపట్టడం వినూత్నంగా ఉందని నియోజకవర్గ నోడల్ అధికారి శ్రీకంఠనాథ్‌రెడ్డి కితాబిచ్చారు. మంగళవారం ఇక్కడి చెత్త సంపద కేంద్రాన్ని స్థానిక సర్పంచి అనురాధ సూచన మేరకు ఆయన తనిఖీ చేశారు. దీని ద్వారా పంచాయతీకి ఆదాయం పెరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఆయన వెంట తెలుగురైతు ఉపాధ్యక్షుడు శివకుమార్, ఏఎమ్‌సీ డైరెక్టర్ ప్రసాద్‌నాయుడు, తెదేపా నాయకులు బాలయ్య, రామకృష్ణయ్య, భాస్కర్, శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులున్నారు.



సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న శ్రీకంఠనాథ్‌రెడ్డి


సూళ్లూరుపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వాకాటి, చిత్రంలో పరసా, వేనాటి, నూలేటి, ఆర్డీవో

సూళ్లూరుపేట


సూళ్లూరుపేట: మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

అన్నదాతలకు అండగా తెదేపా ప్రభుత్వం


సూళ్లూరుపేట: మూడో వార్డులో కార్యక్రమానికి వచ్చిన వారికి భోజనం వడ్డిస్తున్న నూలేటి, తదితరులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : అన్నదాతలకు తెదేపా ప్రభుత్వం అండగా ఉందని జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని కోళ్లమిట్టలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడేన్నరేళ్లలో ముఖ్యమంతి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. రైతులకు రుణమాఫీ చేశారని, వ్యవసాయ అనుబంధ సంస్థల అభివృద్ధికి రూ.వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేర్చడమే జన్మభూమి కార్యక్రమం ఉద్దేశమన్నారు. మాజీ మంత్రి పరసా రత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ విద్యా పథకం కింద పేద వర్గాల వారు ఉన్నత చదువులు చదివేందుకు అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ఫ్లోర్ వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా మంత్రులు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యాన సూళ్లూరుపేటలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఆర్డీవో వీకే శీనానాయక్, ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ రాజగోపాల్‌రావు, పురపాలక వార్డు సభ్యులు వాయులూరు సరసమ్మ, బుద్ధి విజయలక్ష్మి, మేడా అమరజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

భోజనం ఏర్పాట్లు..

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని మూడో వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన వారికి చెంగాళమ్మ ఆలయ పాలక మండలి ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యుడు ఆకుతోట రమేష్, ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యురాలు మేడా అమరజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని నాదెండ్లవారికండ్రిగలో తహసీల్దార్, మంగళంపాడులో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు వినీల్‌కుమార్, సామంతుమల్లాంలో ఎంపీడీవో శివప్రసాద్, సుగ్గుపల్లిలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. నాదెండ్లవారికండ్రిగ, మంగళంపాడులో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలి

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రవేశపెట్టారని కార్యక్రమ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ తుమ్మూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం 1, 20వ వార్డులకు జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు యువతకు నైపుణ్యంపై శిక్షణ ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశారన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నారన్నారు. నాయుడుపేట, సూళ్లూరుపేట పురపాలక సంఘాల పరిధిలో అపార్టుమెంట్లు నిర్మించి ఇళ్ల పంపిణీకి చర్యలు జరుగుతున్నాయన్నారు. ఐఎఫ్ఎస్, జన్మభూమి నోడల్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జన్మభూమి మాఊరు కార్యక్రమం పండుగలా జరపాలన్నారు. మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మాజీ ఎంపీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు 46 లక్షల మందికి రూ.1000 చొప్పున, వికలాంగులకు రూ.1500 చొప్పున పింఛను పంపిణీ చేస్తున్నారన్నారు. జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి మాట్లాడుతూ సీఎం నిరంతరం ప్రజా శ్రేయస్సుకు పనిచేస్తున్నారన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టరు కలికి మాధవరెడ్డి, ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి, ఆర్డీఓ శీనానాయక్, జడ్పీటీసీ సభ్యులు పి.శ్రీరామ్‌ప్రసాద్, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి పనబాక భూలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు కె.రాజారెడ్డి, ఎంపీపీ కన్నెమ్మ, స్థానిక కౌన్సిలర్లు శివకుమార్‌రెడ్డి, పసల సువర్ణ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ముందుగా పొదుపు మహిళలు నారాయణమ్మ, అరుణ, ముత్యాలమ్మ, సమన్వయ కర్త జయరాం ఆత్మగౌరవంపై పాట పడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి బాల్యవివాహాలు, శిశుపోషణ, బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. మెప్మా తరపున ప్రజలకు చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఆర్ఐ శిరీష, కౌనిల్సర్లు చిట్టేటి రేవతి, తెదేపా నాయకులు గంగాప్రసాద్, శివాజీ, మాజీ ఉపసర్పంచి చిన్నపెంచలయ్య, ఎస్.రాజారెడ్డి, ఉదయ్‌కుమార్‌శెట్టి, సుబ్రమణ్యంరెడ్డి, పొదుపు మహిళలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానమాల(ఓజిలి): గ్రామస్థాయిలోని ప్రజల సమస్యను తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. ఓజిలి మండలంలోని మానమాలలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు, డ్వాక్రా మహిళలను ఆదుకునేందుకు రాయితీ రుణాలు, రుణమాఫీ చేపట్టిందన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి రైతులకు అందించేందుకు నీరు-చెట్టు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జన్మభూమి వంటి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శీనానాయక్, ఎంపీడీవో నారాయణ, కుందాం, కురుగొండ సహకార సంఘం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఉచ్చూరు సుబ్బారెడ్డి, మానమాల, కురుగొండ, కొండవల్లిపాడు సర్పంచులు శోభాదేవి, దిలిప్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమాన్ని కురుగొండలో తహసీల్దారు సత్యవతి, కొండవల్లిపాడులో ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ బాలాజీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రైతుల ఆందోళన

మీజూరు(దొరవారిసత్రం): మండలంలోని మీజూరులో మంగళవారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి వస్తున్న అధికారులను పులికాట్ సరస్సులోని ర.భ రహదారి వంతెన వద్ద రైతులు అడ్డుకున్నారు. పులికాట్ సరస్సులో ఏళ్ల తరబడి నిర్మాణ పనులు ఆగిపోయి ఉన్న చెక్‌డ్యామ్ పనులను పూర్తి చేయాలని ఆందోళన నిర్వహించారు. గంట పాటు అధికారులు గ్రామంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక జడ్పీటీసీ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, మండల తెదేపా అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం మీజూరు వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణానికి మంత్రులు నారాయణ, సోమిరెడ్డి రూ.28 లక్షల నిధులు మంజూరు చేసి టెండరు నిర్వహించి పనిని గుత్తేదారునికి అప్పగించారని తెలిపారు. మరో మూడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ.1.3 కోట్ల నిధులు మంజూరు చేయించారని వివరించారు. పులికాట్ సరస్సులో తప్పకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని పూర్తి చేయించి రైతులకు సాగునీటి సమస్య తలెత్తకుండా చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన విరమించారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాజశేఖర్, వైద్యాధికారి కిషోర్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, సర్పంచి రేవతి, ఎంపీటీసీ ఉష, తెదేపా నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు యాదవ్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వేణుంబాక(దొరవారిసత్రం): పేదల అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రతిఒక్కరు సహకరించాలని ఎమ్మెల్సీ, జన్మభూమి మాఊరు కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి వాకాటి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వేణుంబాక, మినమనమూడి, నేలపట్టు పంచాయతీల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడతున్నారని తెలిపారు. మైనారిటీల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి పరసా రత్నం తెలియజేశారు. వేణుంబాక చెరువుకు గంగనీరు అందిస్తామన్నారు. భూరికార్డుల ప్రక్షాళన ద్వారా గ్రామాల్లోని భూసమస్యలను పరిష్కరిస్తామని నాయుడుపేట ఆర్డీవో శీననాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దారు డి.ఎస్.వెంకటేశ్వరరావు, ఉపతహసీల్దారు వసంత, వైద్యాధికారి భాస్కర్‌రెడ్డి, సర్పంచులు మస్తాన్‌బాబు, విజయభాస్కర్, వరలక్ష్మి, తెదేపా నాయకులు మునిస్వామినాయుడు, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, సుభాన్‌సాహేబ్, కొమ్మల శంకర్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయపాడులో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు సమస్యలు విన్నవిస్తే స్వీరిస్తామన్నారు. చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, నోడల్ అధికారి శ్రీకంఠనాథ్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్, మండల తెదేపా అధ్యక్షుడు మురళీరెడ్డి, స్వర్ణముఖి ఆనకట్ట ఛైర్మన్ రమేష్‌బాబు, ప్రత్యేకాధికారి నాగజ్యోతి, ఎంపీడీవో నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రద్దగుంట, అండగుండాల(తడ): చంద్రన్న బీమా పేదలకు ఆపన్నహస్తంలా ఉపయోగపడుతోందని తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి అన్నారు. మండలంలోని అండగుండాల, గ్రద్దగుంట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళిరెడ్డి, జడ్పీటీసీ బొమ్మన శ్రీధర్, వైస్ ఎంపీపీ కె.రామకృష్ణ, అండగుండాల సర్పంచి సన్నిశెట్టి సాయిసుధ, మండల ప్రత్యేకాధికారి ఓంకార్‌రావు, ఎంపీడీవో రమణయ్య, మండల విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు, ఉపతహసీల్దారు జేజేరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. భీములవారిపాళెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో తహసీల్దారు ఏడుకొండలు, సర్పంచి రోజమ్మ రత్నం, ఎంపీటీసీ ఏఆర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




దొరవారిసత్రం: రైతులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ, సతీష్‌రెడ్డి, గర్భిణీలకు సీమంతాలు చేసిన జడ్పీటీసీ, ఐసీడీఎస్ అధికారులు, పెళ్లకూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వాకాటి


గ్రద్దగుంటలో: సంక్రాంతి కానుకలు అందజేస్తున్న వేనాటి, తదితరులు




నాయుడుపేటపట్టణం: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వాకాటి, ఆత్మగౌరవంపై పాట పడుతున్న పొదుపు మహిళలు, ఓజిలి: మాట్లాడుతున్న పరసారత్నం

నాగపడక, మకరతోరణం అందజేత

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట అగ్రహారపేటలోని మానసాదేవి అలంకరణకు స్థానికుడు శివశంకర్‌రెడ్డి నాగపడక, మకర



మానసాదేవికి వెండితొడుగు మకరతోరణం అందిస్తున్న దాత

తోరణంను ఆలయ ధర్మకర్త వాసుకు అందించారు. ఉదయం ఆలయంలో దేవతామూర్తికి పూజలు చేసి పౌర్ణమి రోజున దేవికి వీటితో అలంకరణలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

జువ్వలపాళెం(నాయుడుపేటపట్టణం), న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం జువ్వలపాళెం పంచాయతీలోని బట్టి విడత గిరిజన కాలనీ, శ్రీనివాసపురం, కట్టపై కాలనీ, మండలబయలు కాలనీవాసులకు ఎంపీటీసీ సభ్యురాలు, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పనబాక భూలక్ష్మి మంగళవారం సంక్రాంతి కానుకలతో పాటుగా తన సొంత నిధులతో బియ్యం అందించారు. మూడున్నర టన్నుల బియ్యానికి సొంతంగా నగదు చెల్లించి ప్రజలకు ఇచ్చారు.

సీనియర్ నాయకుడికి నేతల శుభాకాంక్షలు

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట తెదేపా సీనియర్ నాయకుడు, పారిశ్రామికవేత్త, దాత పెసల జయప్రకాష్‌ను మంగళవారం రాత్రి మాజీ మంత్రి పరసా రత్నం, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకుని ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కమలాకర్, మధు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అవదానం సుధీర్ పాల్గొన్నారు.

కేంద్ర భాగస్వామ్యాన్ని వివరించాలి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల్లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఎక్కువగా ఉందని, అలాంటి సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య కోరారు. మండలంలోని శిరసనంబేడులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరిస్తామని చెబుతున్నా ఆ చర్యలు లేవన్నారు. గ్రామాల్లో ప్రచారం కూడా లేదని ఇందుకు అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆసుపత్రి ఛైర్మన్ మునిచంద్ర తదితరులున్నారు.



మాట్లాడుతున్న రంగినేని

సన్మానాలు-సత్కారాలు



పోలయ్యను సత్కరిస్తున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం పునబాక గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పోలయ్యను మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మంగళవారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. పెళ్లకూరుమిట్టలో జరిగిన కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు హరినాయుడు, ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు చెంగయ్య, దామోదరం, గురవయ్య, వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్స్‌లో పద్మావతి విద్యార్థుల ప్రతిభ

కొండూరు(తడ), న్యూస్‌టుడే: మండలంలోని కొండూరు పంచాయతీ పులివేంద్రలోని పద్మావతి విద్యాలయ విద్యార్థులు ఇటీవల నాయుడుపేటలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో బహుమతులు సాధించారు. సాయివర్ధన్, ఎస్.చెంచువిఘ్నేష్‌లు సీనియర్ ఫుట్‌బాల్ విభాగంలో విన్నర్‌గానూ, షటిల్ విభాగంలో రన్నర్‌లుగా నిలిచారు. అథ్లెటిక్ సీనియర్ విభాగం డిస్కస్ త్రోలో ఎస్.హరికృష్ణ ద్వితీయ స్థానంలో నిలిచాడు. జూనియర్ విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో పి.జశ్వంత్ తృతీయస్థానం సాధించాడు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి, వైస్‌ప్రిన్సిపల్‌లు మృదుల, వ్యాయామ ఉపాధ్యాయుడు హేమసుందర్ తదితరులు విద్యార్థులను మంగళవారం అభినందించారు.



విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి తదితరులు

తీరనున్న తీరప్రాంత వాసుల తాగునీటి కష్టాలు

కారికాడులో బోరులో తాగు నీరు

కారికాడు(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని తీరప్రాంత గ్రామాలైన కారికాడు, వేలుకాడు, నాగనేరి, మీజూరు తదితర గ్రామాల్లోని ప్రజల తాగునీటి సమస్య త్వరలోనే తీరనుంది. ఈ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి రూ.1.2 కోట్లు మంజూరైనాయి. ఇందులో భాగంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కారికాడు ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న ఓ గుంతలో సుమారు 120 అడుగుల లోతు బోరు వేశారు. ఈ బోరు నుంచి అనుహ్యంగా తియ్యటి నీరు ఉబికి వచ్చింది. దీన్ని చూసిన అధికారులు ఆశ్చర్యానికి గురైనారు. చుట్టూ ఉప్పు నీటి పులికాట్ సరస్సు ఉన్నా గ్రామంలో తాగేందుకు అనువైన నీరు రావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం స్థానిక జడ్పీటీసీ ముప్పాళ్ల విజేత, మండల తెదేపా అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ బోరును పూర్తిస్థాయిలో బాగు చేసిన తరువాత విద్యుత్తు మోటారు ఏర్పాటు చేసి నీటి సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. బోరులో నీరు సమృద్ధిగా ఉంటే చుట్టపక్కల గ్రామాలకు కూడా నీటి సరఫరా తాగునీరు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. వీరి వెంట స్థానిక తెదేపా నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

మద్యం గొలుసు దుకాణంపై దాడి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడులో మంగళవారం సాయంత్రం రక్షణ నిలయాధికారి ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఇటీవల 'ఈనాడు'లో సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ మండలాల్లో గొలుసు దుకాణాలు ఉన్నట్లు కథనం ప్రచురితమైంది. స్పందించిన పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గాడి రామసుబ్బారెడ్డిని అదుపులోకి తీసుకుని 38 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గొలుసు దుకాణం నిర్వహకుడితోపాటు, ఏ మద్యం దుకాణం నుంచి సరఫరా చేసారో విచారించి నిందితులపై కేసు నమోదు చేస్తామని ఎస్సై చెప్పారు.

పదిలో ఉత్తమ ఫలితాలకు సంకల్పం

డీఈవో కె.శామ్యూల్

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 35 రోజుల పాటు సంకల్పం పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 328 ప్రభుత్వపాఠశాలల్లో బుధవారం నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు సెలవుదినాలు మినహాయించి ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. ఏడు సబ్జెక్టులు ఐదు భాగాలుగా విభజించి బోధన అందిస్తామని, వారానికి ఒక సారి ఒక్కో సబ్జెక్టులో పరీక్ష నిర్వహించి విద్యార్థి పరిస్థితిని తెలుసుకొని పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేస్తామన్నారు. పదిలో 10:10 మార్కులు సాధించేలా ఈ సంకల్పంలో ప్రత్యేకమైన విద్యాబోధన అందిస్తామన్నారు. దీనికోసం ముగ్గురు నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పరీక్షల ప్రశ్నపత్రాలను పరీక్ష రోజు గంట వ్యవధిలో సంబంధిత ప్రధానోపాధ్యాయుడుకి పంపుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు.



శామ్యూల్

విషజ్వరంతో విద్యార్థిని మృతి

రామాపురం(తడ), న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం ఎస్సీకాలనీకి చెందిన విద్యార్థిని పి.సుజి (14) అనే బాలిక మంగళవారం విషజ్వరంతో కన్నుమూసింది. పాండ్యరాజ్, షర్మిళ పెద్ద కుమార్తె తమిళనాడు పరిధిలోని ఆరంబాకం మాతాకోవెల్‌లో తొమ్మిదో తరగతి చదువుతోంది. వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు బాలికను ఆరంబాకం ఆసుపత్రిలో చూపించారు. రక్తకణాలు బాగా తక్కువయ్యాయని వైద్యులు తెలపడంతో సోమవారం రాత్రి హుటాహుటిన చెన్నై స్టాండ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. కుటుంబ సభ్యులు డెంగీ జ్వరంగా పేర్కొంటున్నారు. బాలిక మృతితో కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి.



సుజి (పాతచిత్రం)

ఆత్మకూరు సీఐ టాస్క్‌ఫోర్సుకు బదిలీ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలిని టాస్క్‌ఫోర్సుకు అటాచ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఆత్మకూరులో అధికారులపై స్థానిక నేతలు దాడులు చేయడంతో దుమారం రేగిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం, నేతలకే ప్రాధాన్యతనివ్వడంతో జిల్లా ఎస్పీ రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ, ఎస్సైలకు చార్జిమెమోలు జారీ చేశారు. బాధితుల కేసులను కౌంటర్ కేసులుగా నమోదు చేయడం, నేతలకు స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో విధుల్లో అలసత్వం, తదితర అంశాలపై ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగానే ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలిని స్థానిక విధుల నుంచి తప్పించి తాత్కాలికంగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్సుకు బదిలీ చేశారు. వెంటనే విధుల్లో హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యుత్తు కార్మికుల శ్రమదోపిడీ

4న ఆత్మీయ సదస్సు



మాట్లాడుతున్న విద్యుత్తు కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు

ఫత్తేఖాన్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులు ఏళ్ల తరబడి శ్రమదోపిడీకి గురవుతున్నారని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును యాజమాన్యం తుంగలో తొక్కిందని ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా ఛైర్మన్ పి.కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు దశల వారీ ఆందోళనలు చేస్తున్నామని, ప్రభుత్వం, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల సవతి ప్రేమ చూపుతోందని తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కం సంస్థల్లో 23వేల మంది కాంట్రాక్టు కార్మికులు ప్రాణాలకు తెగించి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27 నుంచి విద్యుత్తు సంస్థలోని కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధపడుతున్నామని అందులో భాగంగా నాలుగో తేదీ నగరంలోని పురమందిరంలో ఆత్మీయ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు జి.హారతి, జీఎస్ బాబు, పి.రామయ్య, చందు, సుమన్, హజరత్‌వలి, సునీల్, సుధాకర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఓచర్లతో నగదు డ్రా

శ్రీరామపురం(దగదర్తి), న్యూస్‌టుడే: నకిలీ ఓచర్లతో తమ ఖాతాలోని నగదును డ్రా చేశారని దగదర్తి మండలం శ్రీరామపురానికి చెందిన అంగన్‌వాడీ ఆయాలు జ్యోతిమమత, జాలాది పోలమ్మ ఆరోపించారు. ఈ విషయమై బ్యాంకు మేనేజరుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల వివరాల మేరకు.. శ్రీరామపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మమత, పోలమ్మలు ఆయాలుగా పని చేస్తున్నారు. వీరికి ట్రెజరీ నుంచి జీతాలు అందించే నిమిత్తం బుచ్చిరెడ్డిపాళెంలోని ఆంధ్రాబ్యాంకు శాఖలో 005410100106666, 0054110011015176 నంబర్లతో ఖాతా ప్రారంభించారు. ప్రతి నెలా రూ.4,500 ఖాతాల్లో జమ అవున్నాయి. జాలాది పోలమ్మకు ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించి రూ.13,500, జ్యోతిమమతకు సెప్టెంబర్, అక్టోబర్ నెలల జీతం రూ.9 వేలు ఖాతాలో జమ అయింది. డిసెంబర్‌లో నగదు తీసుకునేందుకు వెళ్లారు. అప్పటికే జీతాలు డ్రా అయినట్లు తెలుసుకొని అయోమయానికి గురయ్యారు. ఓచర్లను తమకు చూపాలని బ్యాంకు సిబ్బందిని కోరగా జాప్యం చేశారు. చేసేది లేక మేనేజర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి ఓచర్ల కోసం రూ.250 నగదు చెల్లించారు. మంగళవారం వారికి బ్యాంకు నుంచి ఫోన్ రావడంతో వెళ్లారు. అక్కడ సిబ్బంది ఇచ్చిన ఓచర్లను చూసి ఖంగుతిన్నారు. ఓచర్లను తాము పూరించలేదని, వీటితో తమకు సంబంధం లేదని సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా దురుసుగా ప్రవర్తించారని బాధితులు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ విషయమై ఆంధ్రాబ్యాంకు సిబ్బందిని వివరణ కోరగా తాము ఖాతాదారు సమక్షంలోనే ఓచరు ద్వారా నగదు ఇస్తామని చెప్పారు. తమకు తెలియకుండా నగదు డ్రా చేశారని ఖాతాదారులే ఫిర్యాదు చేశారన్న ప్రశ్నకు.. బ్యాంకు మేనేజరు రాలేదని సిబ్బంది సమాధానం దాటవేశారు.

భక్తిశ్రద్ధలతో చండీయాగం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయంలో మంగళవారం చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి దంపతులు వ్యవహరించారు. ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి ఏర్పాట్లు చేశారు.

వెంకటగిరి

నేటి జన్మభూమి సభలు

బాలాయపల్లి-డక్కిలి, న్యూస్‌టుడే : రెండో రోజైన బుధవారం బాలాయపల్లి మండలం అలిమిలి, మన్నూరు, పల్లిపాడు పంచాయతీల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించనున్నారు. డక్కిలి మండలం పలుగోడు, దేవులపల్లి, లింగసముద్రం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.

విద్యార్థులు సేవాతత్వం అలవరుచుకోవాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవాతత్వం అలవరుచుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు వరప్రసాద్ అన్నారు. పట్టణంలోని కాలేజిమిట్టలో మంగళవారం ఎస్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి జానకిరాం, అధ్యాపకులు డాక్టర్ శేషు, ప్రసాద్, శ్రీను, ఉమారాణి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే జన్మభూమి : ఎమ్మెల్యే కురుగొండ్ల



రాపూరు : రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న తహశీల్దార్



పొదుపు రుణాల వినియోగంపై మహిళలను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

పిగిలాం, కామకూరు(బాలాయపల్లి), న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమం కోసమే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. ప్రజలు విరివిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. బాలాయపల్లి మండలం పిగిలాంలో తొలుత ఈ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ తాను ఈ పది రోజుల్లో జన్మభూమి సభల ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటానన్నారు. ఈ సభల ద్వారా వచ్చే ప్రతి విజ్ఞాపనను సంబంధిత శాఖలు క్షుణ్నంగా పరిశీలించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విభజనతో ఆర్థికంగా కోలుకోలేని పరిస్థితిల్లోనూ సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకుంటున్నారని ఆయన వివరించారు. ప్రస్తుతం చంద్రన్న భరోసా పింఛన్లకు అర్హులు వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. తెలుగుసంవత్సరాది కానుకగా ఉగాదికి అర్హులందరికీ వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వర్షాభావంలో రబీని గట్టెక్కించేందుకు తెలుగుగంగ నీటిని మునుపెన్నడూ లేని స్థాయిలో రైతులకు అందివ్వడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కండలేరులో 20 టీఎంసీలు ఉంటే డెడ్‌స్టోరేజి పోను మిగిలిన 11 టీఎంసీల్లో 6 టీఎంసీలను వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల రైతులకు ఇచ్చేలా సీఎం నుంచి అనుమతి తీసుకొచ్చామని వివరిస్తూ రైతులు గుర్తించాలని కోరారు.

సమస్యలపై సానుకూలత

ఎమ్మెల్యేకు ఈ సభల్లో ప్రజల నుంచి పలు సమస్యలపై విజ్ఞాపనలు అందాయి. పిగిలాం ఉన్నత పాఠశాలకు నాలుగు అదనపు భవనాలు కావాలని పాఠశాల వర్గాలవారు విజ్ఞప్తి చేశారు. కామకూరు ప్రాథమికోన్నత పాఠశాలకు అదనపు భవనాల అవసరాన్ని విన్నవించారు. ఈ రెండు పాఠశాలలకు రెండేసి అదనపు భవనాలను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. కామకూరు చెరువులకు ఐదో బ్రాంచి కాలువ ద్వారా నీటిని మళ్లించేందుకు ప్రత్యేక రెగ్యులేటర్ నిర్మాణం అవసరమని రైతులు చెప్పడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. గాజులపల్లి నుంచి కామకూరు రహదారిని మెరుగుపరచాలని విన్నవించారు. పిగిలాంలో, కామకూరులోనూ రెండువర్గాల వారు ఉపాధి నిధుల చెల్లింపు అంశంలో వివాదానికి దిగారు. ఈ సభల్లో సామూహిక సీమంతాలు చేసిన ఆయన ఈ ప్రాంగణాల్లో నిర్వహించే వైద్యశిబిరాలను పరిశీలించారు. పొదుపు రుణాలను మహిళలు ఏమేరకు సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకోవడానికి ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా భాజపా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ఆర్ నాయుడు ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల బాగే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సభల్లో మండల ప్రత్యేక అధికారి రమేష్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహశీల్దారు కె.నరసింహులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రమేష్ చౌదరి, సీనియర్ నేతలు సీసీనాయుడు, మస్తానయ్య నాయుడు, రామచంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. పిగిలాంలో సీనియర్ కాంగ్రెస్ నేత, చెరువు సంఘం మాజీ అధ్యక్షులు వెలుగులేటి వెంకట్రామానాయుడు తాను త్వరలో తెదేపాలో చేరనున్నట్లు ఎమ్మెల్యే వద్దకు చేరుకుని ప్రకటించారు.

ఆదూరుపల్లి, తూమాయి(రాపూరు) : రాపూరు మండలం ఆదూరుపల్లి, తూమాయిలలో మంగళవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు బృందం ఆదూరుపల్లి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనురాధ బృందం తూమాయిలో ఈ సభలు నిర్వహించారు. ఈ సభలకు హాజరైన రాపూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నువ్వుల శివరామకృష్ణ మాట్లాడుతూ తెదేపా పాలనలో అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైద్యశిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆదూరుపల్లి, తూమాయి సర్పంచులు బొలిగర్ల రామచంద్రయ్య, కుట్టుబోయిన పుల్లయ్య, మండల ప్రత్యేక అధికారి గోపీచంద్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం

వెంకటగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జన్మభూమితో సమస్యలు పరిష్కారమవుతున్నాయని పుర అధ్యక్షురాలు దొంతు శారద పేర్కొన్నారు. పట్టణంలోని 1,2,3 వార్డుల పరిధిలో మంగళవారం జన్మభూమి సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పుర అధ్యక్షురాలు మాట్లాడుతూ 5వ విడత చేపట్టే జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. పుర ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు మాట్లాడుతూ తొలి నుంచి తెదేపా ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు తెదేపాకు అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి సంక్రాంతి సరకులను అందజేశారు. కౌన్సిలర్లు చంగారావు, కాంతారావు, ప్రహ్లాద,పుర కమిషనర్ నరేంద్రకుమార్, సహాయక కార్మిక శాఖ అధికారి చంద్రకుమార్, నేతలు మల్లారం బాబు, తెదేపా పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, తెదేపా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

కలువాయి : మండలంలోని నూకనపల్లి, తెలుగురాయపురం పంచాయతీలలో ఎంపీడీవో సుగుణమ్మ, తహసీల్దార్ రవీంద్రనాథ్ ఆధ్వర్యాలలో మంగళవారం జనమ్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమతమ శాఖకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. పలువురు తమతమ సమస్యలపై అర్జీలను సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు చల్లా మమత, ధనమ్మ అధికారులు పాల్గొన్నారు. బుధవారం చవటపల్లి, కేశమనేనిపల్లి పంచాయతీలలో జన్మభూమి జరగనుంది.

తలుపూరు, లింగసముద్రం(సైదాపురం) : మండలంలోని తలుపూరు, మలిచేడు, లింగసముద్రం, లింగనపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభల్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలపై అధికారులకు అర్జీల రూపంలో విన్నవించుకున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి ఈ గ్రామసభల్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు. మండలంలోని తలుపూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎంపీడీవో ఆధ్వర్యంలో జన్మభూమి-మావూరు సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలను అధికారులకు అర్జీల రూపంలో విన్నవించారు. ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, ఆయా శాఖల మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారులు బిల్లులు ఇవ్వకపోతే చర్యలే

వెంకటగిరి, న్యూస్‌టుడే : వ్యాపారులు అమ్మకాలు జరిపినప్పుడు తప్పనిసరిగా వినియోగదారుడికి బిల్లులు ఇవ్వాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సహాయ కమిషనర్ గోపిచంద్ అన్నారు. వెంకటగిరి పట్టణంలో మంగళవారం సాయంత్రం పలు దుకాణాలను తనిఖీ చేశారు. కొనుగోలుదారులకు వ్యాపారులు బిల్లులు ఇవ్వకపోవడాన్ని గుర్తించి నాలుగు దుకాణాలకు అపరాధ రుసుం విధించారు. ఒక్కో దుకాణదారుడికి కేంద్ర, రాష్ట్ర వస్తు సేవా పన్ను రూపంలో రూ. 20 వేల అపరాధ రుసుం విధించారు. నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారి రూ. 200 పై కొనుగోలు చేసిన వారికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. వినియోగదారులు కూడా వారి వద్ద బిల్లులు అడిగి తీసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యాపారి తనకు సంబంధించిన జీఎస్టీ నెంబర్‌ను తప్పనిసరిగా తన ప్రకటన బోర్డుపై రాసి ఉంచాలన్నారు. లేని పక్షంలో రూ. 25 వేల వరకు రుసుం విధించే అవకాశం ఉందన్నారు. వ్యాపారులు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. పట్టణంలో దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పలువురు వ్యాపారులు దుకాణాలను మూతవేశారు. రాత్రి వరకు దుకాణాలు తెరవలేదు. దీంతో ప్రధాన వీధులన్నీ బోసిగా కనిపించాయి.

తెరపై ఈనాడు

వెంకటగిరి
త్రిభువని : ఎంసీఏ
జ్యోతిమహల్ : 2 కంట్రీస్
రాపూరు
శ్రీనివాస : ఎంసీఏ
వెంకటేశ్వర : హలో

ఉపాధి జాబ్ కార్డులు పంపిణీ

రాపూరు, న్యూస్‌టుడే : రాపూరు మేజర్ పంచాయతీకి సంబంధించి ఉపాధిహామీ కూలీలకు మంగళవారం రాపూరు సర్పంచి తుమ్మలపల్లి శ్రీదేవి చేతుల మీదుగా 3,800 మందికి జాబ్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా ఉపాధి పనులకెళ్లి కుటుంబ ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరచుకోవాలని ఆమె అన్నారు. తెదేపా నాయకులు పిట్టబోయిన వెంకటసుబ్బయ్య, తుమ్మలపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.



జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచి

ఉచిత వైద్య శిబిరం

పులిగిలపాడు(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం పులిగిలపాడు కరుణామయి ఆసుపత్రి వారు మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పెంచలకోన మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ వ్యవస్థాపకురాలు విజయేశ్వరిదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రోగుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. 3 రోజులపాటు జరిగే ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



రోగులతో మాట్లాడుతున్న విజయేశ్వరిదేవి

పనులు నాణ్యతగా ఉండాలి

రాపూరు, న్యూస్‌టుడే : రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.1.90 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణ సనులు జరుగుతున్నాయని జిల్లా ఇన్‌ఛార్జి వృత్తివిద్య అధికారి వెంకయ్య అన్నారు. జిల్లాలో దామరమడుగు, మనుబోలు, వెంగమాంబాపురం, కోవూరు, దగదర్తిలో నూతన భవనాల పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం సందర్శించారు. ఇంకా జన్మభూమి-మాఊరు సభల్లో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ నెల 20 నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రిపబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి జరిగే పబ్లిక్ ప్రయోగ పరీక్షలు జంబ్లింగ్ విధానంలో జరుగుతాయన్నారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవకతవకలు జరక్కుండా హైపవర్ కమిటీలను నియిమించడం జరుగుతుందన్నారు.

విజేతలకు ప్రత్యేక అభినందనలు

చాగణం(సైదాపురం), న్యూస్‌టుడే : నియోజకవర్గ స్థాయిలో డిసెంబరు నెలలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో చాగణం విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం హర్షణీయమని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిలానీబాషా అన్నారు. ఇక్కడి పాఠశాలలో చదివే విద్యార్థులు ఇటీవల నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరిలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో వాలీబాల్ ఆటలో విజయం సాధించినట్లు వారు తెలిపారు. అలాగే త్రోబాల్ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచి తమ ప్రతిభను ప్రదర్శించినట్లు వారు తెలిపారు. ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయుడు సుధాకర్‌కు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయబృందం

ఆల్తూరుపాడులో రేషన్ కార్డుల పంపిణీ

ఆల్తూరుపాడు, డి.వడ్డిపల్లి, సంగనపల్లి(డక్కిలి-బాలాయపల్లి), న్యూస్‌టుడే : డక్కిలి మండలంలో మంగళవారం మూడు పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆల్తూరుపాడులో జడ్పీటీసీ సభ్యులు రామచంద్రయ్య నాయుడు పాల్గొని రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. డి.వడ్డిపల్లిలో వంటగ్యాస్ అందించారు. సంగనపల్లిలోనూ ఈ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులను తీసుకున్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయం

ఆదర్శంగా ఉపాధ్యాయురాలి సేవలు

ఆ ఉపాధ్యాయురాలు ఎక్కడ పనిచేసినా అక్షరాస్యత, బడిలో బాలల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తుంటారు.. రాపూరు మండలం శానాయపాళెం ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు మద్దూరు విజయనిర్మల తన సేవలతో తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉన్నారు. ఆమె పనితీరు పట్ల సంతృప్తి చెందిన జిల్లా అధికారులు ఆమెకు ఇటీవల జిల్లాస్థాయి అవార్డుని కలెక్టర్ ముత్యాలరాజు, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, డీఈవో రామలింగం ద్వారా ఇప్పించారు. బుధవారం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె సేవల వివరాలు..



ఉత్తమ అవార్డు అందుకొంటున్న విజయనిర్మల

న్యూస్‌టుడే, రాపూరు



శానాయపాళెంకి పాఠశాలకు బదిలీ అవకముందు గోనుపల్లి ఉన్నత పాఠశాలలో మద్దూరు విజయనిర్మల పని చేశారు. అప్పట్లో గోనుపల్లిలో బడి మానేసిన పిల్లల శాతం ఎక్కువగా ఉండేది. దీంతో ఆమె బడి మానేసిన పిల్లలు మళ్లీ బడికి వచ్చేలా చేశారు. అందులో భాగంగా గోనుపల్లిలోని బొంతల సంఘం గిరిజన కాలనీలో ఎంఈవో సహకారంతో ప్రత్యామ్నాయ పాఠశాలలు పెట్టించి గిరిజన పిల్లలు అక్షరాలు నేర్చుకునేలా కృషి చేశారు. తాను పనిచేసే గోనుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండేది. ఆ లోటు భర్తీ కావడానికి విద్యా వలంటీర్లను నియమించుకొని నాణ్యమైన బోధన జరిగేలా చేశారు. గణిత మేళా, విజ్ఞాన మేళా, విద్యా సదస్సు పోటీల్లోనూ ఈ పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయి అవార్డులు పొందారు. ఏటా మండల కేంద్రాల్లో జరిగే బాలల దినోత్సవాల్లో పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించేలా ప్రోత్సహిస్తారు.

బొమ్మల తయారీ ద్వారా విద్యా బోధన చేయడం ఆమె అలవాటు. ఈమె ప్రోత్సాహంతో అటవీ శాఖ వారు పర్యావరణంపై నిర్వహించే వ్యాసరచన పోటీల్లో పాఠశాల బాలలు ఎన్నో బహుమతులు చేజిక్కించుకున్నారు. ఇక శానాయపాళెం పాఠశాలకు వచ్చాక ప్రైవేట్ పాఠశాలలకు తగ్గకుండా విద్యార్థులకు ఆంగ్ల బోధన చేయడంలో పాఠశాలకు గుర్తింపు తెచ్చారు. ఇటీవల బాలల దినోత్సవం సందర్భంగా రాపూరులో జరిగిన స్పెల్లింగ్ పోటీల్లోనూ ఈ పాఠశాల విద్యార్థులు ముందు వరుసలోనే నిలిచారు. ప్రతి ఏటా విద్యార్థుల్ని విహార యాత్రకు తీసుకెళుతుంటారు. రెండేళ్లుగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు, వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా తమ పాఠశాల విద్యార్థుల చేతుల మీదుగా సన్మానం అందుకోవడం తనకెంతో ఆనందదాయకం అన్నారు.

చెన్నైకి పోతున్న గంగ

కండలేరు డ్యాం(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం కండలేరు జలాశయంలో రోజు రోజుకీ నీటిమట్టం తగ్గుముఖం పడుతుంది. మంగళవారానికి 69.730 మీటర్లకు పడిపోయింది. దీంతో జలాశయంలో 16.981 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు కండలేరు ఇంజినీర్లు తెలిపారు. కండలేరు నుంచి మొత్తం 2,550 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఇందులో తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం కండలేరు సాయిగంగ కాలువకు 2000 క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. ఇందులో చెన్నైకి చేరేసరికి 40 నుంచి 50 క్యూసెక్కుల నీరే ఉంటుంది. మొదటి బ్రాంచి కాలువకు 50 క్యూసెక్కుల లెక్కన విడుదల చేస్తున్నారు. ఎడమకాలువకు ఎత్తిపోతల పథకం ద్వారా 180 క్యూసెక్కులు, లోలెవెల్ స్లూయీస్ ద్వారా పంటల సాగు అవసరాల నిమిత్తం మరో 170 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పికప్ ఏరు ద్వారా(పిన్నేరువాగు)150 క్యూసెక్కుల లెక్కన విడుదల చేస్తున్నారు. ఈ నీళ్లు చెన్నై, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి, పొదలకూరు, చేజర్ల, మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు గ్రామీణం మండలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదలవుతున్నాయని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

ఎన్నాళ్లు ఈ బాధలు

కలువాయి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన కలువాయి నుంచి రామన్నగారిపల్లి గ్రామానికి రహదారి ఘోరంగా తయారైంది. ఈ మార్గాన వెళ్లాలంటే సీతారాంపల్లి, రామన్నగారిపల్లి ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. చాలా సంవత్సరాలుగా ఆ రహదారి ఘోరంగా మారిన పట్టించుకనే నాథుడే లేడని ఆయా గ్రామాలవాసులు వాపోతున్నారు. ఈ మార్గాన ఆటోలో వెళ్లాలన్నా, బస్సులో వెళ్లాలన్నా నరకంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలవాసులు కోరుతున్నారు



కలువాయి, రామన్నగారిపల్లి రహదారి ఇలా..



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కృష్ణానందం

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

వెంకటగిరి, న్యూస్‌టుడే : క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణానందం పేర్కొన్నారు. పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం పలువురు విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థినులు కేవలం విద్యపైనే కాకుండా క్రీడలపైనా దృష్టి సారించాలన్నారు. క్రీడల వల్ల సింధు, సైనా తదితరులు ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. చిన్ననాటి నుంచి క్రీడలపై దృష్టి పెట్టడడం వల్ల మంచి స్థాయికి ఎదుగుతారన్నారు. డిస్క్‌త్రోలో ప్రథమస్థానం సాధించిన అశ్విని, ద్వితీయ స్థానంలో నిలిచిన అభినయ, జావలిన్‌త్రోలో ప్రథమస్థానం సాధించిన చాందిని, 200 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానం సాధించిన చెంచు హారికను అభినందించారు. అదేవిధంగా జూనియర్ కబడ్డీ, సీనియర్ బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమస్థానం సాధించిన వారిని, సీనియర్ ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. వ్యాయామ డైరెక్టర్ మణెమ్మ, ఉపాధ్యాయినులు వాణి, సుమలత, సుజాత, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని నిరూపిస్తే రాజీనామా : ఎమ్మెల్యే

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరిలో జరుగుతున్న అభివృద్ధిలో అవినీతిని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధమేనని ఎమ్మెల్యే రామకృష్ణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో పాత్రికేయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్పీ ఛైర్మన్ వెంకటగిరిలో అవినీతి పెరిగిందని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ముందు వారి నాయకుడి పరిస్థితి ఏమిటో చూడాలన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోతే ఎంపీలతో రాజీనామా చేయిస్తానని చెప్పి నేటికి పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసి జగన్ తట్టుకోలేడు.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జడ్పీఛైర్మన్ తట్టుకోలేని పరిస్థితి అన్నారు. ధైర్యం ఉంటే వచ్చే ఎన్నికల్లో తనపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు దొంతు శారద, పట్టణాధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి సహకారం : వెంకటగిరి ఆర్టీసీ అభివృద్ధికి తనవంతుగా సహకరిస్తానని ఎమ్మెల్యే డిపో ప్రబంధకుడు పెంచలయ్యకు సూచించారు. వెంకటగిరి ఆర్టీసీ ప్రబంధకుడుగా పెంచలయ్య నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ ఆళ్లగడ్డకు బదిలీపై వెళ్లారు. కల్యాణదుర్గంలో పనిచేస్తున్న పెంచలయ్య వెంకటగిరికి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిశారు. ఆయనతో ఎమ్మెల్యే సర్వీసులను సక్రమంగా నడపాలన్నారు. చెన్నై సర్వీసును యథావిధిగా నడపాలన్నారు. గతంలో పర్యవేక్షణ లోపం వల్ల పలు సర్వీసులు రద్దు చేశారన్నారు. వీటిని కొనసాగించేలా చూడాలన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి మండలం అక్బర్ నివాస్ కండ్రిగలోని నిరుపేదలకు మంగళవారం కారుణ్య సత్య సేవా ట్రస్టు ద్వారా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని పేదలకు ట్రస్టు ద్వారా బియ్యం, నూతన వస్త్రాలు అందజేశామన్నారు. సభ్యులు బాబురావ్, డేవిడ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల వ్యర్థాలు వదులుతున్నారంటూ ఆందోళన

వాలమేడు(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలం వాలమేడు గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో గ్రామంలో ఉన్న చెరువులోకి కొందరు ఆక్వా రైతులు రొయ్యల వ్యర్థాలను ఏకంగా చెరువులోకి వదిలేస్తున్నారంటూ అధికారులు ఎదుట సన్నచిన్నకారు రైతులు కొందరు ఆందోళన చేశారు. పలుసార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనంలేక తమ పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో ప్రమీలారాణి అక్కడే ఉన్న మండల వ్యవసాయ అధికారిణి వియభారతితో చర్చించి ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని సూచించారు. కొందరు పేదలు తమకు భూ పంపిణీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ బాలలకు బాలామృతంను పంపిణీ చేశారు.

గ్రిగ్స్ విజేతలకు అభినందనలు



ప్రతిభ చూపిన విద్యార్థులు

డక్కిలి(బాలాయపల్లి), న్యూస్‌టుడే : ఇటీవల వెంకటగిరిలో నిర్వహించిన గ్రిగ్స్ పోటీల్లో డక్కిలి ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు క్రీడల్లో ప్రతిభను చాటారు. కబడ్డీ, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ తదితర విభాగాల్లో సత్తా చాటి పథకాలను కైవసం చేసుకున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం, వ్యాయామ సంచాలకులు జగదీష్ ఇతర ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.



కలిగిరి : ప్రార్థనా గీతం వింటున్న ఎమ్మెల్యే బొల్లినేని, అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉదయగిరి



దుత్తలూరు : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి

ప్రజల సంక్షేమం కోసమే గ్రామసభలు

అప్పసముద్రం(ఉదయగిరి), న్యూస్‌టుడే : ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని మండల ప్రత్యేకాధికారి నారాయణ అన్నారు. మండలంలోని అప్పసముద్రం పంచాయతీలో మంగళవారం జన్మభూమి - మాఊరు గ్రామ సభలను నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరేలా చేసేందుకు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు జన్మభూమి - మాఊరు సభలకు హాజరై తమ సమస్యలను అర్జీల ద్వారా తెలియజేసి



జలదంకి : రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దారు

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం ప్రభుత్వ శాఖలవారీగా ప్రగతిని, అందిస్తున్న సేవలను సభలో ప్రస్తావించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ ఛైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికి చేరాలని జన్మభూమి - మాఊరు సభలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమం మంచి ఉద్దేశంతో చేపట్టినదైనప్పటికీ సమస్యల పరిష్కారంపట్ల అధికారులు చొరవ చూపాలన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. శకునాలపల్లిలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్ జన్మభూమి - మాఊరు సభను నిర్వహించారు. వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వెంకటసునీల్, సర్పంచి బి.రామక్క, వెలుగు ఏపీఎం కాంతారావు, గృహ నిరాణ శాఖ, నీటిపారుదలశాఖ ఏఈలు కరిముల్లా, మాల్యాద్రి, సీడీపీవో ఈస్టర్‌రాణి, డాక్టరు శ్రీకళ, స్థానిక నాయకులు ఏసోబు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

ఏపినాపి(కలిగిరి) : నియోజకవర్గంలో అవినీతి లేని పరిపాలన ఇస్తున్నామని ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. మండలంలోని ఏపినాపి గ్రామంలో మంగళవారం సర్పంచి నల్లపనేని చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో కె.నర్మద ఆధ్వర్యాన జన్మభూమి సమావేశం ప్రార్థనా గేయంతో ప్రారంభమైంది. ఎమ్మెల్యే బొల్లినేని మాట్లాడుతూ ఏపినాపి గ్రామంలో 600 జనాభాకు రూ.6 కోట్లు ఇచ్చామని నియోజకవర్గంలోని 143 పంచాయతీల్లో కూడా అభివృద్ధి పనులు జరిపామన్నారు. చివరగా సంక్షేమ పథకాలను ఆయన చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెదేపా కలిగిరి మండల కన్వీనర్ బి. నరసింహులునాయుడు, ఎఫ్‌సీఐ డైరెక్టర్ నరేంద్ర, తెదేపా నాయకులు డి. వెంకటేశ్వర్లు, ఎం.చిరంజీవిరెడ్డి, బి.వి.రామారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం, నోడల్ అధికారి రాముడు, మండల ప్రత్యేకాధికారి సాయిరాం నాయుడు, అన్ని శాఖల అధికారులు, స్థానిక సర్పంచి ఎన్.చంద్రమౌళి, ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు, నాయకులు బి.వి.రామారావు, ఎం.చిరంజీవిరెడ్డి, జె.రామానాయుడు, వి.నరేంద్ర, కలిగిరయ్య, పి.సుబ్బారావు, బి.కృష్ణారెడ్డి, డి.వెంకటేశ్వర్లు, పి.నాగిరెడ్డి, ఈశ్వరమ్మ, వి.మధు, కె.వెంకట్రావు, ఎం.శాంతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణక్రాక(జలదంకి) : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలందరికి తెలిపి వారి అభివృద్ధికి తోడ్పడేందుకే ప్రభుత్వం గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని మండల తహసీల్దారు రాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం సర్పంచి ఏలూరు రవణయ్య అధ్యక్షతన జరిగింది. సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డితో కలసి గిరిజన కాలనీలోని సమస్యలపై తహసీల్దారు పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జలదంకి మండల అధ్యక్షుడు పి.బాస్కర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు సీహెచ్ మస్తాన్‌రెడ్డి, వైద్యులు కోటేశ్వరరావు, పంచాయతీ విస్తరణాధికారి రాజు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రూ. 1500 కోట్లతో అభివృద్ధి పనులు

వింజమూరు : ఉదయగిరి నియోజకవర్గంలో రూ. 1500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఉదయగిరి శాసన సభ్యుడు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. మండలంలోని చాకలకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చాకలకొండ పంచాయతీలో అభివృద్ధి పనులకు రూ. 6 కోట్లు వ్యయం చేశామన్నారు. ఇందులో రూ. 3 కోట్లతో జనార్దనపురం గ్రామానికి తారురోడ్డు నిర్మిస్తున్నామన్నారు. వింజమూరుకు తాగునీటి అందించేందుకు రూ. 27 కోట్ల వ్యయంతో సోమశిల జలాలు అందుబాటులోకి తెస్తామన్నారు. మండలంలోని లెక్కలవారిపాలెం, సాతానివారిపాలెం వాసులు రోడ్డు సౌకర్యం కోసం చిరకాల కోరిక తీర్చామన్నారు. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వింజమూరు, ఉదయగిరి ఆసుపత్రులను త్వరలో ప్రారంభిస్తారన్నారు. జడ్పీటీసీ సభ్యుడు పీవీ నారాయణరెడ్డి, నాయకులు దంతులూరి వెంకటేశ్వరరావు, చల్లా వెంకటేశ్వర్లు, యన్నం రామచంద్రారెడ్డి, గొంగటి రఘునాథరెడ్డి, సర్పంచి బి. రత్నమ్మ, ప్రత్యేకాధికారి జీవీ రామిరెడ్డి, తహసీల్దారు ఎన్. మస్తానయ్య, ఎంపీడీవో ఆర్. పద్మ మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొండాపురం : లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందిస్తున్న ప్రత్యేకాధికారి, సర్పంచి, ఎంపీడీవో

జమ్మల పాలెం(జలదంకి) : మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల్లో పలు సంక్షేమ పథకాలు చేపట్టి గ్రామాలు అభివృద్ధి వైపు పయనించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి డి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం మండల పరిధిలోని జమ్మల పాలెం గ్రామంలో సర్పంచి ఎన్.మాధవరావు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ముందుగా మండల ప్రత్యేకాధికారి సుధీర్ బాబు అధికారులు గ్రామస్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో రవీంద్ర, ఉప తహసీల్దారు జాన్‌ప్రభాకర్, మండల అధికారులు ఎంపీటీసీ సభ్యులు పి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు : పేదల సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్లదిన్నెలో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం లబ్ధిదారులు అర్హులై ఉండి కూడా ఎదురుచూసేవారన్నారు. ఎంపీపీ రవీంద్రబాబు, జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున, తెదేపా దుత్తలూరు మండల కన్వీనరు ఉండేల గురవారెడ్డి, నందిపాడు సొసైటీ ఛైర్మన్ కె. సుబ్బారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి

భీమవరప్పాడు, సాయిపేట(కొండాపురం) : ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి



జలదంకి : తరలి వచ్చిన గ్రామస్థులు


సంక్షేమ ఫలాలు అందిస్తుందని మండల ప్రత్యేకాధికారి కె.వి రమణరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని భీమవరప్పాడు, సాయిపేట పంచాయతీల్లో 5వ విడత జన్మభూమి గ్రామసభలు జరిగాయి. భీమవరప్పాడులో ఎంపీడీవో బృందం, సాయిపేటలో తహసీల్దారు బృందాలు జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, ప్రజాప్రతినిధులు కలసి లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులను అందించారు. సాయిపేటలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛభారత్ ప్రార్థన, ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతపై ప్రజలు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. సభకు వచ్చిన అధికారులు, సమావేశానికి వచ్చిన పంచాయతీలోని మహిళలకు కూర్చునేందుకు కుర్చీలు, తాగునీటి వసతి సక్రమంగా లేకపోవడంతో కొంత ఇబ్బందులకు గురయ్యారు. సమస్యలపై అధికారులకు విన్నవించుకుందామంటే అధికారులు కూడా అక్కడికి వచ్చిన జనాల్లో కలసిపోవడంతో ఆయా సమస్యలపై వినతులు అందించడానికి వచ్చిన ప్రజలు వెనుదిరిగి పోయారు. జడ్పీటీసీ సభ్యుడు దామా మహేశ్వరరావు, తహసీల్దారు డి. ప్రమీల, ఎంపీడీవో జి. పిచ్చిబాబు, ఎంఈవో కె.రవికుమార్, తెదేపా కొండాపురం మండలాధ్యక్షుడు బొట్లగుంట హరిబాబు, ఎండీసీసీ డైరెక్టర్ యారవ కృష్ణయ్య, సర్పంచి చాగంటి కృష్ణ, బొల్లినేని వెంకట రమణయ్య, వీఆర్వో మాల్యాద్రి, తెదేపా నాయకులు మామిళ్ల పల్లి మాధవరావు, గంటా నరసింహులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

తోటలచెరువుపల్లె, విరువూరు (వరికుంట పాడు) : గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని తెదేపా వరికుంటపాడు మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య పేర్కొన్నారు. వరికుంటపాడు మండలం తోటలచెరువుపల్లె, విరువూరులో ఎంపీడీవో తోట గోపినాథ్, తహసీల్దారు గొల్లపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి - మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం శాఖలవారీగా ప్రభుత్వం అందిస్తోన్న పథకాలు, వాటి వినియోగం, లబ్ధి చేకూరుతున్న వైనంపై వివరించారు. గ్రామాల్లో తెదేపా ప్రభుత్వంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. అనంతరం తోటలచెరువుపల్లెలో ఐదు గురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. పక్కా ఇళ్లకోసం 14, పింఛన్లకోసం 2, నివేశన స్థలాల కోసం 9, మరుగుదొడ్డి కోసం 1, రేషన్‌కార్డుల కోసం 8 మంది గ్రామసభల్లో అర్జీలు సమర్పించారు. గ్రామ సభల వద్ద వైద్య శిబిరం, పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బత్తల కాంతమ్మ, కొమ్మలపాటి ప్రవీణ, మండల ప్రత్యేక అధికారి సత్యవాణి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ చంద్రా మధుసూదన్ రావు, ఏఎంసీ డైరెక్టర్ ముజ్జే లక్ష్మీనారాయణ, ఎంఈవో షేక్ షావుద్దీన్, వైద్యాధికారిణి షేక్ రంతున్నీషాబేగం, నాయకులు కాకొల్లు వెంకటరత్నం, మాలెం రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కొనిగిపోగు వెంగయ్య, ఏఈలు అనీల్‌కుమార్, రవీంద్రనాథ్, మహేష్, ఏపీవో చంద్రయ్య, ఏపీఎం వెంకట్రావు, వ్యవసాయాధికారిణి కె. రాధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచి



ఉదయగిరి

సికిందర్ : ఎంసీఏ

వింజమూరు

లక్ష్మీప్రియ - హలో

సూర్య : ఒక్క క్షణం

దేవతమహల్ : ఎంసీఏ

ప్రభుత్వ పథకాలపై అవగాహన

నెమళ్లదిన్నె(సీతారామ పురం), న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా నిర్వహిస్తున్న జన్మభూమి - మా ఊరు గ్రామసభల్లో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకేనని ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దారు కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని నెమళ్లదిన్నెలో సర్పంచి రామిరెడ్డి అధ్యక్షతన 'జన్మభూమి- మాఊరు' గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు శాఖలవారీగా వివరించారు. ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్‌డేలను నిర్వహించిందన్నారు. అక్కడ దరఖాస్తు చేసినవారు గ్రామసభల్లో తిరిగి అర్జీలు అందజేయాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు, జాబ్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మస్తాన్‌వలీ, ఏవో వెంకటసుబ్బయ్య, ఎస్‌ఐ శివరాకేష్, ఈవోపీఆర్డీ రంగారెడ్డి, వెలుగు ఏపీఎం వైనారూతు, మాజీ ఎంపీపీ అబ్రహం, తెదేపా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జాషువా, ఇస్రాయిల్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్

ఉదయగిరి

మద్యం గొలుసు దుకాణంపై దాడి

లక్ష్మీపురం(కలిగిరి), న్యూస్‌టుడే : లక్ష్మీపురం పంచాయతీ కండ్రిక గ్రామంలో నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై కలిగిరి ఎస్సై పి.చినబలరామయ్య సూచనల మేరకు ఏఎస్సై అజ్మతుల్లా సిబ్బందితో వెళ్లి మంగళవారం దాడులు జరిపారు. మద్యం గొలుసు దుకాణంలో వెతికి 45 బాటిళ్లు పట్టుకున్నారు. నిర్వాహకులు బ్రహ్మయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకునిపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎస్సై బలరామయ్య తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి విద్యుత్తు శాఖ సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏడీఈ పరంజ్యోతి తెలిపారు. ఉప కేంద్రాల్లో మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపేయటం జరుగుతుందన్నారు. కావున ఆయా ఉప కేంద్రాల పరిధిలోని ప్రజలు విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

రాయితో దాడి చేశారని ఫిర్యాదు

సీతారామపురం, న్యూస్‌టుడే : చెక్‌డ్యాం పనులకు వినియోగించిన నగదు లావాదేవీల విషయమై ప్రశ్నించినందుకు తనపై సీతారామపురం రాజుగారివీధికి చెందిన కప్పా నరసింహరాజు అనే వ్యక్తి డిసెంబరు 25న సాయంత్రం రాయితో దాడిచేసి గాయపరిచారని అదేవీధికి చెందిన బడబగ్గి నరసింహరాజు అనేవ్యక్తి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెక్‌డ్యాం పనులకు సంబంధించి రూ.30వేలు లావాదేవీలకు లెక్కలు సరిగాలేకపోవడంతో తాను ప్రశ్నించగా కోపోద్రిక్తుడై తనపై రాయితో దాడిచేయడంతో కన్నుపై గాయమైందని బి. నరసింహరాజు ఫిర్యాదులో తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరాకేష్ తెలిపారు. బాధితుడిని ఉదయగిరి ప్రభుత్వాసుపత్రికి పంపించామన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు



పొంగళ్లు సమర్పించేందుకు వస్తున్న మహిళలు

జమ్మలపాలెం(జలదంకి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని జమ్మలపాలెం గ్రామంలో గత కొన్ని వారాలుగా పోలేరమ్మ తల్లికి ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు మంగళవారం తమ గ్రామాన్ని చల్లంగా చూడాలంటు మనంగా పొంగళ్లు సమర్పించారు. ముందుగా గ్రామస్థులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బాణసంచా కల్లుతూడపులు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రేపు గణిత దినోత్సవం

జలదంకి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాలలో గురువారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మనంగా వేడుకలు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ గణిత దినోత్సవం సందర్భంగా గురువారం కావలి, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణితంలో క్విజ్, గణిత ప్రదర్శనలు, ప్రతిభపోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విద్యార్థులకు వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా నగదు బహుమతులు, పురస్కారాలు పంపిణీ చేస్తామన్నారు. మండలాలలోని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు.

గ్రిగ్ పోటీల్లో బసినేనిపల్లి విద్యార్థుల ప్రతిభ



వాలీబాల్ విజేత జట్టుతో ప్రధానోపాధ్యాయుడు ఖాజా

బసినేనిపల్లి(సీతారామపురం), న్యూస్‌టుడే : వింజమూరులో నిర్వహించిన 96వ గ్రిగ్ పోటీల్లో సీతారామపురం మండలం బసినేనిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు సీనియర్ వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాజా, పీఈటీ శ్రీనివాసులు తెలిపారు. ఆమేరకు పాఠశాలలో మంగళవారం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రవీణ్, జయప్రకాష్, బాబు, నవీన్, మెషాక్, వెంకటేశ్వర్లు జట్టుగా ఆడి విజయం సాధించారన్నారు. మరిన్ని పోటీల్లో సైతం రాణించాలని వారు ఆకాంక్షించారు. పరుగుపందెంలోనూ, షాట్‌పుట్ విభాగాల్లో సైతం విద్యార్థులు రాణించారని వారు తెలిపారు. గ్రిగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

నీటి పథకాల నిర్మాణాలకు నిధుల మంజూరు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని మూడు ఎస్సీ కాలనీల్లో తాగునీటి పథకాల నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరయ్యాయని ఏఎంసీ ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. జి.చెరువుపల్లి ఎస్సీ కాలనీకి రూ. 22.50 లక్షలు, ఆర్లపడియ ఎస్సీ కాలనీకి రూ. 25 లక్షలు, వీరారెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి రూ. 29 లక్షలు వంతున నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో జరిగే పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ముగిసిందని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాధ్యతల స్వీకరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి మండల గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈగా వై.కృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కావలిలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా పనిచేస్తూ బదిలీపై ఉదయగిరికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి తాగునీటి సమస్య లేకుండా బాధ్యతగా పనిచేస్తానన్నారు. ఇక్కడ ఏఈగా పనిచేస్తున్న రవీంద్రనాథ్ దగదర్తి మండలానికి బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.

బోధనా అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి

వింజమూరు, న్యూస్‌టుడే : విద్యార్థుల బోధనా అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని డివిజనల్ స్థాయి మానిటరింగ్ టీమ్ సభ్యులు పి. మహేష్ అన్నారు. స్థానిక పాతూరు ప్రాథమిక పాఠశాలను మంగళవారం పరిశీలించారు. పాఠశాల దస్త్రాలు,



దస్త్రాలు పరిశీలిస్తున్న పి. మహేష్

నిర్వహణ, మరుగుదొడ్లు పరిశీలించారు. విద్యార్థులందరు 'ఎ' గ్రేడు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. కొండారెడ్డి, ఉపాధ్యాయురాలు ఇ. ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి కార్డుదారుకు ఆరు రకాల సరకులు

విరువూరు (వరికుంటపాడు), న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ చంద్రా మధుసూదన్‌రావు పేర్కొన్నారు. వరికుంటపాడు మండలం విరువూరులో మంగళవారం ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ సందర్భంగా 6 రకాల సరకులను చౌకదుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత సరకులను తీసుకెళ్లి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు గొల్లపల్లి శ్రీనివాసులు, సర్పంచి బత్తల కాంతమ్మ, నాయకులు పాలకొల్లు విజయభాస్కర్, బత్తల వెంకటరమణ, ముజ్జి లక్ష్మీనారాయణ, కొనిగిపోగు వెంగయ్య, మాలెం రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న మధుసూదన్‌రావు

ఉన్నత శిఖరాలకు చేరాలంటే కార్యదక్షత అవసరం

పాతబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే: గ్రిగ్ పోటీలకే పరిమితం కాకుండా భవిష్యత్తులో ఏ స్థాయి పోటీల్లోనైనా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు కార్యదక్షతతో ముందుకు సాగాలని బోగోలు మండలం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ అన్నారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో దగదర్తి గ్రిగ్స్‌లో వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడితోపాటు పీడీ ఆర్.సురేష్‌బాబు, గ్రామ సర్పంచి పొడమేకల మాల్యాద్రి, ఇతర అధ్యాపక బృందం అభినందించింది. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాకమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చంద్రన్న సరకుల పంపిణీ

సీతారామపురం, న్యూస్‌టుడే : తెదేపా సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ అధ్యక్షుడు పిన్నిబోయిన రమణయ్య చేతుల మీదుగా చౌకదుకాణం వద్ద చంద్రన్న సంక్రాంతి సరకులను



సీతారామపురం : సరకులు పంపిణీ చేస్తున్న రమణయ్య

మంగళవారం నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న లక్ష్యంతోనే తెదేపా ప్రభుత్వం ఉచితంగా సరకులు పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చౌకదుకాణ డీలర్ బీబీజాన్, సాక్షరభారత్ మండల సమన్వయకర్త ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ఉపవాస దీక్షలు ప్రారంభం



ఉపవాస దీక్షల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

వింజమూరు, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణ కోసం వింజమూరు పంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపవాస నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పి. అంబేద్కర్‌మాదిగ మాట్లాడుతూ మాదిగ ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణపై తమ వైఖరేంటో ప్రభుత్వాలు తెలియజేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ దీక్షకు మద్దతుగా అన్ని మండలాల పంచాయతీల్లో ఉపవాస నిరసన దీక్షలు చేపట్టామన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈ దీక్షలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వి. కృష్ణయ్య, జి. రమణయ్య, ఆర్. పేతురు, జి. మురళి, జి. చిన్న పెంచలయ్య, జి. అయ్‌బాబు, జి. రవి, జి. వెంకటేశ్వర్లు, జి. రాయకృష్ణ, జి. బాబు తిరుమలేష్ పాల్గొన్నారు.

విద్యుత్తు రీడింగ్ సేకరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగదారులు సకాలంలో బిల్లులను చెల్లించాలని ఏడీఈ పరంజ్యోతి అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాల్లో రూ. లక్ష కుపైబడి బిల్లులు చెల్లించే కంకర క్రషర్లు, కోల్డ్ స్టోరేజ్, టోల్ ప్లాజా, ఇంజినీరింగ్ కళాశాల తదితర ప్రాంతాల్లో రీడింగ్‌లను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. లక్షకుపైబడి బిల్లులు వచ్చేవి తన పరిధిలో రీడింగ్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. విద్యుత్తు బిల్లుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



క్రషర్ వద్ద రీడింగ్ నమోదు చేస్తున్న ఏడీఈ పరంజ్యోతి